జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 24, మే 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం




## ఏబీ కేసు తీర్పు రిజర్వు

- హైకోర్టులో మూడున్నర గంటల సుదీర్ఘ వాదనలు
- ఎలాంటి ఆధారాలు సమర్పించని జగన్ సర్కారు

అమరావతి,మహానాడు

డీజీపీ స్థాయి అధికారి ఏబీ వెంకటేశ్వరరావుకు పోస్టింగ్ ఇవ్వాలంటూ క్యాట్ ఇచ్చిన తీర్పును జగన్ సర్కారు సవాల్ చేస్తూ హైకోర్టుకు వెళ్లింది. దానిపై హైకోర్టులో మూడున్నర గంటల సేపు సుదీర్ఘ వాదనలు జరిగాయి. అడ్వకేట్

మిగతా.. 2లో



## హలో.. ఇదే మన హైదరా'బ్యాడ్'!

- గుంతలుపడ్డ నీళ్ల రోడ్డులోనే బైఠాయించిన ఓ మహిళ తెగువ
- రాజధాని బస్తీలవన్నీ ఇదే గోస
- కాంట్రాక్టర్లకు పాత బిల్లులు ఇవ్వని సర్కారు
- బిల్లులిస్తే కొత్త పనులంటూ కాంట్రాక్టర్ల మెలిక
- గ్రేటర్ ఖజానా ఖాళీ
- ఆనాటి ఆకస్మిక తనిఖీలేవీ
- హైదరా'బాధ'లు పాలకులకు పట్టవా?

(మార్తి సుబ్రహ్మణ్యం)

హైదరాబాద్ పేరు చెప్పగనే.. హైటెక్ సిటీ.. గచ్చిబౌలి, మియాపూర్, రింగ్‌రోడ్డులో నల్లత్రాచులా మెరిసే రోడ్లు... రాత్రివేళ లైటింగ్‌తో ధగధగ మెరిసే సెక్రటేరియేట్.. కలర్‌ఫుల్ ట్యాంక్‌బండ్.. సుందరమైన కేబుల్‌బ్రిడ్జిలు. అక్కడ సెల్ఫీల కళకళలు!

ఇదంతా నాణేనికి ఒకవైపే. మరోవైపు గుంతలు పడ్డ రోడ్లు.. మురుగుతో పరవళ్లెత్తే రోడ్లు.. ముప్పావుసగం రోడ్డును కబ్జా చేసే ఆటోలు, షాపులు.. వర్షం వస్తే వారం వరకూ గుంతల్లోనే తిష్ఠవేసే రోడ్లు. సామాన్య-మధ్య తరగతి, ఎగువ-దిగువ మధ్య తరగతి ప్రజానీకం ఈ రెండో నాణెంలోనే నివసిస్తుంటారు.

కానీ వారి పాట్లు పాలకులకు పట్టవు. పేరుకే కార్పోరేటర్లు. కానీ వారి దృష్టంతా తమ సామ్రాజ్యంలో ఎవరు అపార్టుమెంట్లు కడుతున్నారు? అందులో ఇల్లీగల్‌గా ఎన్ని ఫ్లోర్లు వేశారు? లోకల్ మీడియా వాళ్లతో కలసి, వారితో 'మాటాముచ్చట్లు' ఎలా అన్నదానిపైనే. మరి జనాల ఈతిబాధలు తీర్చేదెవరు? అప్పుడెప్పుడో ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా

మిగతా.. 2లో

## సినిమాను చాకి'రేవ్' పెడుతున్న పార్టీలు!



- రేవ్ పార్టీ ఫీజు 50 లక్షలా?
- మత్తుకు సినిమా చిత్తయిందా?
- డ్రగ్స్‌తో అగ్ర నటులకూ లింకులు
- ఖాకీ విచారణ కంటితుడుపేనా?
- స్టార్లతో ఖాకీలు కుమ్మక్కవుతున్నారా?
- నాటి డ్రగ్స్ కేసు అటకెక్కిందా?
- ఆ కేసులో రాజకీయ పార్టీ నేతల హస్తం?
- రేవంత్ ప్రభుత్వం చర్యలు తీసుకోదా?





(అన్వేష్)

సినిమా.. అదో గమ్మతు లోకమే కాదు.. గ'మత్తు' లోకం కూడా! హీరోలు, హీరోయిన్లు తేడా ఏమీలేదు. అంతా మత్తుకు దాసోహమే. ఒకప్పుడు కేవలం అందం కోసమని మొదలైన డ్రగ్స్.. ఇప్పుడు మొత్తం సినిమా ఇండస్ట్రీని కమ్మేసింది. స్టార్‌డమ్ కోల్పోయిన బాధలో కొందరు.. ఎంజాయ్ కోసం మరికొందరు డ్రగ్స్‌కు మిత్రులయిపోయారు.

ఇప్పుడు కొత్తగా వచ్చిన కల్చర్... రేవ్ పార్టీ. ఆడా-మగా కలిసి మత్తులో తూగి, ఎవరి ఇష్టం వచ్చిన వారితో ఆనందం అనుభవించే ఈ రేవ్ పార్టీలకు, ఊరి చివరలో ఉండే ఫాంహౌసులే అడ్డాలు. అక్కడికి బలిసిన వారే కాదు. సినిమా తారలూ వస్తున్నారు. కాకపోతే ఈ సినిమా తారలకు, భారీ మొత్తంలో ఫీజులు సమర్పించుకుంటారు. తెలుగు మహానటి హేమ తాజాగా బెంగ ళూరు శివార్లలో జరిగిన రేవ్‌పార్టీలో అడ్డంగా చిక్కి, రేవ్‌పార్టీలతో సినిమా లింకును బట్టబయలు చేసింది. అసలు తాను రేవ్‌పార్టీకే వెళ్లలేదని వీడియో తీసి బొంకిన హేమ, మహానటి పాత్రను పోలీసుకమిషనర్ ఫొటోతో సహా బయటపెట్టారు.

ఈ రేవ్ పార్టీ నిర్వహకులు చిన్నా చితకా వారేమీ కాదు. సమాజంలో బోలెడంత పలుకుబడి ఉన్న పెద్ద తలలు. మరి ఈ రేవ్ పార్టీలు, డ్రగ్స్ వాడకాలూ పోలీసులకు తెలియనుకుంటే అంతకంటే అమాయకత్వం మరొకటుండదు. హైదరాబాద్‌లో డ్రగ్స్ కేవలం రేవ్‌పార్టీల్లోనే వాడతారనుకుంటే తప్పులో కాలేసినట్లే. పెద్ద పెద్ద పబ్బుల్లోనూ విరివిగా దొరుకుతాయి. కానీ దొరికినోడే దొంగ. దొరకనోడు దొరే! ఎందుకుంటే పోలీసులకు ఇవన్నీ 'మామూలే'కాబట్టి.

పబ్, ఫాంహౌస్‌లలో జరిగే రేవ్ పార్టీల్లో సినిమా నటులతోపాటు డ్రగ్స్ దొరకడం..

మిగతా.. 10లో



## అవును.. హేమ డ్రగ్స్ తీసుకుంది

- హేమ బ్లడ్ టెస్టులో డ్రగ్స్ తీసుకున్నట్లు పాజిటివ్ రిపోర్టు
- తనపేరు కృష్ణవేణి అని చెప్పిన హేమ
- 87 మందికి పాజిటివ్
- బెంగుళూరులో డ్రగ్స్ పార్టీ
- సినీ సెలబ్రెటీల హల్‌చల్
- మాకు సంబంధం లేదంటూ వీడియోలు వైరల్
- పోలీసుల దర్యాప్తులో పాజిటివ్ కేసులు

హైదరాబాద్, మహానాడు:

బెంగుళూరు రేవ్ పార్టీ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పార్టీలో పాల్గొన్న మొత్తం 109 మంది శాంపిల్స్ సేకరించి బ్లడ్ టెస్ట్ చేస్తే డ్రగ్స్ టెస్టులో 87 మందికి పాజిటివ్ వచ్చింది. వారిలో తెలుగు నటి హేమ, వాసు, అరుణ్, మరో నటి ఉన్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ నుంచి హేమతో పాటు ఐదుగురు వెళ్లారు. నటి హేమ బెంగుళూరు పోలీసులకు తన పేరు కృష్ణవేణిగా చెప్పారని తెలుస్తోంది. ఆమె సొంత పేరు కృష్ణవేణి కాగా.. సినిమాల్లోకి వచ్చిన తర్వాత హేమగా పేరు మార్చుకున్నట్లు సమాచారం.

రేవ్ పార్టీలో పాల్గొన్న మొత్తం 150 మందిని పోలీసులు అరెస్ట్ చేయగా.. అందులో 27 మంది మహిళలు ఉన్నారు. 109 మంది రక్త నమూనాలు

మిగతా.. 2లో



## పిన్నెల్లిపై 'సుప్రీం'కు వెళతారా?

- సీఎస్ జవహర్‌రెడ్డి చిత్తశుద్ధికి అగ్నిపరీక్ష
- ఎమ్మెల్యే పిన్నెల్లికి హైకోర్టులో బెయిల్ ఊరట
- 5 వరకూ ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశం
- మరి హైకోర్టు తీర్పును సుప్రీంలో సవాల్ చేస్తారా?
- ఏబీకి క్యాట్ అనుకూల తీర్పు ? ఇచ్చినా హైకోర్టులో అపీల్
- హైకోర్టు తీర్పులపై గతంలో సుప్రీంకోర్టుకు వెళ్లిన జగన్ సర్కార్
- మరి పిన్నెల్లి బెయిల్‌పైనా సుప్రీంకు వెళతారా?
- అందరి చూపూ సీఎస్ వైపే

8 లో


## ఓటు బ్యాంకు రాజకీయాలు చెల్లవు

3 లో



## పోలింగ్ అధికారి సహా ఇతర సిబ్బంది సస్పెన్షన్

3 లో



## ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎస్ భూస్థాపితం

6 లో



## ఇక నుండి ప్రతి బడి- అమ్మ ఒడి

- మహిళలకు బడుల బాధ్యతలు
- ఈ విద్యా సంవత్సరం నుంచే అమలు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్,మహానాడు

రాష్ట్రంలోని ప్రతీ బడీ.. ఒక అమ్మ ఒడిలా ఉండేలా.. ప్రభుత్వ పాఠశాలల ఆలనా పాలన కోసం సర్కారు సరికొత్త ప్రణాళికకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే అన్ని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల బాగోగులను పట్టించుకునే బాధ్యతను అక్కడి స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారు.

సీఎం ఆదేశాల ప్రకారం ప్రతీ ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను అధికారులు ఏర్పాటు చేయనున్నారు. కమిటీల్లో ఆయా గ్రామాల మహిళా సంఘం అధ్య క్షులు, పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ప్రతీ తరగతి నుంచి ముగ్గురు విద్యార్థుల తల్లులు సభ్యులుగా ఉంటారు.

ఇకపై పాఠశాలల్లో జరిగే ప్రతీ పనిని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ తీర్మానంతోనే

మిగతా.. 8లో

## డీజీపీ గారూ..ఏమిటీ వైఫల్యం?

- బెజవాడలో ప్రధాని భద్రతా ఏర్పాట్ల వైఫల్యంపై కేంద్రం తాఖీదు
- డ్రోన్ ఎగరవేసినా పట్టించుకోరా?
- ప్రధాని మోదీ రోడ్ షోలో భద్రతా వైఫల్యంపై కేంద్రం సీరియస్



విజయవాడ, మహానాడు:

విజయవాడలో ప్రధాని మోదీ రోడ్‌షోలో భద్రతా వైఫల్యంపై కేంద్రం సీరియస్ అయింది. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డీజీపీకి కేంద్ర హోం శాఖ లేఖ పంపించింది. విజయవాడలో ప్రధాని నరేంద్ర మోదీ ర్యాలీకి 45 నిమిషాల ముందు, ర్యాలీ ప్రారంభం, చివరలో డ్రోన్‌లు ఎగురవేయడంపై కేంద్ర హోం శాఖ సీరియస్ అయింది. ప్రధాని రోడ్‌షో ప్రాంతం ముందుగానే నోఫ్లై జోన్‌గా ప్రకటించినా డ్రోన్లు ఎలా ఎగరగలిగాయని లేఖలో ప్రశ్నించినట్లు తెలిసింది. వెంటనే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం లేఖలో పేర్కొంది.

మిగతా.. 2లో


## పిన్నెల్లికి బెయిల్

- జూన్ 6 వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దు
- ఏపీ హైకోర్టు ఆదేశాలు జారీ

అమరావతి,మహానాడు:

మాచర్ల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పై జూన్ 6 వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఏపీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. పోలింగ్ రోజు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం పరిధిలోని పాల్వాయి గేటు పోలింగ్ కేంద్రంలో

మిగతా.. 2లో





2

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 24, మే 2024



# ఆంధ్రాను ఆ దేవుడే కాపాడాలి

## - ఎంపి రఘురామకృష్ణంరాజు

ఐనవల్లి,మహానాడు:
ఐనవల్లి స్వయంభు శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవాలయం, వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయాలను నర్సాపురం ఎంపి, ఉండి టీడీపీ అభ్యర్థి రఘురామకృష్ణంరాజు కుటుంబ సభ్యులు సందర్శించారు.

ఈ సందర్భంగా రఘురామకృష్ణం రాజు మీడియాతో మాట్లాడుతూ.. ఐదేళ్ల పాటు నిలువెల్లా గాయమై, రక్తమోడిన ఆంధ్రప్రదేశ్‌ను చంద్రబాబునాయుడు రూపంలో మీరే కాపాడాలని, 4న వైసీపీకి పెద్ద కర్మ పెట్టాలని ప్రార్థించానన్నారు. తన ఇష్టదైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి తన కోరికను మన్నిస్తారన్న నమ్మకం ఉందన్నారు. 'ఎందుకంటే ఇది నా ఒక్కడి స్వార్థం కోసం కోరిన కోరిక కాదు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం మొక్కిన మొక్కులు' అని వ్యాఖ్యానించారు.








# ధాన్యం కొనడానికి ఏం నొప్పి?

### కేంద్రం దొడ్డు బియ్యానికి సిద్ధంగా ఉన్నా స్పందించరా?

### చెయ్యి గుర్తుపై ఓటేసినందుకు భస్మాసుర హస్తమేనా?

### రాష్ట్రం ప్రభుత్వ వైఖరిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం

హైదరాబాద్, మహానాడు:
రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం దొడ్డు బియ్యాన్ని కొనేందుకు సిద్ధంగా ఉన్నా...రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదంటూ ప్రశ్నించారు. ఆయన గురువారం ఉదయం బీబీనగర్ మండలం రాఘవాపూర్, రుద్రవెల్లి గ్రామాల్లోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆరా తీశారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, వెయిటింగ్‌లో పెట్టి రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 45 రోజుల నుంచి ధాన్యం కొనుగోళ్లలో రైతులకు కనీస వసతులు లేవు. ట్రాన్స్‌పోర్టు, బస్తాలు, హమాలి చార్జీలు ఇలా మొత్తం కేంద్రం రాష్ట్రానికి చెల్లిస్తుంది. రాష్ట్ర సర్కారు కొనుగోళ్ల కోసం ఒకవేళ బ్యాంకు నుంచి అప్పు తీసుకుంటే దాని వడ్డీ కూడా కేంద్రమే చెల్లిస్తుంది. రైతుల ధాన్యం కొనడంలో రాష్ట్ర సర్కారుకు ఏం నొప్పి అని నేను అడుగుతున్నాను. ధాన్యం ఎండకు ఎండుతూ.. వానకు నానుతూ ధాన్యం మొలకలొస్తుంటే ఈ ముఖ్యమంత్రికి ఏ మాత్రం సిగ్గనిపిస్తలేదా? అని ప్రశ్నించారు. నాడు వరి వేస్తే ఉరి అని కేసీఆర్? అంటే.. ఇప్పుడు దొడ్డు వడ్లు వేస్తే ఉరి అని రేవంత్ అంటున్నాడు. చెయ్యి గుర్తుకు ఓటు వేసినందుకు రైతుల మీద కాంగ్రెస్ ప్రభుత్వం భస్మాసుర హస్తం పెడుతుంది.

### సన్న వడ్లకు రూ.1000 బోనస్ ఇవ్వండి

ఈ ప్రభుత్వం సన్నరకం వడ్ల సాగును ప్రోత్సహించాలనుకుంటే వాటికి రూ.1000 బోనస్ ఇవ్వండి, దొడ్డు వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలి. ఆరు గ్యారంటీల అమలును పక్కన పడేసి సీఎం రేవంత్, మంత్రులు ఢిల్లీ టూర్లు, ఎన్నికల ప్రచారానికి వెళుతున్నారు. ఇక్కడి సంపదను కొల్లగొడుతూ ఢిల్లీ పార్టీకి సూట్ కేసులు మోస్తున్నారు. బీజేపీ కిసాన్ మోర్చా ప్రతినిధులు అంతా కొనుగో లు కేంద్రాలకు వెళ్లి రైతులకు అండగా నిలబడాలని కోరారు. ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన కొనుగోళ్లు పూర్తి చేయాలని, సీజన్‌కు ముందే పంట పెట్టుబడి సాయం అందించాలని కోరారు. లేదంటే ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై త్వరలోనే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.

# హలో.. ఇదే మన హైదరా'బ్యాడ్'!

(మొదటిపేజీ తరువాయి..)
ఉండగా, నిరంతరం ఆకస్మిక తనిఖీలు చేసేవారు. మీడియాలో ప్రజల సమస్యలు వస్తే వెంటనే స్పందించి, చర్యలకు ఆదేశాలిచ్చేవారు. కమిషనరు-కలెక్టర్లు కూడా పొద్దున్నే పేపర్లు చూసి ఆగమేఘాలపై చర్యలకు ఆదేశాలిచ్చేవారు. ఇప్పుడు మీడియాలో ఎన్ని వార్తలొచ్చినా పట్టించుకునేవారు లేరు. తనిఖీలు చేసేవారు లేరు. చర్యలకు ఆదేశించేవారు అసలే లేరు. ఎవరి దారి వారిది.

అందుకే జనమే గళం విప్పుతున్నారు. వివిధ రూపాల్లో వినూత్న నిరసనల ద్వారా సమస్యల పరిష్కారం కోసం సర్కారును నిలదీస్తున్నారు. పాలకుల వైఫల్యం-అధికారుల నిర్లక్ష్యాన్ని జమిలిగా చూపుడువేలుతో ప్రశ్నిస్తున్నారు. ఈ ఫొటోలో కనిపిస్తున్న దృశ్యం అచ్చంగా అలాంటిదే. నాగోల్‌లోని ఆనంద్‌నగర్ కాలనీలో ఓ రోడ్డు శిథిలావస్థకు చేరింది. ప్రయాణాలకు ఇబ్బందిగా మారింది. చాలామంది గాయపడ్డారు. ఎవరికి చెప్పినా పట్టించుకోలేదు. దానితో ఓ మహిళ తెగించి, వినూత్న నిరసనకు దిగింది. ఆ గుంతలు పడ్డ రోడ్డులో నిలువ ఉన్న నీళ్లలోనే కూర్చుని తన నిరసన ప్రకటించింది. అన్ని వ్యవస్థలో సుఖనిద్ర పోతుంటే, వారిని తన మౌనదీక్ష అనే ఆయుధంతో చెంపదెబ్బ కొట్టిన ఆ మహిళ ధైర్యాన్ని మెచ్చుకోవలసిందే.

మరి దీనికి ఎవరు బాధ్యులు? స్పందించేదెవరు? కాంట్రాక్టర్లకు బకాయిలివ్వకపోవడంతో, వారు ఈమధ్య సమ్మెకట్టారు. పాత బిల్లులు ఇచ్చేదాకా కొత్త పనులు చేసేదిలేదని భీష్మించారు. మరి రేవంత్‌రెడ్డి సర్కారు.. కాంట్రాక్టర్లకు బిల్లులు ఇచ్చేదెప్పుడు? వారు కొత్త రోడ్లు వేసేదెప్పుడు? అయ్యవారొచ్చేవరకూ అమావాస్య ఆగాల్సిందేనా? బిల్లులు ఇచ్చేవరకూ హైదరా'బాధ' ఇలా.. తెలుగుటీవీ జీడిపాకం సీరియల్ మాదిరిగా విజయవంతంగా కొనసాగాల్సిందేనా అన్నది సిటిజనుల ప్రశ్న. ముఖ్యమంత్రి గారూ... వింటున్నారా?

# అవును.. హేమ డ్రగ్స్ తీసుకుంది

(మొదటిపేజీ తరువాయి..)
సేకరించి డ్రగ్ టెస్టుకు పంపగా.. 87 మంది డ్రగ్స్ తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే, పార్టీలోకి డ్రగ్స్ ఎలా వచ్చాయి అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### వారికి నోటీసులు?

కాగా, డ్రగ్స్ తీసుకున్న వారిని బాధితులుగా చట్టం గుర్తిస్తుంది. కాబట్టి వారిని రీహాబిలిటేషన్ సెంటర్ కు తరలిస్తారు. కేసులు ఉండవు. డ్రగ్స్ సరఫరా చేసిన వారిని మాత్రమే అరెస్టు చేసి రిమాండుకు పంపుతారు. డ్రగ్స్ తీసుకున్న సెలబ్రిటీలతో పాటు ఇతరులను కౌన్సిలింగ్ చేసి , పునరావాస కేంద్రానికి తరలిస్తామని బెంగుళూరు పోలీసులు చెబుతున్నారు. రేవ్ పార్టీలో పాల్గొన్న వారందరికీ పోలీసులు నోటీసులు పంపనున్నారు. అనంతరం వీరిని పిలిపించి డ్రగ్స్ ఎవరు ఇచ్చారు.? అనే దానిపై ప్రశ్నించనున్నారు.

### ఇదీ జరిగింది...

ఈ నెల 19న రాత్రి బెంగుళూరులోని ఎలక్ట్రానిక్ సిటీలోని ఓ ఫాంహౌస్‌లో రేవ్ పార్టీ జరిగింది. స్థానిక జీఆర్ ఫామ్ హౌస్‌లో బర్త్ డే పార్టీ పేరుతో వాసు అనే వ్యక్తి పెద్ద ఎత్తున రేవ్ పార్టీని నిర్వహించినట్లుగా సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ (సీసీబీ) పోలీసులు చెబుతున్నారు. డీజేలతో సౌండ్ చేయడంతో స్థానికుల ఫిర్యాదు మేరకు పోలీసులు దాడి చేసి రేవ్ పార్టీ అని గుర్తించి అందరినీ అదుపులోకి తీసుకున్నారు. ఇందులో పెద్ద ఎత్తున డ్రగ్స్ కూడా లభ్యమయ్యాయి. ఈ పార్టీలో తెలుగు రాష్టాలకు చెందిన వారు కూడా ఉన్నట్లు బెంగుళూరు పోలీసులు గుర్తించారు. టీవీ నటులు సహా, మోడల్స్, పలువురు వ్యాపార, రాజకీయ వారసులు కూడా రేవ్ పార్టీలో పాల్గొన్నట్లుగా చెబుతున్నారు.

### ప్రచారం ఖండిస్తూ నటి హేమ వీడియోలు...

బెంగుళూరులో వెలుగులోకి వచ్చిన రేవ్ పార్టీలో తెలుగు నటి హేమ పట్టుబడినట్లు తొలుత కన్నడ మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే, ఈ ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన హేమ.. తాను హైదరాబాద్ లోనే ఉన్నట్లు ఓ వీడియో విడుదల చేశారు. తనను ఏ రేవ్ పార్టీలోనూ పట్టుకోలేదని.. ఆ వీడియోలో చెప్పారు. అనంతరం, ఆమె వీడియో విడుదల చేసిన సాయంత్రమే హేమ తమ అదుపులోనే ఉంది అంటూ బెంగుళూరు పోలీసులు ఓ ఫోటో విడుదల చేశారు.

ఆ తర్వాతి రోజు కూడా హేమ బిర్యానీ వండుతూ మరో వీడియో రిలీజ్ చేశారు. రెండు రోజుల్లో అన్నీ చెబుతా అంటూ స్పష్టం చేశారు. అయితే, తాజాగా, పోలీసులు మాత్రం హేమ బ్లడ్ శాంపిల్స్‌లో డ్రగ్స్ పాజిటివ్ వచ్చినట్లుగా నిర్ధారించారు.

# పిన్నెల్లికి బెయిల్

(మొదటిపేజీ తరువాయి..)
ఈవీఎంను ధ్వంసం చేసిన కేసులో ఆయన ఏ1 నిందితుడిగా ఉన్నారు. ఈ ఘటనను ఈసీ సీరియస్గా తీసుకోవటంతో పోలీసులు వివిధ సెక్షన్ల కింద పిన్నెల్లిపై కేసులు నమోదు చేశారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రస్తుతం పరారీలో ఉండగా పోలీసులు 8 ప్రత్యేక బృందాలతో ముమ్మరంగా గాలింపు చేపట్టారు.

బుధవారం హైదరాబాద్‌లో పిన్నెల్లి కారును గుర్తించిన ఏపీ పోలీసులు ఆయన డ్రైవర్, గన్‌మెన్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో పిన్నెల్లి ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ మేరకు జూన్ 6 వరకు పిన్నెల్లిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశాలు జారీ చేసింది. అదే విధంగా పిన్నెల్లి సహా పోటీ చేసిన అభ్యర్థుల ముందస్తు బెయిల్‌పైనా ఆదేశాలిచ్చింది.

# ఏబీ కేసు తీర్పు రిజర్వు

(మొదటిపేజీ తరువాయి..)
జనరల్ శ్రీరాం రెండు గంటలు వాదించారు. ఏబీ న్యాయవాది ఆదినారాయణ గంటన్నర వాదించారు.
ఈ సందర్భంగా ప్రభుత్వం ఏబీపై క్యాట్‌లో చేసిన ఆరోపణలే చేసింది. హైకోర్టులో కూడా ఏబీకి వ్యతిరేకంగా ఎలాంటి ఆధారం సమర్పించలేదు.

నిబంధనలకు విరుద్ధంగా జగన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను అన్ని కోర్టులూ కొట్టివేసి, ఆయనకు పోస్టింగ్ ఇవ్వాలని ఆదేశించాయని ఏబీ న్యాయవాది హైకోర్టు దృష్టికి తీసుకువెళ్లారు.

అన్ని తీర్పులనూ సర్కారు ఉల్లంఘించిందని, ఒకే కేసులో రెండుసార్లు సస్పెన్షన్ కుదరదన్న సుప్రీంకోర్టు ఆదేశాలను కూడా పెడచెవిన పెట్టిందని వాదించారు.

ఇరువురి వాదనలు విన్న హైకోర్టు, తీర్పును రిజర్వు చేసింది. బహుశా ఈరోజు తీర్పు వెలువరించే అవకాశాలున్నట్లు న్యాయవాద వర్గాలు అభిప్రాయపడుతున్నారు. ఏబీ ఈనెల 31న రిటైర్ అవుతున్న విషయం తెలిసిందే.



శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, కుటుంబసభ్యులతో కలిసి విచ్చేయగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ కార్యనిర్వహణాధికారి కె ఎస్ రామరావు అమ్మవారి ప్రసాదము, శేషవస్త్రం, చిత్రపటం అందజేసినారు.

# ఎన్నికల కేసులపై ఎస్పీ సమీక్ష

### ఒక్కరోజే 54 మంది అరెస్ట్

### ఐదుగురిపై రౌడీషీట్లు

నరసరావుపేట, మహానాడు:
జిల్లాలో ఎన్నికల కేసులకు సంబంధించి పురోగతిపై ఎస్పీ మల్లికాగార్గ్ సమీక్షించారు. జిల్లాలో సిట్ కేసులలో ఈ ఒక్కరోజే 13 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. పోలింగ్ తేదీన, పోలింగ్ తేదీకి ముందు, పోలింగ్ తర్వాత జరిగిన కేసులకు సంబంధించి ఈ ఒక్కరోజే 54 మందిని అరెస్టు చేసినట్లు వివరించారు.




ఎన్నికల నేరాలలో ఈ ఒక్కరోజే 9 మందికి 41ఏ సీఆర్‌పీసీ నోటీసులు ఇచ్చినట్లు చెప్పారు. నరసరావుపేట సబ్ డివిజన్‌లో 1, సత్తెనపల్లి సబ్ డివిజన్‌లో 46, గురజాల సబ్ డివిజన్‌లో 27 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. నరసరావుపేట సబ్ డివిజన్‌లో ఐదుగురిపై రౌడీషీట్లు ఓపెన్ చేసిన ట్లు చెప్పారు. బైండోవర్‌ను ఉల్లంఘించిన ఐదుగురికి మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచేందుకు నోటీసులు ఇచ్చినట్లు పేర్కొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
3
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 24, మే 2024

## ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత రీ పోలింగ్ జరపడం ఏంటి?

- హైకోర్టులో మంత్రి అంబటి రాంబాబు, చెవిరెడ్డికి చుక్కెదురు



**అమరావతి:**
తాను పోటీ చేసిన సత్తెనపల్లిలో రీ పోలింగ్ జరపాలనే మంత్రి అంబటి రాంబాబు పిటిషన్‌ను హైకోర్టు ధర్మాసనం తోసిపుచ్చింది. ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత రీ పోలింగ్ జరపడం ఏంటి అని ప్రశ్నించింది. మంత్రి అంబటి రాంబబు వేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. సత్తెనపల్లిలో 4 పోలింగ్ బూత్‌లలో అక్రమాలు జరిగాయని, రీ పోలింగ్ నిర్వహిం చాలని అంబటి రాంబాబు కోర్టును ఆశ్రయించారు. ఆ పిటిషన్‌ను విచారించి, కొట్టి వేసింది. మరోవైపు చంద్రగిరిలో స్క్రూటినీ రీ షెడ్యూల్ చేయాలని, రీ పోలింగ్ నిర్వహించాలని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పిటిషన్ వేశారు. ఆ పిటిషన్‌ను కూడా హైకోర్టు ధర్మాసనం డిస్మిస్ చేసింది.



## ఓటు బ్యాంకు రాజకీయాలు చెల్లవు

- హద్దు దాటుతున్న బుజ్జగింపు రాజకీయాలు
- మమత ఓబీసీ సర్టిఫికెట్లపై పరోక్ష విమర్శ
- కలకత్తా హైకోర్టు తీర్పుపై స్పందించిన ప్రధాని మోదీ

**కోల్‌కతా:**
పశ్చిమ బెంగాల్ హైకోర్టు 2010 తర్వాత జారీ చేసిన అన్ని ఓబీసీసర్టిఫికేట్‌లను రద్దు చేసింది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ముస్లిం ఓటు బ్యాంకు కోసం ముస్లింలకు ఓబీసీ సర్టిఫికెట్లు జారీ చేసింది. ఈ ఓటు బ్యాంకు రాజకీయాలు, బుజ్జగింపు రాజకీయాలు అన్ని హద్దులు దాటిపోతున్నా యని మోదీ విమర్శించారు.

పశ్చిమ బెంగాల్‌లో 2010 తర్వాత జారీ చేసిన అన్ని ఓబీసీ సర్టిఫికెట్‌లను రద్దు చేస్తూ కలకత్తా హైకోర్టు తీర్పుపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు.. ఢిల్లీలోని ద్వారకాలో ఎన్నికల ర్యాలీలో పశ్చిమ బెంగాల్ తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో 2011 నుండి అధి కారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ ముస్లింలకు ఓబిసి సర్టిఫికేట్ ఇచ్చిందని అన్నారు. ఓటు బ్యాంకు. యూనియన్ ఆఫ్ ఇండియా చేస్తున్న ఈ నీచ రాజకీయాలకు నేడు హైకోర్టు పెద్ద ఊరటనిచ్చిందన్నారు.

కోల్‌కతా హైకోర్టు 2010 తర్వాత జారీ చేసిన అన్ని ఓబీసీ సర్టిఫికేట్‌లను రద్దు చేసింది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ముస్లిం ఓటు బ్యాంకు కోసం ముస్లింలకు ఓబీసీ సర్టిఫికెట్లు జారీ చేసింది. ఈ ఓటు బ్యాంకు రాజకీయాలు, బుజ్జగింపు రాజకీయాలు అన్ని హద్దులు దాటిపోతున్నా యని మోదీ విమర్శించారు.

కోర్టు మమతా బెనర్జీ ప్రభుత్వానికి చెంపదెబ్బలాంటి తీర్పు నిచ్చింది కోర్టు. దేశంలోని వనరులపై ముస్లింలకే తొలి హక్కు ఉందని అంటున్నారు. ప్రతిపక్షాలు ఓట్ల కోసం ప్రభుత్వ భూమిని వక్ఫ్ బోర్డుకు ధారాదత్తం చేస్తున్నాయి. ప్రతిఫలంగా ఓట్లు అడుగుతున్నారని మోదీ ఆరోపించారు.





## తెలంగాణలో బుద్ధ బిక్షులకు తగిన గౌరవం

- ఏ పని అయినా నేను ఎంతో ధ్యానంగా చేస్తా
- ఒక పారశాలను నిర్వహించాలని కోరుతున్న
- సికింద్రాబాద్‌లోని మహా బుద్ధ విహారలో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, మహానాడు:**
గొప్ప క్షేత్రాన్ని సందర్శించిన అనుభూతి కలిగింది. రాజ్యం, అధికారం ఉండి వాటిని కాదని, 29 ఏళ్ల వయసులో శాంతి కోసం బుద్ధుడు ఆలోచించారు. రెండున్నర వేల సంవత్సరాలుగా బౌద్ధ సిద్ధాంతం నిలబడి ఉంది. ప్రతి పనిని ధ్యానంగా చేయాలన్న సూచన లో చాలా అర్థం ఉంది. ఈ సూక్తిని నుంచి ఎంతో స్ఫూర్తిని పొందాను. ఏ పని అయినా నేను ఎంతో ధ్యానంగా చేస్తాను. ధ్యాన మందిరం కోసం స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్ నుంచి నిధులు మంజూరు చేస్తాం. ఒక పారశాలను నిర్వహించాలని నేను కోరుతున్న. సమాజంలో అసహనం, అసూయ పెరిగిపోతున్నాయి.

సమాజంలో స్పర్థలు, ఉద్వేగాలు పెరిగేలా వాతా వరణం నెలకొని ఉంది.బుద్ధుని సందేశం దేశానికి ఇప్పుడు ఎంతో అవసరం. బుద్ధుని సందేశాన్ని సమాజంలో ప్రతి ఒక్కరికి చేరవేయడానికి అవసరమైన సహాయం వ్యక్తి గా, ప్రభుత్వంగా చేస్తాం. ఈ ప్రభుత్వం మీది... అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయి. తెలంగాణలో బుద్ధ బిక్షులకు తగిన గౌరవం ఉంటుంది.

## పోలింగ్ అధికారి సహా ఇతర సిబ్బంది సస్పెన్షన్

- పాల్వాయి పోలింగ్ కేంద్రం ఈవీఎంల ధ్వంసంపై కేంద్ర ఎన్నికల సంఘానికి డీజీపీ హరీష్‌గుప్తా నివేదిక

**విజయవాడ,మహానాడు:**
మాచర్ల వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని త్వరలో అరెస్ట్ చేస్తామని డీజీపీ హరీష్‌గుప్తా కేంద్ర ఎన్ని కల సంఘానికి నివేదించారు. పిన్నెల్లి విదేశాలకు పారి పోయేందుకు ప్రయత్నిస్తున్నారని ఎయిర్‌పోర్ట్‌లను అప్రమత్తం చేశారు. మాచర్ల నియోజకవర్గం పాల్వాయి గేట్ పోలింగ్ కేంద్రంలో ఈవీఎంల ధ్వంసం చేశారని పిన్నెల్లిపై 10 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.

మాచర్ల ఘటనపై సీరియస్ అయిన కేంద్ర ఎన్నికల సంఘం ఏపీ సీఈవోకు నోటీసులు పంపింది. ఈవీఎం ధ్వంసం ఘటనపై వివరణ కోరింది. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం కొన్ని ప్రశ్నలు సంధించింది.

ఈ ఘటనలో ఉన్నది ఎమ్మెల్యేనా? ఎమ్మెల్యే అయితే ఇంతవరకు కేసు ఎందుకు నమోదు చేయలేదు? కేసు పెడితే ఎమ్మెల్యేని నిందితుడిగా చేర్చారా? నిందితుడిగా చేరిస్తే ఎమ్మెల్యేను అరెస్ట్ చేశారా? లేదా? ఒకవేళ కేసు పెట్టకపోతే వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది.








పోలింగ్ రోజు ఈవీఎం ధ్వంసం, ఆ తర్వాత వీడియోలు బయటకు రావడంతో అసలు ఏం జరిగిందనే దానిపై సీఈఓ మీనా వివరణ ఇచ్చారు. మాచర్లలో 7 ఘటనలు జరిగాయన్న ముఖేష్ కుమార్ మీనా.. ఈవీఎం ధ్వంసంపై సిట్ పోలీసుల నుంచి వివరాలు తీసుకున్నామన్నారు. అన్ని వీడియోలు పరిశీలించాక ఈ నెల 20న పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఎ1 నిందితుడిగా చేర్చుతూ కేసు నమోదు చేశామన్నారు.

పోలింగ్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన పోలింగ్ అధికారి సహా ఇతర సిబ్బందిపై సస్పెన్షన్ వేటు వేసింది. మాచర్ల పోలింగ్ స్టెషన్ లో ఈవీఎం ధ్వంసం చేసిన వీడియో వెలుగులోకి రావడంతో సిబ్బందిపై సస్పెన్షన్ వేటుకు గురి చేసింది.



## ఒక వీడియో మాత్రమే ఎలా లీక్ చేస్తుంది..?

- మాచర్ల ఘటనపై ఈసీకి సూటి ప్రశ్నలు సంధించిన వైఎస్ఆర్ సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణా రెడ్డి

**విజయవాడ,మహానాడు**
పాల్వాయి గేట్ వీడియో నిజమైనదేనని ఎన్నికల సంఘం ప్రకటిస్తుందా..?

వీడియో సరైందేనా కాదా అన్నది నిర్ధారించకుండానే.. ఎన్నికల సంఘం చర్యలకు ఎలా దిగుతుంది..?

ఒకవేళ నిజమైనదే అయితే.. ఈ వీడియో సోషల్ మీడియాలోకి ఎలా వస్తుంది..?

మాచర్ల నియోజకవర్గంలో ఏడు ఘటనలు (ఈవీఎంలపై) జరిగాయని ఈసీనే చెబుతుంది కదా..!

అలాంటప్పుడు కేవలం ఒక వీడియో మాత్రమే..ఎలా లీక్ చేస్తుంది..?

ఈసీకి చిత్తశుద్ధి ఉంటే మొత్తం వీడియోలను.. ఏడు చోట్ల జరిగిన ఘటనలకు సంబంధించిన ఫుల్ వీడియోలను ఎందుకు బయటపెట్టదు..?

అన్ని వీడియోలు బయటకు వచ్చినప్పుడే.. అసలేం జరిగిందన్నది బయటకు వస్తుంది.

అంతేకాని.. ఒక చిన్న క్లిప్ మాత్రమే బయటకు ఎలా వస్తుంది..?

తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకునేందుకు.. వారిని గుర్తించేందుకు ఈసీ సరైన పద్ధతిలో నిర్ణయాలు ఎందుకు తీసుకోవడం లేదు..?

సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతున్న రెండు వీడియోలను పరిశీలిస్తే.. అమాయక ఓటర్లపై టీడీపీ గూండాలు దాడి చేసినట్లు స్పష్టంగా తెలుస్తుంది. వారిపై ఎన్నికల సంఘం చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు..?

వారి వెనుక ఉన్నవారిని ఎందుకు పట్టుకోవడం లేదు..?

## ప్రజల నెత్తిన కాంగ్రెస్ భస్మాసుర హస్తం

**రాష్ట్రం దివాలా తీసే పరిస్థితికి వచ్చింది : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

**జనగాం, మహానాడు:**
వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మం వెళుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి గురువారం జనగాం జిల్లా కేంద్రంలో మీడియాతో మాట్లాడారు. హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజల నెత్తిన భస్మాసుర హస్తం పెట్టింది. రైతు రుణమాఫీ చేయలేదు. క్వింటా 500 బోనస్ సన్న రకానికని రైతులను ముంచారు. రైతు బంధు, రైతులకు, కౌలు రైతులకు రూ.15 వేలు ఇవ్వలేదు. నిరుద్యోగ భృతి ఊసే లేదు. ఉద్యోగులకు కరువు భత్యాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తుంది. పెన్షన్ సమస్య ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది. ఉద్యోగస్తుల పీఆర్సీ 2023 నుంచి పెండిరగ్‌లో ఉంటే పట్టించుకోవడం లేదు. మెడికల్ రీయింబర్స్‌మెంట్ విషయంలో మోసం చేస్తున్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.5 వేల కోట్లు పెండిరగ్‌లో ఉన్నాయి. ఆరోగ్య శ్రీ, స్కాలర్ షిప్స్ సకాలంలో ఇచ్చే పరిస్థితి లేదు. తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీసే పరిస్థితికి వచ్చిందని ధ్వజమెత్తారు. ఆర్ఆర్ ట్యాక్స్ పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ దోపిడీ, మోసం చేస్తుందని, పట్టభద్రుల ఎన్నికల్లో గుజ్జుల ప్రేమిందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

### ఖమ్మంలో విద్యాసంస్థలతో సమావేశం

ఖమ్మం: పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మంలో గురువారం మీడియా సమావేశం నిర్వహిం చారు. అనంతరం పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మద్దతుగా ఖమ్మంలోని వివిధ



విద్యాసంస్థల అధినేతలు, యాజమాన్యాలు, వైద్యులు, లాయర్స్ సంఘాలు, లెక్చరర్లు, ఉపా ధ్యాయులు, మేధావులతో సమావేశమయ్యారు. అధికారం కోసం కాదు దేశం కోసం, ధర్మం కోసం పనిచేయాలని, పెద్దల సభలో ప్రశ్నించే గొంతుకగా బీజేపీ ని చట్టసభలోకి పంపించాలని కోరారు. ఈ సందర్భంగా కాలేజీ యాజమా న్యాలకు వివిధ రకాల బిల్లులు, ఫీజ్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు తదితర సమస్య లపై మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

4

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 20, మే 2024

## నేడు బీజేపీ ప్రచారానికి మధ్యప్రదేశ్ సీఎం రాక



**హైదరాబాద్, మహానాడు:** వరంగల్- ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి శుక్రవారం నాయకుల పర్యటన వివరాలను బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమారి బంగారు శృతి వెల్లడించారు.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ సాయంత్రం 6 గంటలకు వరంగల్‌లో ఓరుగల్లు సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సదస్సులో పాల్గొంటారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో సాయంత్రం నాలుగు గంటలకు మడికొండలోని పీఎన్ఎన్ ఫంక్షన్ హాలులో జరిగే గ్రాడ్యుయేట్ సదస్సులో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ పాల్గొంటారు.

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ నల్గొండలో 12 గంటలకు విలేఖరుల సమావేశం, అనంతరం కోదాడలో సాయంత్రం 6 గంటలకు కాశీ విశ్వనాథ ఫంక్షన్ హాలులో గ్రాడ్యుయేట్ సదస్సులో పాల్గొంటారు.

బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్ వరంగల్ తూర్పు నియోజక వర్గంలో మధ్యాహ్నం 12 గంటలకు సదస్సులో పాల్గొంటారు.



## ఇది కర్మ సిద్ధాంతం!

సోషల్ మీడియాలో తనకు వ్యతిరేకంగా రాసినందుకు ఇరాన్ అధ్యక్షుడు ఒక వ్యక్తికి మరణశిక్ష విధించినప్పుడు ఇది ఎంత భయానక దృశ్యం. ఆ వ్యక్తిని క్రేన్‌కు వేలాడదీస్తున్నప్పుడు, అతని 5 సంవత్సరాల కుమార్తె తన తండ్రిని ఎలా చూస్తుందో చూడండి...

కుమార్తె బాధను చూసి, తండ్రి తన చివరి క్షణాలలో కూడా నవ్వుతూ, ఆమెను సంతోషపెట్టడానికి ప్రయత్నిస్తున్నాడు. ఊహించండి, చనిపోతాడని తండ్రికి తెలుసు, అయినప్పటికీ తన కుమార్తెను నవ్వించాలని , ఆమె ముఖం నుండి విచారాన్ని తొలగించాలని కోరుకున్నాడు. ఇప్పుడు ఆ మృగం హెలికాప్టర్ ప్రమాదంలో క్రూరంగా చనిపోయింది.

***(ఇది కర్మ సిద్ధాంతం అని అర్థం చేసుకొనవచ్చు)***

మనవల్ల వేరొక సంసారం, వారి పిల్లల పరిస్థితి బాధపడితే, తిరిగి మనం బాధపడే రోజు చాలా దగ్గర్లో ఉంటుంది. ఇది అంతకన్నా చాలా ఎక్కువ మోతాదులో ఉంటుంది అని చెప్పేందుకే ఈ చిన్న ఉదాహరణ,

**యతో ధర్మ తథో గతిః**

**- రామ్‌కోటి**

## కాంగ్రెస్ పేదల కోసం.. బిజెపి పెద్దల కోసం పనిచేస్తుంది

- **జై జవాన్..జై కిసాన్ కాంగ్రెస్ నినాదం**
- **కాంగ్రెస్ 55 ఏళ్ల పాలనలో ఏనాడు పూజలను అడ్డుకోలేదు**
- **పంజాబ్ ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**పంజాబ్,మహానాడు:** కాంగ్రెస్ పేదల కోసం పనిచేస్తుంటే బిజెపి మాత్రం కొద్ది మంది పెద్దల కోసం పనిచేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం రాత్రి నుంచి గురువారం సాయంత్రం వరకు ఆయన పంజాబ్ రాష్ట్రంలోని ఫరీద్‌కోట్ లోక్ సభ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి అమర్జీత్ కౌర్ సాహెూకు మద్దతుగా పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సభల్లో ప్రసంగించారు.

బుధవారం సాయంత్రం కొట్కాపుర అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్ లో ప్రసంగించారు. గురువారం ఉదయం ఫరీద్ కోట్ లోక్ సభ నియోజకవర్గ కేంద్రంలో పంజాబ్ రాష్ట్రంలో ప్రతిపక్ష నేత ప్రతాప్ సింగ్ బజ్వతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. తదుపరి ఫరీద్ కోట్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని మచకి కలన్ గ్రామంలో ప్రశ్న-సమాధానం కార్యక్రమంలో పాల్గొన్నారు. గురువారం సాయంత్రం బాగా పురాణ లో ఏర్పాటుచేసిన సభలో ప్రసంగించారు.

ఇండియా కూటమి అధికారంలోకి రాగానే దేశవ్యాప్తంగా ఇంటి పెద్ద బ్యాంకు ఖాతాలో లక్ష రూపాయల నగదు జమ చేస్తామన్నారు. తాము మహిళలను మహారాణులుగా చూస్తామన్నారు. కాంగ్రెస్ సర్కారు ఎప్పుడు పేదల గురించే ఆలోచన చేస్తుందని, బిజెపి పేదలకు రూపాయి కూడా ఇవ్వలేదు, అదా నీ అంబానీ వంటి కొద్ది మంది పెద్దలకు మాత్రం 16 లక్షల కోట్ల రూపాయల రుణమాఫీ చేసి, మోడీ 10 ఏళ్ల పాలనలో 100 లక్షల కోట్ల అప్పులు చేసి దేశాన్ని అప్పులకుప్పగా మార్చారని విమర్శించారు.

జనాభా దామాషా ప్రకారం దేశ సంపద పంపిణీ జరగాలి, తమిళనాడులో 69% రిజర్వేషన్లు అమలవుతున్నాయి. అదే విధంగా అన్ని చోట్ల రిజర్వేషన్లు పెంచుతామని ఇండియా కూటమి స్పష్టం చేసిందన్నారు. మేం పేదల కోసం ఎప్పుడు పథకాలు ప్రకటించిన బిజెపి వారు మమ్ములను విమర్శిస్తూనే ఉంటారని తెలిపారు. యూపీఏ హయాంలో ఉపాధి హామీ పథకం, ఆహార భద్రత, రూరల్ హెల్త్ మిషన్, భూ సంస్కరణలు, బ్యాంకుల జాతీయకరణ చేసినప్పుడు సైతం వారు విమర్శించారని గుర్తు చేశారు.



ప్రాణాలు లెక్కచేయకుండా సరిహద్దుల్లో కాపలాకాస్తున్న వీర జవాన్ల స్థాయిని మోడీ ప్రభుత్వం కార్మికుల స్థాయికి దిగజార్చిందని విమర్శించారు. ఇండియా కూటమి అధికారంలోకి రాగానే అగ్నివీర్ పథకాన్ని రద్దు చేస్తుందని ప్రకటించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదల ఆరోగ్య భీమాకు సంబంధించిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచాలని, ఇండియా కూటమి అధికారంలోకి రాగానే దేశవ్యాప్తంగా ఉచిత ఆరోగ్య భీమా పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు.

మద్దతు ధర, రుణమాఫీ కోసం ఢిల్లీలో రైతులు నెలల తరబడి ఆందోళన చేస్తే మోడీ 10 నిమిషాలు కూడా వారికోసం కేటాయించలేదని ఆ పోరాటంలో వందలాది మంది రైతులు ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని భట్టి విక్రమార్క గుర్తు చేశారు. జై జవాన్ జై కిసాన్ కాంగ్రెస్ నినాదం అన్నారు. నెహ్రూ కాలం నుంచి మొన్నటి మన్మోహన్ సింగ్ కాలం వరకు వారి సంక్షేమమే ధ్యేయంగా పనిచేశామని గుర్తు చేశారు. ఈ దేశంలో హరిత విప్లవం తీసుకువచ్చి వ్యవసాయ ఉత్పత్తులను మూడింతలు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదే అన్నారు.

రైతు, శ్రామికుల రుణమాఫీకి ఇండియా కూటమి కట్టుబడి ఉందన్నారు. తెలంగాణలో రైతు రుణమాఫీ చేయబోతున్న విషయాన్ని వివరించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతిరోజు 400 రూపాయల కూలి భద్రతను ఇండియా కూటమి కల్పిస్తుంది అన్నారు. ఈ దేశం కోసం దేహాలను ముక్కలు చేసుకున్న చరిత్ర దివంగత ప్రధానులు ఇందిరా, రాజీవ్ గాంధీ లది వారి వారసత్వాన్ని యువనేత రాహుల్ గాంధీ కొనసాగిస్తున్నట్టు వివరించారు.

జనాభా దామాషా ప్రకారం ఈ దేశ సంపద, వనరులు పంపిణీ చేయడమే లక్ష్యంగా ఆయన కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర, మణిపూర్ నుంచి ముంబై వరకు బస్సు యాత్ర చేసిన విషయాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్థానిక ప్రజలకు వివరించారు.

## అపర శంకరులు ఆ పరమాచార్యులు!

- **మే 24 చంద్రశేఖరేంద్ర స్వామి జయంతి**

నడిచే దైవంగా జగత్ ప్రసిద్ధులైన ఆధ్యాత్మిక గురువు చంద్రశేఖరేంద్ర సరస్వతి మహాస్వామి. ఆదిశంకరాచార్యులు స్థాపించిన కంచి పీఠానికి 87 సంవత్సరాల పాటు పీఠాధిపత్య బాధ్యతలు వహించిన మహనీయులు. అపర శంకరులుగా పూజలందుకున్న ప్రేమస్వరూపులు. 1894 వైశాఖ బహుళ పాడ్యమి నాడు తమిళనాట విల్లిపురంలో జన్మించిన చంద్రశేఖరేంద్రుల అసలు పేరు స్వామినాథన్. పదమూడేళ్లకే కంచి పీఠాధిపతి అయిన కారణజన్ములు వారు.

**నడిచే దేవుడు:** ఆదిశంకరాచార్యుల మార్గాన్నే అనుసరిస్తూ చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి కాలినడకనే దేశమంతా పర్యటించి తమ అనుగ్రహాన్ని వర్షింపజేశారు. 'ఇలా నడవటం వల్ల నా ఆరోగ్యం బాగుంటుంది. ప్రజలనూ కలుసుకోగలుగుతున్నాను. ఇంతకంటే కావల్సింది ఏముంది?' అనేవారు. అందుకే భక్తులంతా 'నడిచే దేవుడు' అనేవారు ఆరాధనాభావంతో.

**అప్పుడే లక్ష్మీకటాక్షం:** 'లోకంలో ఎందరో దుఃఖితులూ, దారిద్ర్యం అనుభవిస్తున్న వారూ ఉన్నారు. కనీస అవసరాలైనా తీరని అలాంటివారిని చూస్తూ కూడా, మనం వృథాగా డబ్బు ఖర్చుచేయటం.. పాపంతో సమానం. దీనుల వేదనను కొంతైనా తగ్గిస్తే, మన సంపదకు సార్థకత లభిస్తుంది. సంపద ఉన్నంతలో సరిపోదు. అది పరోపకారానికి ఉపయోగపడుతోందా? అని ఆలోచించాలి. అలా సంపద సద్వినియోగం అయ్యే కొద్దీ లక్ష్మీకటాక్షం సమృద్ధిగా లభిస్తుంది' అనేవారు పరమాచార్యులు.

**దోషాలు ఎంచకూడదు:** ఇతరుల్లో దోషాల్ని వెతికేవారు ఎన్నటికీ ఆధ్యాత్మికంగా పురోగమించలేరని చెప్పేవారు చంద్రశేఖరేంద్రులు. 'ఈశ్వరుడు పాలసంద్రంలో పుట్టిన కాలకూట విషాన్నీ, చంద్రుణ్ణీ స్వీకరించాడు. చంద్రుని శిరస్సున ధరించి, విషాన్ని పైకి రానీయక కంఠంలోనే దాచుకున్నాడు. అలాగే ఉత్తములు పరుల సుగుణాలను అందరి ముందూ శ్లాఘిస్తూ, దోషాలను తమ మనసులోనే దాచుకుంటారు' అన్నారు కంచి పరమాచార్యులు.

**భగవద్భక్తితోనే దేశప్రగతి:** భక్తిని మించిన పారమార్థిక పురోగమనం మరేదీ లేదనేవారు చంద్రశేఖరేంద్ర స్వామి. 'మనకు కావలసింది సర్వరుగ్మతల నివారిణి అయిన భక్తే! ఈశ్వరభక్తి- అతడి బిడ్డలైన సకల జీవుల మీద ప్రేమగా పరిణమిస్తుంది. అప్పుడు సేవాభావం తప్ప మరి దేనికీ చోటుండదు. ఆ దయాగుణంతోనే సార్థకత. ఆ అన్నపూర్ణాదేవి ప్రేమస్వరూపమైన జ్ఞానాన్ని భిక్షగా వేయాలని ప్రార్థిద్దాం. ఆనాడు ఆదిశంకరాచార్యులు ఆ దేవిని అర్థించింది ఇలాంటి జ్ఞానాన్నే!' అన్నారు పరమాచార్యులు.

**మన పతాకానికి మహాస్వామి నిర్వచనం:** దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సందర్భంగా చంద్రశేఖరేంద్ర స్వామి కంచిపీఠంలో ప్రసంగిస్తూ 'మన జాతీయ పతాకంలో కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగులున్నాయి. కాషాయరంగు సౌభాగ్యాలనిచ్చే మహాలక్ష్మిది. తెలుపు బ్రహ్మజ్ఞానాన్ని ఇచ్చే సరస్వతీదేవిది. ముదురుపచ్చ మనల్ని రక్షించే పరాశక్తి రూపమైన దుర్గాదేవిది. దేవీశక్తుల ప్రతీకలే మూడు చారలుగా కనబడటం విశేషం.



అపార ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పొందటానికి కావలసిన శక్తిని ప్రసాదించాల్సిందిగా భగవంతుణ్ణి ప్రార్థించాలి. సముపార్జించుకున్న స్వాతంత్ర్యాన్ని భగవదనుగ్రహంతోనే కాపాడుకోగలం. పరమాత్మ కృపతోనే సమస్త మానవాళీ ఆనందమయమైన జీవితాన్ని గడపగలదు' అన్నారు.

రమణమహర్షిపై పూజ్యభావం వ్యక్తం చేసేవారు కంచి పరమాచార్యులు. వారి భక్తుల్లో ఒకరి పుత్రుడికి మతి భ్రమించింది. అప్పుడు చంద్రశేఖరేంద్ర 'ఇతన్ని రమణుల సన్నిధిలో పది రోజులు ఉంచండి. అంతా సర్దుకుంటుంది' అన్నారు. ఆ రమణుడి వద్దకు వెళ్లిన యువకుడు 'నన్నందరూ పిచ్చివాడు అంటున్నారు' అని విన్నవించుకున్నాడు.

రమణులు కరుణతో 'అలాగా! నన్ను కూడా ఒకప్పుడు పిచ్చివాడనే అన్నారు. నువ్వు నాకు తోడు ఉన్నావన్న మాట! చాలా సంతోషం' అన్నారు. అలా మహర్షి సన్నిధిలో పదిరోజులున్న అతడికి స్వస్థత చేకూరింది.


చంద్రశేఖరేంద్ర సరస్వతి 1994 జనవరి 8న, తమ 99వ ఏట భౌతికంగా ఈ లోకాన్ని విడిచినా, ఆధ్యాత్మిక గురువుగా చిరస్థాయిగా నిలిచిపోయారు.

**- సువర్చల**

## పిన్నెల్లి బ్రదర్స్ బోణీతో 'వై నాట్' మన పరారీ?

- **వైసీపీ అభ్యర్థులలో వణుకు ప్రారంభం**
- **పోలింగ్ వరకూ పరారీ ఆలోచనలనే**

మీడియా – సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా అదే వార్తలు. పిన్నెల్లి బ్రదర్స్ పరారీతో, వారి భయంతో మాచర్లలో చెల్లాచెదరై తల దాచుకుంటున్న జనం, ఊర్లలోకి తిరిగి వస్తున్నారు.



పెద్ద ఎదురుబొంగుతో బొండా ఉమా , బుద్దా వెనకన్న కారు మీద దాడి చేసిన తురక కిషోర్ నుండి మొన్న పిన్నెల్లి వెంట కర్రలు, రాడ్లు పట్టుకొని స్వైర విహారం చేస్తూ పాల్గొన్న పావుల వెన్నులో చలి మొదలైంది. తాము నమ్ముకొన్న నాయకుడు ఈ సారి గెలిస్తే మంత్రి అవుతా అంటూ రెచ్చగొడితే రెచ్చిపోయాం,. తీరా ఇప్పుడు ఆయన తమ్ముడితో సహా పారిపోతే తమకెవరు దిక్కనే గుబులుతో.. తలో దిక్కు పరారవుతున్నారు.

ఇక గన్నవరం వంశీ నుండి.. ఎంతమంది చెప్పా పెట్టకుండా వెళ్లిపోయారో తెలియదు. అన్న వున్నాడా అని ఫోన్లు చేసి వాకబు చేసుకొంటూ బిక్కు బిక్కు మంటున్నారు అరాచక అనుచరగణం, రాష్ట్రం అంతా.

పెద్దిరెడ్డి నుండి జగన్ వరకు పార్టీ ఓడితే ఎంతమంది దేశం నుండి పరారవుతారో అనే అంతర్మథనం మొదలైంది వైకాపాలో. పుంగనూరులో ఈపాటికే పెద్దిరెడ్డికి పిన్నెల్లి గతి పట్టి ఉండేది. పొద్దున్నే టిడిపి ఏజెంట్లను కిడ్నాప్ చేసి, భయపెట్టాలనే మైండ్ గేము మొదలెట్టారు. అదే సమయంలో, ఏజెంట్ల భార్యలు వెళ్లి పోలింగ్ బూతులలో కూర్చొనేసరికి తెల్లబోయాడు పెద్దిరెడ్డి. ఖంగుతిని వెంటనే దూరంగా వదిలిపెట్టమని ఆదేశాలు ఇచ్చాడు.

వెబ్ క్యాస్టింగ్, గట్టిగా కూర్చున్న టిడిపి ఏజెంట్లతో.. ఏమాత్రం తన పాత ఎన్నికల పద్ధతులు అమలుపరిచినా ఈపాటికి ఛేజింగ్లో వుండేవాడు. పార్టీ అధికారంలోకి రాదు, కనీసం తన పరువైనా దక్కించుకొందామని, మొట్టమొదటి సారిగా బూతు బూతూ తిరిగాడు భయంతో. కానీ పోలింగ్ ముగియగానే ఒక్క ట్రిప్పర్ గానీ, జెసిబి గానీ ఉంచకుండా చెన్నై పోర్టు ద్వారా ఆఫ్రికాకు పంపించేశాడు.

ఇక చెవిరెడ్డి తన తనయుడు చేసిన పనికి తల పట్టుకొన్నాడు. ఓడినా/గెలిచిస్మగ్లర్ విజయానందరెడ్డి సరేసరి. అటు అనంత తాడిపత్రిలో పెద్దా రెడ్డి నుండి పెద్ద జాబితా వుంది. ఇలా ఒకరా ఇద్దరా?.. అటు కుప్పం నుండి ఇటు శ్రీకాకుళం వరకు రెచ్చిపోయిన ప్రతి నాయకుడూ వైకాపా ఓటమి సరళి తెలవంగానే.. జూన్ 4న పరారవుతారు, తాము గెలిచినా ఓడినా.

బాగా సంపాయించిన అధికారులు, అనుచరులు కూడా అదే ఏర్పాట్లలో వున్నారు. సుమారు వందమందికి పైగా విదేశాలకు పరరయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. విదేశాలకు వెళ్లేంత సంపాయించని వారు, దేశంలో ఏ మూలకు వెళ్లాలో.. కుటుంబాలను ఏమి చెయ్యాలో దిక్కుతోచకుండా వున్నారు. గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

ప్రతి బాధితుడి మీదా అక్రమ కేసులు పెట్టి వేధించిన మానసిక బాధ వర్ణనాతీతం. ఆ కర్మ వదిలిపెట్టదు కదా. ఇప్పుడు వీరికి టోకెన్ వస్తుంది. అమరావతిలో అన్నదాతలను వేధించిన వారి నుండి.. వైజాగులో భూములను కొట్టేయడానికి వేధించబడిన బాధితుల వరకు పెద్ద జాబితానే వుంది.

పిన్నెల్లి బోణీతో వైనాట్ మన పరారీ అనే వణుకు మొదలైంది.

**- సతీష్ మన్నేపల్లి**

## కేసీఆర్ పాలనలో రోగుల ఊపిరే ఆగింది

- **అప్పటి కరెంట్ కోతలు గుర్తులేదా?**
- **పార్టీ కరపత్రంలో సిగ్గులేకుండా దుష్ప్రచారమా..**
- **టీపీసీసీ ఉపాధ్యక్షురాలు శోభారాణి మండిపాటు**



**హైదరాబాద్, మహానాడు:** బీఆర్ఎస్ నేతలపై టీపీసీసీ ఉపాధ్యక్షురాలు శోభారాణి ఫైర్ అయ్యారు. గాంధీ భవన్‌లో గురువారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎక్కడ చిన్న అవకాశం దొరికినా గగ్గోలు పెడుతున్నారు. ఆ పార్టీ కరపత్రం నమస్తే తెలంగాణ దినపత్రికలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే విధంగా వార్తలు రాస్తున్నాఃరు. ప్రభుత్వ ఆసుపత్రులలో కరెంటు కోత లు అని రాస్తున్నారు. వాస్తవమే కరెంటు అంతరాయంతో కొద్దిసేపు ఆగింది. కేసీఆర్ పాలనలో కరెంటు పోయి రోగుల ఊపిరే ఆగింది. రోగుల మీద ఎలు కలు దండయాత్రలు జరిగాయి. ఇవి మీ కళ్లకు కనిపించలేదా అని ప్రశ్నించా రు. ఈరోజు బీఆర్ఎస్ నేతలు సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారు. ఎక్కడ దోచుకుందామా అనే సోయి తప్ప ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని మండిప డ్డారు. చిన్నచిన్న సంఘటనలను భూతద్దంలో చూపే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రజా శ్రేయస్సు కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పాటుపడుతుందని పేర్కొన్నారు.

5

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 24, మే 2024

# హేమ విషయంలో నిజాలు వెలికి తీయాలి

- దళారులకు లాభం చేకూరుస్తున్న బెనిఫిట్ షోలు
- పదేళ్లు కేసీఆర్ సినిమా ఇండస్ట్రీని పట్టించుకునేలేదు
- సీనియర్ నిర్మాత నట్టి కుమార్

హైదరాబాద్, మహానాడు:
డ్రగ్స్ మాఫియా ఎక్కడ జరిగినా, రేవ్ పార్టీలు ఎక్కడ జరిగినా... ఒకరెవరో సినిమావాళ్లు పాల్గొన్నా, పట్టుబడినా ఆ నేరాన్ని సినీ పరిశ్రమకు అంతా ఆపాదిస్తున్నారు. దీనివల్ల సినిమా వారిని బయట చీప్‌గా చూస్తున్నారు. వాస్తవానికి తప్పు చేసినవారు ఎవరైనా, ఎంతటివారైనా శిక్ష పడాల్సిందే. అందుకే సినీ పరిశ్రమకు చెడ్డ పేరు రాకుండా, నిజంగా తప్పు చేసారని నిరూపణ అయితే అలాంటి వారిని నిషేధిస్తూ మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్,, పరిశ్రమకు చెందిన ఛాంబర్ వంటి సంస్థలు చర్యలు తీసుకోవాలని సీనియర్ నిర్మాత నట్టి కుమార్ అన్నారు.



గురువారం హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ,, "సినిమా నటి హేమ విషయంలో వాస్తవాలు బయటకు రావాలి. ఒకవేళ ఆమె తప్పు చేసినట్లు రుజువైతే మా అసోసియేషన్ చర్యలు తీసుకోవాలి. ఆ మధ్య గోవాలో సురేష్ కొండేటి తాను ఏర్పాటు చేసిన అవార్డుల ఫంక్షన్‌లో లోపాలు జరిగాయని, ఫిర్యాదులు వస్తే, అతనిని నిషేదిస్తున్నట్లు పరిశ్రమ నిర్ణయం తీసుకుంది.

వాస్తవానికి అతను ఏర్పాటు చేసుకున్న ప్రైవేట్ ఫంక్షన్ అది. ఆ విషయంపైనే పరిశ్రమ వర్గాలు అలాంటి నిర్ణయం తీసుకున్నప్పుడు, హేమ విషయంలో కూడా వాస్తవాలను పరిగణలోనికి తీసుకుని తగిన చర్యలు తీసుకోవాలి. నిజంగా బెంగళూరు రేవ్ పార్టీలో ఆమె పాల్గొనకపోతే, సౌత్ ఇండియన్ ఫిలిం ఛాంబర్ ద్వారా కర్ణాటక గవర్నమెంట్ తో మాట్లాడించి, ఇందుకు బాధ్యులపై యాక్షన్ తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.

తెలంగాణలో థియేటర్స్ బంద్ అన్నారు. అసలు ఏ థియేటర్స్ బంద్ ఉన్నాయో కనిపించటం లేదు. పర్సంటేజ్ పెంచాలంటున్నారు. నైజాం ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ గుర్తింపు లేని సంస్థ. నైజాంలో మెజారిటీ ఎగ్జిబిటర్స్ ముగ్గురే ఉన్నారు. దిల్ రాజుతో పాటు ఏషియన్, మైత్రీ వారు మాత్రమే. కేవలం 5 శాతం మాత్రమే ఓన్ థియేటర్స్ ఓనర్స్ ఉన్నారు. మరి ఎవరి కోసం థియేటర్స్ మూసివేస్తున్నట్లు ప్రకటించారో తెలియడం లేదు. కావాలని నిర్మాతలను ఇబ్బంది పెట్టడానికి బంద్ ప్రకటించినట్లు అనిపించింది.

ఐకమత్యంతో సమస్యలు పరిష్కరించుకోవాలి తప్ప ఇండస్ట్రీకి ఇబ్బంది కలిగేలా చెయ్యొద్దు. అందుకే పరిశ్రమకు చెందిన, పరిశ్రమ సమస్యలు తెలిసిన వ్యక్తినే ఎఫ్‌డిసి చైర్మన్‌గా నియమించాలి. నా దృష్టిలో గతంలో ఫిలిం ఛాంబర్ ప్రెసిడెంట్‌గా చేసిన బసిరెడ్డి కూడా చైర్మన్ రేసులో ఉన్నట్లు తెలిసింది. డిజిటల్ టెక్నాలజీ ని తన స్టూడియో ద్వారా ఫోకస్ చేయడంతో పాటు తక్కువ ధరకే దానిని పరిశ్రమకు అందించిన వ్యక్తి ఆయన. అలాంటి వ్యక్తికి పరిశ్రమ కష్టనష్టాలు తెలుసు. అలాంటి వారు ఆ పదవికి చక్కగా సరిపోతారు.

ఇక చిత్రపురి కాలనీనిలో జరిగిన అవకతవకలపై పూర్తి స్థాయిలో నిగ్గు తేల్చి, నిజమైన సినిమా వాళ్లకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. పదేళ్లు కేసీఆర్ సినిమా ఇండస్ట్రీ ని పట్టించుకునేలేదు. కేవలం ఐదుగురికే యాక్సెస్ ఉండేది. కాంగ్రెస్ ప్రభుత్వం అందరి ప్రభుత్వం. కొత్తగా వచ్చిన ఈ ప్రభుత్వమైనా చిత్ర పరిశ్రమ అభివృద్ధికి పాటుపడాలి. ఆంధ్ర ప్రదేశ్ ఎఫ్ డి సి కి చైర్మన్‌గా పోసాని ఉన్నా ఉపయోగం లేదు. జూన్ 4 తరువాత ఏపీలో కొత్త ప్రభుత్వం వస్తుంది కాబట్టి ఇకపై సినీ ఇండస్ట్రీ కళకళలాడుతుంది.

బెనిఫిట్ షోల టిక్కెట్ల ద్వారా వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారు. వాస్తవానికి ఆ డబ్బు నిర్మాతకు కానీ, డిస్ట్రిబ్యూటర్ కు కానీ రావడం లేదు. దళారులు బెనిఫిట్ షోలు వేసి, లక్షలాది రూపాయలు లాభపడుతున్నారు. దీనిపై పరిశ్రమ, ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి. తెలంగాణాలో సీఎం రేవంత్, సినిమాటోగ్రఫీ కోమటి రెడ్డి సినిమా టికెట్ రేట్‌లు పెంచకుండా జాగ్రత్తలు పాటించాలి. పేదవాడు మల్టీప్లెక్స్‌లో సినిమా చూసేలా ధరలు ఉండాలి. కేసీఆర్, జగన్ అరాచకపాలన చూసి ,జనం విసిగిపోయారు. అందుకే ప్రజలు ఇద్దరినీ సాగనంపుతున్నారు. 'అని నట్టి కుమార్ అన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులా?

- పల్నాడు జిల్లాలో ఈవీఎం ధ్వంసం ఘటనపై డీజీపీకి టీడీపీ నేతల ఫిర్యాదు
- పిన్నెల్లి ఈవీఎం ధ్వంసం చేసిన ఫుటేజీని డీజీపీకి అందజేసిన టీడీపీ బృందం
- ఎమ్మెల్యే పిన్నెల్లిని తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్

విజయవాడ, మహానాడు:
పల్నాడు జిల్లాలో ఈవీఎం ధ్వంసం ఘటనపై డీజీపీని కలిసి టీడీపీ నేతలు వర్ల రామయ్య, దేవినేని ఉమ, జూలకంటి బ్రహ్మారెడ్డి, ఏ.ఎస్ రామకృష్ణ ఫిర్యాదు చేశారు. పిన్నెల్లి ఈవీఎం ధ్వంసం చేసిన ఫుటేజీని డీజీపీకి అందజేశారు. ఎమ్మెల్యే పిన్నెల్లిని తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.



ఈ సందర్భంగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ.... ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులా? ఇవి ఒక ఎమ్మెల్యే చేయాల్సిన పనులేనా?.. పిన్నెల్లి విధ్వంసానికి అంతు లేకుండా పోయింది. మాచర్లలో ఉన్న ఎస్సైలు, సిఐలకు పోలీస్ ఉన్నతాధికారులు చెప్పే పరిస్థితిలో లేరు. రెవెన్యూ, ఇతర అధికారులను సైతం ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కంట్రోల్ చేస్తున్నాడు. తురక కిషోర్, పిన్నెల్లి లాంటి వ్యక్తులు సమాజానికి చేటు.

రాడ్లు పట్టుకుని ఎదురొచ్చిన వాళ్లపై దాడులు చేయడమే తురక కిషోర్, పిన్నెల్లి పని. మాచర్లలో ప్రభుత్వ యంత్రాంగం పిన్నెల్లి కి పాదాక్రాంతం అయ్యింది. పంచాయతీ ఎన్నికల్లో మెడ మీద కత్తి పెట్టి అన్ని పంచాయతీలను ఏకగ్రీవం చేసుకున్నాడు. పోలీసుల అండతో దౌర్జన్యాలకు తెగబడ్డాడు. అంతులేని హింసకు తెరలేపాడు. ప్రశ్నించిన వారి గొంతులు కోశారు. టీడీపీ నేతలపై ఇష్టానుసారంగా దాడులు చేశారు. పోలింగ్ బూత్ లో బ్యాలెట్‌ను ధ్వంసం చేస్తుంటే అడ్డుకున్న టీడీపీ నేతను చంపేందుకు యత్నించారు. ప్రశ్నించిన మహిళను బూతులు తీట్టాడు. ఇలాటి రాక్షస నాయకులను వెంటనే అరెస్ట్ చేసి ప్రజా స్వామ్యాన్ని కాపాడాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు.

చంద్రగిరిలో పులివర్తి నానిని అరెస్ట్ చేయాలని పోలీసులపై ఒత్తిడి తెచ్చి కుట్ర చేసిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆయన కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలి. తాడిపత్రిని సొంత సామ్రాజ్యంగా స్థాపించుకుని కేతిరెడ్డి పెద్దారెడ్డి టీడీపీ కార్యర్తలపై దాడులు, అరాచకాలకు పాల్పడుతున్నారు.. కేతిరెడ్డిపై వెంటనే 307 సెక్షన్ కింద అరెస్ట్ చేసి శిక్షించాలి.

రాజంపేటలో విధులు నిర్వహిస్తున్న డీఎస్పీ చైతన్య తాడిపత్రికి రావాల్సిన అవసరం ఏముంది? ఎమ్మెల్యే కేతిరెడ్డి ఆదేశాలతో జేసీ నివాసంపై దాడి చేసిన డీఎస్పీ అరెస్ట్ చేయాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు.

## సెల్ టవర్ ఎక్కి యువకుడి

# ఆత్మహత్యాయత్నం





- సెల్‌ఫోన్ చోరీ చేశాడని నిందలు వేశారని మనస్థాపం
- చాకచక్యంగా కిందకు దింపిన పోలీసు సిబ్బంది

కాకినాడ, మహానాడు:
చేయని దొంగతనాన్ని తనపై మోపడంతో అవమానం భరించలేని ఓ యువకుడు సెల్‌టవర్ ఎక్కి ఆత్మహత్యాయత్నానికి సిద్ధపడ్డాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ఆ యువకుడు ప్రాణాలు కాపాడారు. ఈ ఘటన జిల్లా కేంద్రం కాకినాడలో జరిగింది. కాకినాడ జిల్లా చిత్రాడకు చెందిన ప్రదీప్‌కుమార్‌ను సెల్‌ఫోన్ దొంగతనం చేశావంటూ స్థానికులు నిందలు మోపా రు. ఆ అవమానాన్ని తట్టుకోలేక త్రీటౌన్ పరిధిలోని బీఎస్ఎన్ఎల్ ఆఫీస్ టవర్‌పై ఎక్కి ఆత్మహత్యాయత్నం చేసుకోబోయాడు. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సీఐ కృష్ణ భగవాన్ ఆదేశాల మేరకు ఎస్సై ఎం.సాగర్‌బాబు ఆధ్వర్యంలో టవర్ దగ్గరకు చేరుకుని హామీ ఇచ్చి కానిస్టేబుల్ శ్రీనివాసరావు, సిబ్బంది సాయంతో కిందకు దింపారు. ప్రాణాలు కాపాడిన పోలీసులను స్థానికులు అభినందించారు.

## సుప్రీంకోర్టు జడ్జిని కలిసిన కలెక్టర్





గుంటూరు:
సుప్రీంకోర్టు జడ్జి సి.టి. రవికుమార్‌ను గురువారం సెక్రటేరి యట్ సమీపాన ఉన్న విట్ విశ్వవిద్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణు గోపాల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

అంతకుముందు విట్ యూనివర్సిటీ ప్రాంగణా నికి చేరుకున్న ఆయనకు జిల్లా జడ్జి పార్థసారథి, జాయింట్ కలెక్టర్ జి.రాజకు మారి, గుంటూరు ఆర్డీవో పి.శ్రీకర్ సాదర స్వాగతం పలికారు.

# కలెక్టర్లు ఈసీ గైడ్‌లైన్స్ ఫాలో అవరా?

- ఏపీ సీఈవో ఎంకే మీనాను కలిసిన టీడీపీ నేతలు
- మాజీ మంత్రి దేవినేని ఉమా

అమరావతి, మహానాడు:
అబద్ధపు ముఖ్యమంత్రి, వైసీపీ పార్టీ వాళ్ల తాబేదార్లు అంతా ఈవీఎం ధ్వంసం చేసిన ఎమ్మెల్యేను సమర్థిస్తున్నారంటే ... కౌంటింగ్ ప్రక్రియలో వీళ్ల చేష్టలు ఎలా ఉంటాయి ? ఎంతో కష్టపడి ఓటేసి ఆశా వర్కర్ల దగ్గర నుండి అంగన్ వాడీల వరకు మేము వేసిన ఓటు ఏమౌతుందో అని ఆందోళనలో ఉన్నారు.





దీనిపై ఆన్ పేపర్ పెట్టి సంబంధిత కలెక్టర్లకు ఇవ్వమని సీఈఓ ని కోరడం జరిగింది. వీడియో కాన్ఫ రెన్స్ అయ్యింది త్వరలో రాజకీయపార్టీలను పిలుస్తామని చెప్పారు.

ఎన్ని టేబుల్స్, ఎన్నిరౌండ్లు, ఎంత మంది కౌటింగ్ ఏజెంట్లను పెట్టుకోవాలో ఏమి జాగ్రత్తలు తీసుకుంటున్నారో తెలియజేయాలి.

కౌంటింగ్‌కు వచ్చే ఏజెంట్లకు అర్హతలు ఏమీ లేవు 18 ఏళ్లు నిండి ఓటు ఉంటే చాలని అభ్యర్థులు ఏజెంట్లను పెట్టుకోవచ్చని ఈసీఐ చెప్తుంది. రాజానగరంలో ఆర్వో, ఎమ్మార్వోలు మీరు ఏమి చదువుకున్నారు మీద కేసులేంటని అడుగుతున్నారు.. అచ్చెన్నాయుడు నియోజకవర్గంలో కూడా ఇదే పరిస్థితి.

ఈ రోజు జరిగిన కలెక్టర్ల కాన్ఫ రెన్స్ లో అనంతపురం కలెక్టర్ అడుగుతున్నారంటే.. వీళ్లు ఏవిధంగా ఈసీఐ గైడ్ లైన్స్ ఫాలో అవుతున్నారో తెలుస్తుంది.

# బీఆర్ఎస్ పార్టీవి శవ రాజకీయాలు

- బీఆర్ఎస్ నేత శ్రీధర్ రెడ్డి హత్యకు దురాలవాట్లు, భూతగదాలు, ఆర్థిక లావాదేవీలే కారణం
- శ్రీధర్ రెడ్డి హత్యను అడ్డం పెట్టుకుని తనపై బురద జల్లుతున్నారు
- బీఆర్ఎస్, కేటీఆర్ నీచ రాజకీయాలు పరాకాష్టకు చేరాయి
- ఇక కేటీఆర్‌ను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు
- ఇకనైనా శవ రాజకీయాలు మానండి
- మంత్రి జూపల్లి కృష్ణారావు





హైదరాబాద్, మహానాడు:
కొల్లపూర్ నియోజకవర్గం చిన్నంబావి మండలం లక్ష్మిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నేత శ్రీధర్ రెడ్డి హత్యకు దురాలవాట్లు, భూతగదాలు, ఆర్థిక లావాదేవీలే కారణమని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వ్యక్తిగత కారణాల వల్ల జరిగిన హత్యను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ నాయకులు రాజకీయ హత్యగా చిత్రీకరించడం దుర్మార్గపు చర్య అని మంత్రి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

వ్యక్తిగత కారణాలతో హత్య జరిగిన.... రాజకీయ రంగు పులిమి లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

హత్యకు దారితీసిన పరిస్థితులు, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని కేటీఆరే చెప్పుతున్నారని, అట్లాంటప్పుడు రాజకీయ హత్య అని ద్వంద వైఖరి ప్రదర్శించడం ఆయనకే చెల్లిందని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి తప్పుపట్టారు.

హత్య జరిగిన క్షణాల్లోపే కేటీఆర్, బీఆర్ఎస్ నాయకులు రంగంలోకి దిగి ప్రభుత్వంపై, వ్యక్తిగతంగా తనపై దుష్ప్రచారం చేయడాన్ని మంత్రి తీవ్రంగా ఖండించారు. ఏం జరిగింది, ఎలా జరిగిందని తెలుసుకోకుండానే కావాలనే తనపై బురదజల్లే ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. శవ రాజకీయాలు చేయడం బీఆర్ఎస్‌కు కొత్త కాదని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఎక్కడ శవముంటే అక్కడ గద్దలావాలి, నేరారోపణలు చేయడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు.

నేనెంటో ప్రజలకు తెలుసని, ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో ఎలాంటి మచ్చ లేదని, అందుకే కోల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు దశాబ్దాలుగా తనను ఆదరిస్తున్నారని, ఇలా తమ ఎదుగుదలను చూసి ఓర్వలేక పోతున్నారని అన్నారు. గంట్రావ్ పల్లి గ్రామంలో జరిగిన మల్లేష్ హత్యకు కూడా రాజకీయ రంగు పులిమారని, ఇప్పుడు శ్రీధర్ రెడ్డి హత్యను కూడా రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు.

శ్రీధర్ రెడ్డి హత్యపై పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తున్నారని, విచారణలో అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని, అప్పటివరకు బీఆర్ఎస్ నాయకులు వేచి ఉండాలని సూచించారు. బీఆర్ఎస్ నీచ రాజకీయాలు పరాకాష్టకు చేరాయని, ఇకనైనా శవ రాజకీయాలను చేయడం మానుకోవాలని కేటీఆర్‌కు హితవు పలికారు.

## డబ్బు పంచకుండా వైసీపీ నేతలు

# 'తోట'కు తొండి చేశారా?

- పంపకాల విషయంలో చేతివాటం?
- ఫలితాలొచ్చాక పనిపడతానని వార్నింగ్
- అందరి లెక్కలు తేలుస్తానన్న కన్నెర్ర

(రమణ)

మండపేట: ఎన్నికలకు మూడు రోజుల ముందు వరకూ వైసీపీ, టీడీపీ అభ్యర్థులు పోల్ మేనేజ్‌మెంటుపై దృష్టి సారించాయి. రెండు పార్టీలు డబ్బులు పంపిణీకి సిద్ధమయ్యాయి. వైసీపీ నాయకత్వం ఈ విషయంలో తలమునకలై వార్డుల్లోనూ, గ్రామాల్లోను ఓట్ల కోసం ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు తాయిలాలను ఆయా గ్రామ వార్డు స్థాయి నాయకులకు ముట్ట జెప్పారు.



ఏం చేస్తారో ఎలా చేస్తారో తెలీదు ప్రతీ ఓటు ఫ్యాన్ గుర్తుకే పడేలా చూసుకోవాలి మీరంతా అంటూ తోట బాధ్యతను వారికి అప్పగించారు. సందట్లో సడేమియా అన్నట్టుగా మనం పంచినాపంచక పోయినా ఈ సమయంలో మనల్ని ఎవరు అడుగుతారులే అనుకుని కొంత మేర కానిచ్చి మిగిలిన ఫలహారాన్ని కొంత మంది పంపకం దారులు భోంచేసేసారని ప్రజలు బాహాటంగానే చెప్పుకుంటున్నారు. దానికి తోడు ఈ వ్యవహారం పోలింగ్ దగ్గర చేసి జరగడంతో ఈ చోటా నాయకులు మూడు నిబ్బులు ఆరు కాగితాలు కింద పంచుకుతినేసి తమకు మొండి చేయి చూపించారని ఓటర్లు సైతం ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు చెవిన పడింది.

దీంతో చిర్రెత్తిపోయిన త్రిమూర్తులు పోలింగ్ పూర్తయ్యాక తన కార్యాలయంలో మీటింగ్ పెట్టారు. వైసీపీ కౌన్సిలర్లతో పాటు బాధ్యతలు అప్పగించిన వారందరినీ పిలిచి ఎవరెవరు ఏం చేసారో అన్నీ నాకు తెలుసు. మీ విషయంలో నేను ఇలాగే చేసానా అంటూ అవకతవకలకు పాల్పడిన కొంత మందిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. ఈ విషయంలో ఇంకా కక్కుర్తి పడిన మరి కొంతమందిని విడివిడిగా లోపలకి రమ్మని చెడామడా చివాట్లు పెట్టి మరీ పంపినట్టు సమాచారం.

అంతా తనవారేనని నమ్మితే దొంగలు దొంగలు ఊళ్ళపై పడి దోచుకు తిన్నట్టైందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. అడిగిన వారందరికీ ప్రతీ పని చేసి పెట్టి సొంత కుటుంబ సభ్యుల మాదిరి చూసుకున్న త్రిమూర్తులుకు దెబ్బ కొట్టాలన్న ఆలోచన ఎలా వచ్చిందని ప్రజలు అనుకుంటున్నారు. చేసిన మోసం అంతా ఇంతా కాదని, రేపు తోట విజయంపై ఈ ప్రభావం చూపనుందని చెప్పుకుంటున్నారు.

ఫలితాలు వచ్చాక అందరి పనీ పడతానని, ఎవరెవరు చేతివాటం ప్రదర్శించారో వారి నుంచే తిన్నది రాబడతానని అన్నట్టు తెలుస్తోంది. కాగా చివరికి గతంలో గిరిజాల వెంకటస్వామి నాయుడుకి తగిలిన దెబ్బే తోట త్రిమూర్తులుకు వైసీపీ కార్యకర్తలు రుచి చూపించారని ప్రజలు చెప్పుకుంటున్నారు.

6

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 24, మే 2024

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా

- ఇద్దరు చిన్నారుల దుర్మరణం
- 40 మంది ప్రయాణికులకు తీవ్రగాయాలు
- హైదరాబాద్ నుంచి ఆదోనికి వెళుతుండగా ఘటన

**కర్నూలు, మహానాడు:**

కర్నూలు జిల్లా కోడుమూరు సమీపంలో గురువారం తెల్లవారుజామున ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇద్దరు చిన్నారులు మృతి చెందగా 40 మందికి పైగా ప్రయాణికులకు తీవ్రగాయాలయ్యాయి. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. బస్సులో కొందరు చిక్కుకున్నారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు హైదరాబాద్ నుంచి ఆదోనికి అతి వేగంగా వెళుతూ మరో వాహనాన్ని ఓవర్‌టేక్ చేసే క్రమంలో ఈ



ఘటన జరిగింది. తీవ్రంగా గాయపడిన క్షతగాత్రు లు హాహాకారాలు చేస్తున్నారు. మృతులను హైదరాబాద్‌కు చెందిన లక్ష్మీ, గోవర్ధినిగా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సీఎంవో అధికారి డైరెక్షన్‌లో పిన్నెల్లి భద్రం



- కావాలనే తప్పించి ఈసీ ముందు దొంగనాటకాలా?
- పోలీసులు ఎవరి ఆధీనంలో ఉన్నారో ఈసీ చెప్పాలి
- వినుకొండ టీడీపీ అభ్యర్థి జి.వి.ఆంజనేయులు

**వినుకొండ, మహానాడు:**

రాష్ట్ర పోలీసులు ఎవరి ఆధీనంలో పని చేస్తున్నారో ఈసీ చెప్పా లని వినుకొండ టీడీపీ అభ్యర్థి జి.వి.ఆంజనేయులు ప్రశ్నించారు. ఈవీఎం పగులకొట్టిన రౌడీని పట్టుకోలేక పోవడం సిగ్గు చేటు కాదా అని ధ్వజమెత్తారు. హౌస్ అరెస్టు నుంచి తప్పిం చుకున్న వెంటనే పిన్నెల్లిని ఎందుకు పట్టుకోలేదని ప్రశ్నిం చారు. అరెస్టు యత్నానికి ముందు రోజే పిన్నెల్లి ఇంటర్వ్యూలు ఇచ్చారు. ఆయనను కావాలని తప్పించి ఈసీ ముందు దొంగ నాటకాలు ఎందుకు? సీఎంవో డైరెక్షన్ మేరకే పిన్నెల్లి పరారీ డ్రామాను పోలీసులు రక్తి కట్టిస్తున్నారని వ్యాఖ్యానించారు. సీఎంవో కీలక అధికారి సూచన మేరకే పిన్నెల్లిని దాచిపెట్టారని ఆరోపించారు.

## ఎన్ఆర్ఐ జనసైనికుల చేయూత

- అగ్నిప్రమాద బాధితులకు రూ.లక్ష సాయం
- జనసేన అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ ప్రశంసలు

**అవనిగడ్డ:**

వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్నికల నామినేషన్‌లో కాల్చిన బాణసంచా వల్ల యాసం వెంకటేశ్వరరావు గృహం పూర్తిగా కాలిపోయి ఆ కుటుంబం నిలువ నీడలేకుండా పోయింది. దీంతో ఎన్ఆర్ఐ జనసైనికులు స్పందించి లక్ష రూపాయల చెక్కును పంపగా గురువారం అవనిగడ్డ జనసేన అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ బాధితులకు అందజేశారు. ఈ కార్య క్రమంలో ఎన్ఆర్ఐ జనసేన ప్రతినిధులు పద్యాల శివరామ ప్రసాద్, మోహనకృష్ణ, సాధు మాధవ, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మత్తి వెంకటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, ఎన్నికల నిర్వహణ పార్లమెంటరీ కమిటీ సభ్యులు చిలకలపూడి పాపారావు, అవనిగడ్డ మండల



అధ్యక్షుడు గుడివాక శేషుబాబు, అవనిగడ్డ టౌన్ అధ్యక్షుడు రాజనాల వీరబాబు, మోపిదేవి మండల అధ్యక్షుడు పూషడపు రత్నగోపాల్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు బాదార్ల లోలాక్షుడు, ఘంటసాల రాజమోహనరావు, శోభిల ఏడు కొండలు తదితరులు పాల్గొన్నారు.

## కుప్పకూలిన కొడాలి నాని

**గుడివాడ,మహానాడు:**



ఎమ్మెల్యే కొడాలి నానికి అస్వస్థతకు గురయ్యారు. గురువారం తన నివాసంలో నందివాడ మండల వైసీపీ నాయకులతో మాట్లాడుతూ సోఫాలోనే ఒక్కసారిగా కొడాలి కుప్పకూలిపోయారు. దీంతో అప్రమత్తమైన నేతలు, గన్‌మెన్లు సపర్యలు చేసి. వైద్యులకు సమాచారం అందించారు. దానితో ఆయనకు వైద్య పరీక్షలు చేశారు. కొడాలి ఇటీవలి కాలంలో అనారోగ్యంతో ఉన్న విషయం తెలిసిందే.

## బాణసంచా విక్రయాలపై ఈసీ నిషేధం

**విజయవాడ,మహానాడు:**

ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెలువడే నేపథ్యంలో ఏపీలో ర్యాలీలు, ఉరేగింపులకు అనుమతులు రద్దు చేసింది. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా బాణసంచా విక్ర యాలపై నిషేధం విధించింది. ఎవరైనా ఆంక్షలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.




## కృష్ణానది నుంచి లక్షల టన్నుల ఇసుక తరలింపు

- తవ్వకాలకు అనుమతి లేదన్న మైనింగ్ డీడీ
- అక్రమార్కులకు కొమ్ముకాసిన కంచికచర్ల పోలీసులు
- ఇసుక మాఫియాపై ఏం సమాధానం చెబుతారు?
- కోర్టును ఆశ్రయిస్తామంటున్న గ్రామాల ప్రజలు

**కంచికచర్ల, మహానాడు:**

ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలంలోని చెవిటికల్లు, గని ఆత్కూరు, మున్నలూరు గ్రామాల గుండా ప్రవహించే కృష్ణానది నుంచి అక్రమంగా లక్షల టన్నుల ఇసుకను తరలించి ఇసుక అక్రమార్కులు కొల్లగొడుతున్నారు. ఇసుకను తవ్వడా నికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తేల్చి చెప్పిన మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం ఒక పక్క చెబుతున్నా ఇసుక మాఫియాతో పోలీసులు చేతులు కలిపి స్థానిక గ్రామాల ప్రజలను బెదిరిస్తూ లక్షల టన్నుల ఇసుకను బహి రంగంగానే తరలిస్తున్నారు. ఈ తంతు తెలిసే జరుగుతున్నా కంచకచర్ల పోలీ సులు నోరుమెదపరు. ఎటువంటి చర్యలు తీసుకోరు. అక్రమార్కులకు కొమ్ము కాసిన కంచికచర్ల పోలీసులు ప్రజలకు ఏమి సమాధానం చెబుతారని ప్రశ్నిస్తు న్నారు. న్యాయస్థానాన్ని, ఎలక్షన్ కమిషనర్‌ను ఆశ్రయించేందుకు సిద్ధమవు తున్నారు.




## సీఎస్ జవహర్‌రెడ్డికి అన్నీ తెలిసే జరుగుతున్నాయి

- ఏపీలో రాజారెడ్డి రాజ్యం కొనసాగుతోంది
- ఓడిపోతామని తెలిసి లండన్ వెళ్లి కుట్రలు
- సినీ నిర్మాత నట్టికుమార్ వ్యాఖ్యలు

**హైదరాబాద్, మహానాడు:**

రాష్ట్రంలో పరిస్థితులపై సినీ నిర్మాత నట్టికుమార్ స్పందిం చారు. సీఎస్ జవహర్ రెడ్డికి అన్నీ తెలిసే జరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. జగన్ శిష్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎం బద్దలు కొడుతుంటే ఎన్నికల సిబ్బంది, ఈసీ, పోలీసులు పట్టించుకోలేదు. కేంద్ర ఎన్నికల సంఘం



ఆదేశిస్తే తప్ప చర్యలు తీసుకోలేదు. వైసీపీ వారే అరాచకాలు చేస్తారు..మళ్లీ రీపోలింగ్ కావాలంటారు. రాజారెడ్డి అరాచక రాజ్యం జగన్ హయాంలో పెచ్చరిల్లుతోందని తెలిపారు. ఓడిపోతామ ని తెలిసి జగన్ లండన్ వెళ్లి ఇదంతా చేస్తున్నాడు. చంద్రబాబు అరెస్ట్ కూడా జగన్ ఇలానే చేసి సైకోలా ఆనందం పొందాడు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. పోలీసులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిం చారు. సీఎస్ జవహర్‌రెడ్డికి అన్నీ తెలిసే జరుగుతున్నాయని, కొందరు పోలీసులు పిన్నెల్లికి తొత్తులుగా వ్యవహరి స్తున్నారని పేర్కొన్నారు.

## ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎస్ భూస్థాపితం

- ఆ పార్టీకి రెండు, మూడు చోట్ల డిపాజిట్లే ఎక్కువ
- జూన్ 5 తర్వాత వారికి కేఏ పాల్ గతే
- కవిత పనివల్ల పక్క రాష్ట్రాలకు వెళ్లలేకపోతున్నాం
- సన్నబియ్యాన్ని ప్రోత్సహించేందుకే బోనస్
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, మహానాడు:**

పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎస్ భూస్థాపితం అవుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. గాంధీభవన్‌లో గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కవిత జైలుకు పోయింది, తమ ప్రభుత్వం ఓడిపోయిందనే ఫ్రస్టేషన్‌లో కేటీఆర్ ఉన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మాటలు అసహ్యంగా ఉన్నాయి. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకు, 30 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టినందుకా తిడుతుంది? దుర్గం చెరువుపై కేబుల్ బ్రిడ్జి కట్టి అభివృద్ధి చేశామని చెబుతున్నారు. ఎయిర్ పోర్ట్, పీవీ ఎక్స్‌ప్రెస్ వే లాంటివి కట్టిన మేమేమనాలి? అంటూ ప్రశ్నించారు.

### పేదలకు సన్నబియ్యం కోసమే బోనస్

ఐఏఎస్‌లను అందరినీ పక్కన పెట్టి నలుగురినే కేటీఆర్ ప్రోత్సహించారు. ఉద్యమకారుడు కేకే మహేందర్‌రెడ్డిని బీఆర్ఎస్ నుంచి వెళ్లగొట్టిందే కేటీఆర్. ఈ ఎన్నికల్లో 12 సీట్లకు తగ్గకుండా గెలవబోతున్నాం. బీఆర్ఎస్‌కు రెండు, మూడు చోట్ల డిపాజిట్ వస్తే ఎక్కువ. బీఆర్ఎస్ హయాంలో మద్యం అమకాలు పెరిగాయి తప్ప అభివృద్ధి జరగలేదు. వైన్ షాపుల పేరు మీద 2500 కోట్లు గత ప్రభుత్వం రాబట్టింది. టెడ్‌కు 2 వేలు పెడితే మమ్మల్ని కేటీఆర్ విమర్శిస్తున్నాడు. పేదలకు సన్న బియ్యం ఇవ్వాలని సన్నాలకు బోనస్ ఇస్తామని చెప్పాం. దొడ్డు వడ్లకు ఇవ్వమని మేము ఎక్కడా చెప్పలేదు.

### ఆమె వల్ల ఇతర రాష్ట్రాలకు వెళ్లలేకపోతున్నాం

వచ్చే నెల 6,7,8 తేదీల్లో నేను, శ్రీధర్‌బాబు విదేశీ పర్యటనకు



వెళుతున్నాం. వివిధ కంపెనీలతో భేటీ అవుతాం. కవిత చేసిన పనికి తెలంగాణ ప్రజలు తలె త్తుకోలేకపోతున్నారు. మేము ఇతర రాష్ట్రాలకు వెళ్లలేకపోతున్నాం. ఎల్బీనగర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని 14 అంతస్థులకు కుదిస్తాం. మల్లన్న మీద కేసులు ఉన్నాయి అంటున్న కేటీఆర్..కవిత కేసు గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు.

### జూన్ 5 తర్వాత కేఏ పాల్ గతే

బీజేపీ ఫ్లోర్ లీడర్ అయి నెలరోజులు కాని వ్యక్తి ఆర్టీఐ కింద 70 లెటర్లు పెట్టాడు. ఆయన పేరు చెప్పాలంటేనే నాకు అసహ్యంగా ఉంది. సీఎం, ఉత్తమ్ కుమార్‌రెడ్డిపై బీజేపీ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారు. ఎటువంటి పర్మిషన్ లేకుండానే బీఆర్ఎస్ ఆఫీసులు కట్టారు. జూన్ 5 తర్వాత బీఆర్ఎస్ నేతలు అంతా కేఏ పాల్‌లా తిరగాల్సిందే. వైఎస్సార్ తరహాలో రేవంత్‌రెడ్డి కూడా ప్రజల కు అందుబాటులో ఉంటున్నారు. రేవంత్ రెడ్డికి భయపడి కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదు. బీఆర్ఎస్ బాధ్యత కేటీఆర్‌కు ఇస్తే హరీష్‌రావు కొత్త దుకాణం పెట్టే ఆలోచనలో ఉన్నారట. కేసీఆర్ కుటుంబ ఇక బెయిల్ కోసం ప్రయత్నం చేస్తే బెటర్ అని వ్యాఖ్యానించారు.

## ముస్లింలకు ఓబీసీ కోటా రద్దు సబబే...

- కలకత్తా హైకోర్టు తీర్పును గౌరవిస్తున్నాం
- బెంగాల్ విధానమే ఏపీ, తెలంగాణలో ఉంది
- రెండు రాష్ట్రాలకు కలకత్తా తీర్పు వర్తిస్తుంది
- మమతాబెనర్జీ, ప్రతిపక్ష పార్టీలకు చెంపపెట్టు
- బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్

**హైదరాబాద్, మహానాడు:**

పశ్చిమబెంగాల్‌లో ముస్లింలకు కల్పించిన ఓబీసీ రిజర్వేషన్‌ను రద్దు చేస్తూ కలకత్తా హైకోర్టు ఇచ్చిన తీర్పు మమతాబెనర్జీ, ప్రతిపక్ష పార్టీలకు చెంపపెట్టు నిర్ణయమని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ వ్యాఖ్యానించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పశ్చిమ బెంగాల్‌లో గతంలో 75 తెగలను ఓబీసీలో కలిపి ఈ వర్గానికి తీరని నష్టం చేశారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం, ఒక వర్గం మెప్పు కోసం చేసిందని కోర్టు స్పష్టంగా తీర్పులో పేర్కొంది. మరోవైపు హైకోర్టు తీర్పును పరిగణనలోకి తీసు కోమని అంటున్న మమతా బెనర్జీ తీరు న్యాయస్థానాలను



అవమానపరిచే విధంగా ఉందని మండిపడ్డారు. కోర్టు తీర్పును రాజకీయాలకు ముడిపెట్టడం దిగజారుడుతనంగా అభివర్ణించారు. కలకత్తా తీర్పును మేము ఆహ్వానిస్తున్నామని, మమతా బెనర్జీ తీరుకు నిరసనగా దిష్టిబొమ్మ దహనం చేస్తామని తెలిపారు. బెంగాల్ విధానమే ఏపీ, తెలంగాణలో ఉంది. కోర్టు తీర్పు ఈ రెండు రాష్ట్రాలకు వర్తిస్తుంది. కర్నాటకలో కూడా తీర్పు వర్తిస్తుందని కాంగ్రెస్ గమనించాలి. తెలంగాణలో బీసీ ఈ పేరు మీద 4 శాతం ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడం వల్ల ఓబీసీలకు అన్యాయం జరుగు తుందని పేర్కొన్నారు.

## మమత వ్యూహానికి హైకోర్టు మొట్టికాయ.. ఎందుకలా?

(రఘువంశీ)

కలకత్తా హైకోర్టు నిన్న ఒక తీవ్రమైన తీర్పు ఇచ్చింది. ఏ తరగతినైనా వాదీజగా వర్గీకరించే రాష్ట్ర అధికారాన్ని నియంత్రించే 2012 స్కీమ్‌లో "శాసన విధానం" పూర్తిగా లేకపోవడాన్ని బెంచ్ ఎత్తి చూపించి, బెంగాల్ ప్రభుత్వం 2010 నుండి ఇప్పటివరకు ఇచ్చిన సుమారు 5 లక్షల ఓబీసీ సర్టిఫికెట్లు అన్నిటినీ రద్దు చేసింది.

అయితే, ఈ సర్టిఫికెట్లు ఆధారంగా ఇప్పటికే ఉద్యోగం పొంది ఉద్యోగాల్లో ఉన్నవారు అలాగే సెలెక్ట్ అయ్యి ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న వారికి ఈ ఉత్తర్వులు వర్తించవని తీర్పులో పేర్కొంది. ఇకపై ఆ సర్టిఫికెట్లను ప్రభుత్వ ఉద్యోగాలకు అప్లై చేయడానికి ఉపయోగించకూడదు అని చెప్పింది. అలాగే 2010 ముందు వాటికి ఈ తీర్పు వర్తించదు అని కూడా పేర్కొంది. ఎందుకు హై కోర్ట్ ఈ ఉత్తర్వులు ఇవ్వవలసి వచ్చింది అంటే 2012లో మమత ప్రభుత్వం ఓబీసీ రిజర్వేషన్లు చేస్తూ దానిలో 77 ముస్లిం వర్గాలను ఓబీసీ లుగా గుర్తించి ఓబీసీ కేటగిరీలో లో కలిపేసింది.

అయితే ఇలా ఈ ముస్లిం వర్గాలను ఓబీసీ కేటగిరీలో చేర్చడానికి ఎటువంటి సర్వే నిర్వహించలేదు మరియు అలా చేర్చడానికి ఎటువంటి ఆధారాలు చూపలేదు

బెంగాల్ ప్రభుత్వం జారీ చేసిన 2012 చట్టం ప్రకారం ఓబీసీ గుర్తింపు పద్దతి సరికాదు అందువలన ఆ గుర్తింపు పద్దతి రద్దు చేయాలి అంటూ కలకత్తా హై కోర్ట్ లో పిల్ దాఖలు చేయబడింది.

ఈ పిల్ పై తీర్పు ఇస్తూ ఇలా 77 తరగతుల ముస్లింలను వెనుకబడిన వారిగా ఎంపిక చేయడం మొత్తం ముస్లిం



సమాజాన్ని అవమానించడమే. ఈ సమాజం రాజకీయ ప్రయోజనాల కోసం ఒక వస్తువుగా పరిగణించబడిందనే సందేహం వస్తోందని, 77 తరగతులను ఓబీసీలుగా వర్గీకరించి, వారిని ఓటు బ్యాంకుగా పరిగణించేందుకు దారితీసిన సంఘటనల గొలుసును బట్టి ఇది స్పష్టమవుతుంది" అని కోర్ట్ ఉత్తర్వుల్లో పేర్కొంది.

అందువల్ల 2010 తర్వాత జారీ చేసిన అన్ని ఓబీసీ సర్టిఫికెట్స్‌ని రద్దు చేయడమే కాక, 1993 లో బెంగాల్ ప్రభుత్వం జారీ చేసిన ఓబీసీ కమిషన్ చట్టం ఆధారంగా మళ్ళీ కొత్తగా ఓబీసీ వర్గీకరణ చేపట్టి మార్పులు చేర్పులు చేసి సర్టిఫికెట్లు జారీ చేయలి అని చెప్పింది. అలా తయారు అయిన లిస్ట్‌ని రాష్ట్ర అసెంబ్లీలో పెట్టి అసెంబ్లీ అనుమతి తీసుకున్న తరువాతే ఫైనల్ లిస్ట్‌ని ప్రకటించాలి అని కోర్టు ఆదేశించింది. మమత మాత్రం కోర్టు ఇచ్చిన ఈ తీర్పుని మేం అమలు చేయం. పై కోర్టుకు పోతాం అని చెప్పింది.

7
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 24, మే 2024



## బుద్ధుడి మార్గం అనుసరణీయం

- జేసీవీ రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి
- గుంటూరులో ఘనంగా బుద్ధ జయంతి
- బుద్ధ జయంతిలో వక్తలు

**గుంటూరు, మహానాడు:**
దేశం ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక సమస్యల పరిష్కారానికి బుద్ధుడి మార్గం అనుసరణీయమని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు. గుంటూరు విజేత కాన్సెప్ట్ స్కూలులో గురువారం బుద్ధ జయంతి వేడుకలు నిర్వహించారు. సభకు సెంటర్ ఫర్ సోషల్ సైకాలజీ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎన్.అరవింద్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా లక్ష్మణరెడ్డి ప్రసంగించారు. బౌద్ధ మతం నేడు ప్రపంచంలో నాలుగో మతంగా కొనసాగుతుందని, ప్రపంచ జనాభాలో ఏడు శాతం మంది బౌద్ధ ధర్మాన్ని ఆచరిస్తున్నారన్నారు. బుద్ధుని బోధనలో పంచశీల ముఖ్యమైందని, ప్రాణహాని చేయ రాదని, దొంగతనం ఉండరాదని, అబద్ధ మాడరాదని, వ్యభి చారాన్ని నివారించాలని, మత్తు పానీయాలను నిరోధించాలని 2,600 ఏళ్ల క్రితమే పేర్కొన్నాడని తెలిపారు. ప్రొఫెసర్ ఎన్.అరవింద్ ప్రసంగిస్తూ సామా జిక అంతరాలకు ఆనాడే బుద్ధుడు పరిష్కారం చూపించారని, మూఢ నమ్మకా లకు వ్యతిరేకంగా ప్రజలను జాగృతం చేశారని పేర్కొన్నారు. వ్యక్తిత్వ వికాస నిపుణులు, స్టెప్ వ్యవస్థాపకుడు ప్రత్యూష సుబ్బారావు బుద్ధుడు బోధించిన అష్టాంగ మార్గాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మానవత చైర్మన్ పావులూరు రమేష్, ఏపీ రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యదర్శి డి.దేవ రాజ్, రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఓ.నారాయణరెడ్డి, బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు మధు, పిరమిడ్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు వెలగపూడి లక్ష్మణరావు, భారత్ బచావో జిల్లా అధ్యక్షుడు బత్తుల కోటేశ్వరరావు, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు రామమోహన్‌రావు, స్టెప్ ప్రిన్సిపాల్ బత్తుల కృష్ణయ్య, మేలుకో ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి సేతు రామేశ్వరరెడ్డి, ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యద ర్శి టి.వీరయ్య, వివిధ విద్యాసంస్థలకు చెందిన ఈదర గిరీష్, ఎం.విజయలక్ష్మి, కొరటాల శ్రీవల్లి, డి.ప్రసాద్, మహిళా నేతలు వై.సమత, కె.పావని, ఎం.పద్మరాణి పాల్గొన్నారు.

## నరసరావుపేటలో స్ట్రాంగ్‌రూమ్ తనిఖీ

- భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ
- కౌంటింగ్‌కు పటిష్ఠ బందోబస్తుపై సూచనలు

**నరసరావుపేట, మహానాడు:**
సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించి నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జేఎన్‌టీయూ కళాశాల ప్రాంగణంలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ దగ్గర గురువారం పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాత్కర్, ఎస్పీ మల్లికా గార్గ్ భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ కౌంటింగ్‌కు సంబంధించి జిల్లాలో ఎలాంటి ఊరేగిం పులు, విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని, ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కౌంటింగ్ జరిగే కళాశాల ప్రాంగణం, చుట్టుపక్కల ప్రాంతాలలో పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేశామ ని తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ జరుగు ప్రదేశానికి నిర్ణీత దూరంలో వాహనా లు పార్క్ చేసి రావాలని సూచించారు. సమస్యాత్మక గ్రామాలు, ముఖ్యమైన ప్రదేశాలు, ప్రధాన కూడళ్లలో పోలీసు బలగాలతో పికెట్‌లను ఏర్పాటు చేస్తున్నా మని చెప్పారు. ఎన్నికల కోడ్, 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున



నలుగురి కన్నా ఎక్కువమంది ఒకే చోట గుమికూడి ఉండరాదని, బహిరంగ సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించరాదన్నారు. పెట్రోల్ బంకులలో పెట్రోల్, డీజిల్‌ను విడిగా బాటిల్స్‌లో పోయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ రాఘవేంద్రరావు, నరసరావుపేట డీఎస్పీ సుధాకర్‌రావు, ఎస్‌బీ సీఐ సురేష్‌బా బు, నరసరావుపేట రూరల్ సీఐ, ఎస్‌ఐలు పాల్గొన్నారు..

## పిన్నెల్లి పరారీ...పోలీసుల అసమర్థతకు నిదర్శనం

- సీబీఐని రంగంలోకి దింపి అరెస్టు చేయాలి
- చిలకలూరిపేట టీడీపీ అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు

**చిలకలూరిపేట:**
మాచర్ల వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి సోదరుల పరారీ ఉదంతం రాష్ట్ర పోలీసుల చేతగానితనానికి నిదర్శమనని చిలకలూరిపేట టీడీపీ అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. పిన్నెల్లి అరెస్టులో జరుగుతున్న జాప్యంపై గురువారం మీడియాతో మాట్లాడుతూ ఆయన స్పందించారు. జరుగుతున్నవి



చూస్తుంటే పిన్నెల్లిని పోలీసులే విహార యాత్రకు పంపినట్లుందని ధ్వజమెత్తారు. పిన్నెల్లిని ఏపీ పోలీసులు అరెస్టు చేస్తారనే నమ్మకం లేదని.. అందుకే సీబీఐని రంగంలోకి దించాలని కోరారు.


ప్రజా స్వామ్యంలో నిరసనలు తెలపడం ప్రజలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కు. పిన్నెల్లిని పట్టుకోవడం చేతగాని వారికి చలో మాచర్లను అడ్డుకునే హక్కు ఎక్కడిదని నిలదీశారు.

పిన్నెల్లిని తప్పించడంలో మొదటినుంచి అధికారుల పాత్ర సుస్పష్టంగా ఉందని పోలింగ్ రోజునే వెబ్‌కామ్ ఫుటేజీ ఎందుకు చూడలేదు? ఎందుకు కేసు పెట్టలేదు? అని ప్రశ్నించారు.

## పిన్నెల్లి వీడియో ఎలా వచ్చిందో చెప్పాలి

- ఎన్నికల కమిషన్ పక్షపాతంగా వ్యవహరిస్తోంది
- మాచర్లలో రిగ్గింగ్‌కు ఎస్పీ సహకరించాడు
- నరసరావుపేట వైసీపీ ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్

**తాడేపల్లి, మహానాడు:**
వైసీపీ కేంద్ర కార్యాలయంలో నరసరావుపేట వైసీపీ ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్ గురువారం విలేఖరుల సమా వేశంలో మాట్లాడారు. టీడీపీ నేతలు సత్యహరిచంద్రుల న్నట్లుగా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోందన్నారు. మాచర్లలో పలు ప్రాంతాలలో రిగ్గింగ్ జరుగుతుందని ఎస్పీకి



ఫోన్ చేస్తే స్పందించలేదని, ఎస్పీ రిగ్గింగ్‌కు సహకరించాడని ఆరోపిం చారు. అందువల్లే పిన్నెల్లి వెళ్లి అడ్డుకున్నారన్నారు. ఫోన్ రికార్డ్ చూసుకోవాలని కృష్ణదేవరాయలు అంటున్నాడని, వాట్సాప్ కాల్ మాట్లాడితే రికార్డు ఉండదని తెలుసన్నారు. పోలింగ్ డే రోజు తొమ్మిది ఈవీఎంలు ధ్వంసమైతే పిన్నెల్లి ఒక్క వీడియో ఎలా బయటకు వచ్చిందో ఎన్నికల కమిషన్ సమాధానం చెప్పాలి. అందుకు సహకరించిన వారిపై కేంద్ర ఎన్నికల సంఘం విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలి.

టీడీపీ రిగ్గింగ్ చేసిన ఒప్పిచర్ల, తుమృకోట, పాల్వాయి గేట్, చింతపల్లిలో నామమాత్రంగా పోలీసుల ను పెట్టారు. అక్కడి బూత్‌ల వీడియో ఫుటేజ్ బయటపెట్టాలని కోరారు.

## స్కూళ్లు తెరిచిన రోజే పుస్తకాల పంపిణీ

**విజయవాడ, మహానాడు:** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పంపిణీ చేసేందుకు ఉచిత పాఠ్య పుస్తకాలు సిద్ధమయ్యాయి. ఇప్పటికే మండల స్టాక్ పాయింట్లకు చేరుతున్నాయి. 2024-25 విద్యా సంవత్సరం మొదటి సెమిస్టర్కు అవసరమైన 3.12 కోట్ల పుస్తకాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. జూన్ 12న స్కూళ్ల తెరిచిన రోజు నుంచే వీటిని పంపిణీ చేపట్టనున్నారు. కాగా ప్రైవేట్ స్కూళ్లకు అవసరమైన పాఠ్య పుస్తకాలను రెండు రోజుల్లో విడుదల చేయనున్నారు.





## బాండ్ పేపర్ రాసిచ్చి రైతులను మోసగిస్తారా?

- అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాల్సిందే
- లేకుంటే అసెంబ్లీ సమావేశాలను స్తంభింపజేస్తాం
- తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి
- జగిత్యాల పర్యటనలో మాజీ మంత్రి హరీష్‌రావు

**జగిత్యాల, మహానాడు:**
జగిత్యాల జిల్లా కొడిమియల్ మండల్ పూడూరు గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు గురువారం సందర్శిం చారు కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడి తడిసిన ధాన్యాన్ని పరిశీలిం చారు. ఈ సందర్భంగా రైతులు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల్లో వేచి చేస్తున్నామని, ధాన్యం తడిచి మొలకెత్తిందని వడ్లను కొనమని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండని సన్న వడ్లకు బోనస్ ఇస్తామని చెప్పడం తమను మోసం చేయడమేనని గోడు చెప్పుకున్నారు. తమ పక్షాన అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడు తూ అన్ని రకాల వడ్లకు 500 బోనస్ ఇవ్వాల్సిందేనని, లేకపోతే వచ్చే అసెంబ్లీ సమావేశాలను స్తంభింపజేస్తామని తెలిపారు.

### బాండ్ పేపర్ మీద రాసిచ్చి మోసం చేస్తారా

ఇక్కడే రమేష్, లక్ష్మారెడ్డి అనే రైతులు ఉన్నారు. నెల క్రితం ధాన్యం తెచ్చారు. రాత్రి వర్షంతో సంచులు తడిచిపోయాయి. చాలా మంది రైతులకు సంబంధిం చిన కుప్పల్లో ఇప్పటికే మొలకెత్తింది. ధాన్యం కొనుగోలు చేయక తీవ్ర నష్టం జరిగింది. చాలామంది రైతులు దాదాపు 100, 200 రూపాయలు తక్కువ ధరకు మధ్య దళారులకు అమ్ముకునే పరిస్థితి వచ్చింది. రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదు. ఎన్నికలకు ముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి, సీఎల్పీ లీడర్‌గా భట్టి విక్రమార్క బాండ్ పేపర్ మీద వడ్లకు 500 బోనస్ ఇస్తామని రాసిచ్చి నేడు సన్నాలకు మాత్రమే ఇస్తామని సన్నాయి నొక్కులు నొక్కు తున్నారని మండిపడ్డారు. వ్యవసాయ అధికారులతో మాట్లాడితే రెండు లక్షల 97 వేల ఎకరాల్లో జగిత్యాల జిల్లాలో యాసంగిలో వారి పంట పండితే ఇందులో 2,80,000 ఎకరాల్లో దొడ్డు వడ్లు ఉంటే, 10 వేల ఎకరాల్లో మాత్రమే సన్నాలు వేశారన్నారు.

### రైతులను అవమానించేందుకేనా గెలిపించింది

లక్ష్మారెడ్డి అనే రైతు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మంత్రి అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని కొంతమంది మొరుగుతున్నారని అంటున్నారని, ఇచ్చిన హామీ అమలు చేయమంటే రైతులను కుక్కలు అంటున్నారా అని ఆవేదన వ్యక్తం చేశాడు. రైతుబంధు అడిగితే రైతులను చెప్పుతో కొట్టాలని ఒక మంత్రి అంటు న్నాడు. రైతులను అవమానించేందుకేనా మిమ్మల్ని గెలిపించిందని ప్రశ్నించారు. ప్రభుత్వం, మంత్రులు మేల్కొని హైదరాబాద్‌లో కూర్చోకుండా క్షేత్రస్థాయిలో వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించి తడిసిన మొలకెత్తిన వడ్లను కొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నాం

- రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేస్తాం
- మహేశ్వర్‌రెడ్డి అసత్య ఆరోపణలు మానుకో
- ఉత్తమ్‌కుమార్ వైట్ పేపర్‌లాంటి వాడు
- తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్, మహానాడు:**
గాంధీ భవన్‌లో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గురువారం మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రతిపక్షాలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయి. ప్రతిపక్షాలు రెండు రకాలు ఉంటాయి. వాస్తవాలు మాట్లాడే వారు ఉంటారు.. రెండవ రకం ఏది లేకపోయినా అవాస్తవాలని ప్రచా రం చేస్తుంటారు. మంత్రి ఉత్తమ్‌పై బీజేపీ ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి బట్టకాల్చి మీద వేసే ప్రయత్నం చేస్తున్నారు. తడిసిన ధాన్యం కూడా తరుగు లేకుండా కొనుగోలు చేస్తామని మంత్రి ప్రకటించారు. రంగుమారి మొలకెత్తిన ధాన్యం కూడా కొనుగోలు చేస్తున్నాం. మూడు నాలుగురోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు ప్రభుత్వం జమ చేస్తుంది.

### నిజంగా స్కాం జరిగితే ప్రతిపక్షాలు రాద్ధాంతం చేయరా?

రాష్ట్రంలో మూడు వేలకు పైగా ఉన్న రైస్ మిల్లుల నుంచి పెండిరగ్ బకాయిలు ప్రభుత్వం వసూలు చేస్తుంది. ఉత్తమ్‌పై మహేశ్వర్ రెడ్డి ఎందుకు టార్గెట్ చేస్తున్నారో అర్థం కావడం



లేదు. వైట్ పేపర్ లాంటి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మీద బురద ఎందుకు జల్లుతున్నారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి. ఆయన అసత్య ఆరోపణలు చేస్తున్నారు. ఆధారాలు ఉంటే చర్చకు రండి అనేవి పాత డైలాగ్స్..ఇంతటితో ఇది క్లోజ్ చేసుకోండి అని మహేశ్వర్‌రెడ్డికి హితవు పలి కా రు. త్వరలో మంత్రివర్గ విస్తరణ మీద అధిష్టానం నిర్ణయం తీసుకుంటుంది. ఆధారాలు ఉంటే మీడియాకు ఇవ్వండి. మంత్రివర్గం, సీఎంలు ఒక క్రికెట్ టీంగా పనిచేస్తున్నారు. సోనియా గాంధీని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవానికి ఆహ్వానించడం మీద విమర్శలు చేస్తున్న వారిపై రేవంత్ రెడ్డి స్పందిస్తారు. కిషన్ రెడ్డితో మా కెప్టెన్ రేవంత్‌రెడ్డి ఆడుకుంటారని తెలిపారు.

## డీజీపీకి దేవినేని ఉమ లేఖ

- పల్నాడులో హింసపై ఆధారాలు
- వైసీపీ మూకలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

**మంగళగిరి, మహానాడు:**
డీజీపీ హరీష్‌కుమార్ గుప్తాకు లేఖ రాసిన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు గురువారం లేఖ రాశారు. మాచర్లలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, అతని అనుచరులు సాగించిన హింసాకాండకు సంబంధించిన ఆధారాలతో సహా ఇస్తున్నాం. మాచర్ల మండలం రాయవరం గ్రామంలోని 51వ పోలింగ్ బూత్‌లో వైసీపీ గూండాలు టీడీపీ ఏజెంట్లను బయటకు లాగి దాడి చేసి రిగ్గింగ్‌కు పాల్పడ్డారు. ఆ సమయంలో పోలీసులు అక్కడే ఉన్నప్పటికీ రిగ్గింగ్‌ను అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. బాధితులను రక్షించడంలో విఫలమైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరారు. వెల్దుర్తి మండలం కొత్తపుల్లారెడ్డిపురం గ్రామంలో టీడీపీ ఏజెంట్ రేఖానాయక్‌ను బూత్ నుంచి బయటకు బలవంతంగా లాక్కొచ్చి కొట్టి తీవ్రంగా గాయపర్చారు. అనంతరం వైసీపీ కార్యకర్తలు బూత్ వద్ద రాళ్ల దాడికి పాల్పడ్డారు.

నరసరావుపేట నియోజకవర్గంలో డీజే శివపై రాడ్లు, కర్రలతో దాడి చేసి చావబాదారు. మాచర్లలో దాడులకు పిన్నెల్లి ముందుగానే రచించుకున్న వ్యూహానికి కొందరు పోలీసులు దన్నుగా నిలిచారు. టీడీపీ కార్యకర్తలు, ఓటర్లపై దాడులకు పాల్పడిన నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న హరీష్ రావు

**జగిత్యాల,మహానాడు:**
జగిత్యాల జిల్లాలోని ప్రఖ్యా త పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఉదయం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అయన ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అర్చకులు స్వామి వారి ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారి వెంట చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, తదితరులు ఉన్నారు.



జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ శుక్రవారం 24, మే 2024


## ఇదిగో పౌరసరఫరా శాఖలో
# అవినీతి..చర్చకు వస్తారా?

- బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సవాల్
- సమాధానం చెప్పే ధ్కైర్యం లేక కేసులు పెడతారా?
- జలసౌధాలో మీ అరాచకాలు బయటపెట్టమంటారా?
- ప్రజాప్రతినిధిగా అడుగుతున్నా.. భయపడేది లేదు

హైదారాబాద్, మహానాడు:
పౌరసరఫరా శాఖలో అవినీతిపై కాంగ్రెస్ నేతలకు బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సవాల్ విసిరారు. రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో గురువా రం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పౌరసరఫరా శాఖలో జరిగి న అవినీతి, అక్రమాలపై మాటాడితే మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సమాధానం చెప్పలేక మొహం చాటేశాడు. ప్రజా సమస్యలపై ప్రతిపక్ష నేతగా ప్రశ్నిస్తే పోలీ సులకు ఫిర్యాదు చేయించి నాపై కేసు పెట్టిస్తారా..ఇదేనా ప్రజాపాలన అని ధ్వజమెత్తారు. జరిగిన అవినీతిపై నేను పూర్తి వాస్తవాలతో చర్చకు సిద్ధంగా ఉన్నాను. చర్చకు వస్తారా అని సవాల్ విసిరారు. కాళేశ్వరంపై రిటైర్డ్ జడ్జితో విచారణ చేయించిన ప్రభుత్వం, సివిల్ సప్లయ్ శాఖలో జరిగిన అక్రమాలపై కూడా విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు.

### సమాధానం చెప్పే ధైర్యం లేదా ఉత్తమ్

మంత్రి ఉత్తమ్‌కు మాట్లాడేందుకు సమాధానం లేక అధికారులతో ప్రకటనలు ఇప్పిస్తున్నాడు. బాధ్యత గల ప్రజాప్రతినిధిగా అవి నీతిని బయటపెట్టాను. నా ఆరోపణలు, సందేహాలు ఎలా తీరుస్తారో చెప్పకుండా కేసులు పెట్టి మొహం చాటేస్తున్నారు. జగ్గారెడ్డికి ఆ శాఖపై ఏం అవగాహన ఉంటుంది. జనవరి 25న టెండర్ల కోసం కమిటీ వేశారు. గైడ్ లైన్స్ కూడా ప్రిపేర్ చేశారు. అదేరోజు గ్లోబల్ టెండర్లకు ప్రకటన ఇచ్చారు. ఒక్క రోజులోనే కమిటీ ఏర్పాటు, మీటింగ్స్, గైడ్‌లైన్స్ రూపకల్పన, అదేరోజు టెండర్లకు ప్రకటన ఎలా సాధ్యం. ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ కోసం మరో గైడ్‌ల్కైన్స్ తయారు చేశారు. టెండర్లలో పాల్గొనేం దుకు పంజాబ్, హర్యానా నుంచి కాంట్రాక్టర్లు ముందుకు వస్తే కొందరు అధికారులు వారిని బెదిరించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగానే ఏప్రిల్ 18న హైదరాబాద్‌లోని జలసౌధలో రైస్ మిల్లర్లతో సమావేశంలో ఒప్పందాలు చేసుకున్నారు.



### మీ అరాచకాలను బయటపెట్టమంటారా?

రూ.216 అదనంగా మిల్లర్ల నుంచి వసూలు చేసింది నిజం కాదా? స్థాయికి మించి అదనపు ధాన్యం మిల్లర్లకు ఇస్తే వారు ఎలా భరిస్తారు. మిల్లర్లు బియ్యం ఇస్తామంటే డబ్బులే ఇవ్వాలని డిమాండ్ చేశారు. మిల్లర్లతో మీరు బెదిరింపులకు పాల్పడిరది నిజం కాదా? అని ప్రశ్నించారు. జలసౌధాలో మీరు చేసిన అరాచ కాలు బయటపెట్టాలా? ప్రజల కోసం ఎన్ని అవాంతరాలు ఎదురైనా భయపడేది లేదు.

### కాంట్రాక్టర్‌పై ఎందుకు చర్యలు తీసుకోలేదు

మే 23 లోపు పూర్తి మెటీరియల్ లిఫ్ట్ చేయాలని టెండర్‌లో కోరారు. పూర్తిధాన్యం లిఫ్ట్ చేయకపోతే బ్లాక్ లిస్టులో పెడతామని చెప్పారు. ధాన్యం కొనుగోలులో రూ.800 కోట్ల అవినీతి జరి గింది. నేటితో కాంట్రాక్టర్‌కు ఇచ్చిన గడువు కూడా ముగిసింది. అయినా కాంట్రాక్టర్‌పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. మే 23తో గడువు ముగిసి, పూర్తి ధాన్యం కొనుగోలు చేయని బిడ్డర్లకు ఎందుకు ఎక్స్‌టెన్షన్ ఇస్తున్నారు. రూ.2259లకు లక్షా 59 వేల మెట్రిక్ టన్నుల బియ్యం అమ్మేశారు. మధ్యాహ్న భోజనం, హాస్ట ళ్లలో విద్యార్థుల కోసం అంటూ మళ్లీ ఎందుకు కొంటున్నారు? క్వింటాకు రూ.5700లకు తిరిగి సన్నబియ్యం ఎందు కు కొన్నారు? 22 లక్షల క్వింటాళ్ల బియ్యం కొనుగోలు చేశారు. 10 శాతం నూక ఉన్న బియ్యం ఓపెన్ మార్కెట్‌లో రూ.38 రూపా యలకే దొరుకుతుంది. ఇంత వ్యత్యాసంతో ఎందుకు అమ్మారు? ఇప్పుడు ఎందుకు మళ్లీ అధిక ధరకు కొంటున్నారు? సివిల్ సప్లయ్ శాఖలో ఇలా జరిగిన ఎన్నో అవినీతి, అక్ర మాల పై మా దగ్గర ఆధారాలు ఉన్నాయి. మంత్రిగారు చర్చకు వస్తే నిరూపించ డానికి సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు.

# పిన్నెల్లిపై ‘సుప్రీం’కు వెళతారా?

- సీఎస్ జవహర్‌రెడ్డి చిత్తశుద్ధికి అగ్నిపరీక్ష
- ఎమ్మెల్యే పిన్నెల్లికి హైకోర్టులూ బెయిల్ ఊర ట
- 5 వరకూ ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశం
- మరి హైకోర్టు తీర్పును సుప్రీంలో సవాల్ చేస్తారా?
- ఏబీకి క్యాట్ అనుకూల తీర్పు ఇచ్చినా హైకోర్టులో అపీల్
- హైకోర్టు తీర్పులపై గతంలో సుప్రీంకోర్టుకు వెళ్లిన జగన్ సర్కార్
- మరి పిన్నెల్లి బెయిల్‌పైనా సుప్రీంకు వెళతారా?
- అందరి చూపూ సీఎస్ వైపే

(మార్తి సుబ్రహ్మణ్యం)

‘మహా మాంచోడ’ని ముఖ్యమంత్రి జగనన్నతో సర్టిఫికెట్ తీసుకున్న మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రపంచం మెచ్చేలా.. ప్రజాస్వామ్యం తలెత్తుకునే చేసిన ఈవీఎం విధ్వంసం కేసు కొత్త మలుపు తిరిగింది. హైదరాబాద్‌కు పారిపోయి దర్జాగా తిరుగుతున్న ‘మంచోడు పిన్నెల్లి’ని, జూన్ 5 వరకూ అరెస్టు చేయవద్దని బెయిల్ మంజూరు చేస్తూ మాననీయ హైకోర్టు చరిత్రాత్మక తీర్పునిచ్చింది.

మరోవైపు పొన్నూరు వైసీపీ అభ్యర్థి, మంత్రి అంబటి రాంబాబు సోదరుడైన అంబటి మురళి కూడా, ఈవీఎం పగల కొట్టడం తప్పుకాదని ‘మంచోడు పిన్నెల్లి’కి మరో సర్టిఫికెట్ ఇచ్చారు. ‘డేటా సేఫ్‌గా ఉంటే పగిలిన ఆ ఈవీఎంకు విలువే లేదు. జవహర్‌రెడ్డి సీఎస్. ఎన్నికలకు ఆయనకూ ఏం సంబంధం? రామకృష్ణారెడ్డి ఏ నేరం చేయలేదు. స్వాతిముత్యం కమలహాసన్ మాదిరిగా కడిగిన ముత్యంలా బయటకు వస్తార”ని సెలవిచ్చారు.

సరే.. అంబటి బ్రదర్స్ సర్టిఫికెట్‌ను పక్కనపెడితే... హైకోర్టు ‘మహా మాంచోడ’యిన పిన్నెల్లికి ఇచ్చిన బెయిల్ రద్దు కోసం, ఇప్పుడు సీఎస్ జవహర్‌రెడ్డి పాత సంప్రదాయం ప్రకారం సుప్రీం కోర్టుకు వెళతారా? లేదా? అన్నదే తెలుగు ప్రజల ధర్మ సందేహం. ఇప్పుడు జరుగుతున్న చర్చ కూడా అదే. ఎందుకంటే.. సీఎం జగనన్నది తన సొంత కడప జిల్లా అయినప్పటికీ.. ఆయన కారణంగానే తాను సీఎస్ అయినప్పటికీ... ముక్కు సూటిగా వెళ్లే అధికారి.. పక్షపాతం ఎరుగని నిజాయితీపరుడు.. ఎవరి ఒత్తిళ్లకూ లొంగని ధీశాలి.. పక్షపాతం అనేది ఆయన డిక్షనరీలోనే ఉందన్న ప్రచారం నడుస్తోంది కాబట్టి, ఇప్పుడు సహజంగానే ఆయన నిష్పాక్షిక నిర్ణయం కోసం, తెలుగు ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

సహజంగా రాష్ట్ర హైకోర్టులో ప్రభుత్వానికి వ్యతిరేకంగా వచ్చిన తీర్పులను.. గత ఐదేళ్ల నుంచి జగనన్న సర్కారు సుప్రీం కోర్టులో సవాలు చేస్తూనే ఉంది. మాజీ సీఎం చంద్రబాబు నాయుడు, రఘురామకృష్ణంరాజు కేసులతోపాటు.. రాజధాని కేసులు, సీఐడీ కేసుల్లో హైకోర్టులో దెబ్బతిన్న ప్రతిసారీ, సుప్రీం కోర్టుకు అపీలుకు వెళుతోంది. దానికోసం కోట్ల రూపాయలు లాయర్లకు ఫీజుల రూపంలో చెల్లిస్తోంది.

ఎక్కడిదాకో ఎందుకు? సీనియర్ ఐపిఎస్, డీజీపీ స్థాయి అధికారి ఏబీ వెంకటేశ్వరరావు తాజా వ్యవహారమే ఒక ఉదాహరణ. ఆయనపై విధించిన సస్పెన్షన్ చెల్లదు. ఏబీని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని క్యాట్ ఆదేశించింది. అంతకుముందు ఒకసారి హైకోర్టు, ఇంకోసారి సుప్రీంకోర్టు కూడా ఏబీకి అనుకూలంగా తీర్పులిచ్చాయి. ఇన్ని కోర్టుల్లో సవాల్ చేసిన జగన్ సర్కారు..ఏబీకి వ్యతిరేకంగా ఒక చిన్న కాగితం ముక్కను కూడా ఆధారంగా చూపలేకపోయింది. అయినా కేసును ఐదేళ్లు సాగదీసింది. కారణం ఆయనకు పోస్టింగ్ ఇవ్వకూడదన్న ఏకైక లక్ష్యమే అని మెడపై తల ఉన్న ఎవరికైనా అర్థమవుతుంది.

లేటెస్టుగా క్యాట్ ఏబీకి పోస్టింగ్ ఇవ్వాలని, జగన్ సర్కారును ఈనెల 8న ఆదేశించింది. అప్పుడు ఎన్నికల కోడ్ నిబంధన అమలులో ఉంది. ఇపుడూ అమలులో ఉంది. అది వేరే విషయం. ఆ సమయంలో సీఎం ఎలాంటి నిర్ణయం తీసుకోకూడదు. సీఎం ప్రభుత్వ కారు కూడా వాడకూడదు. అసలు సీఎస్ సహా, ఉన్నతాధికారులంతా ఎలాంటి ఫైళ్లను సీఎంకు పంపించకూడదు. సీఎస్ ఒక్కరే వాటిపై నిర్ణయాధికారి. ఈసీ అనుమతి మేరకు నిర్ణయాలు తీసుకోవాలి.

కానీ నీతి,నిజాయితీకి-కర్తవ్య దీక్షా పరాయణుడైన సీఎస్ జవహర్‌రెడ్డి.. క్యాట్ ఇచ్చిన తీర్పును హైకోర్టులో సవాల్ చేయా లని నిర్ణయించారు. సీఎం జగనన్న ఆదేశాల మేరకు, సీఎస్ ఆ నిర్ణయం తీసుకున్నారన్నది మీడియా వార్తల కథనం. అదే నిజమైతే కోడ్ అమలులో ఉన్న కాలంలో సీఎం ఎలా ఆదేశి స్తారన్నది మరో ప్రశ్న.

ఆ ప్రకారంగా ఏబీకి వ్యతిరేకంగా జగన్ సర్కారు హైకోర్టు అపీలుకు వెళ్లడం.. మూడున్నర గంటల వాదనల తర్వాత, హైకోర్డు జడ్జి తీర్పును రిజర్వులో పెట్టడం తాజా పరిణామం.

మరి అంతే శ్రద్ధతో.. అంతే చిత్తశుద్ధితో.. అదే కర్తవ్యదీక్షతో సీఎస్ జవహర్‌రెడ్డి..సీఈసీ చెప్పినట్లు, ఈవీఎం పగులకొట్టి సిగ్గుమాలిన పనిచేసిన మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లికి.. బెయిల్ ఇచ్చిన హైకోర్టు తీర్పును, నిజాయితీగల అధికారిగా సుప్రీంకోర్టులో సవాల్ చేస్తారా? లేక ఎటూ జగనన్నే ‘మహా మాంచోడ’ని క్లీన్ సర్టిఫికెట్ ఇచ్చినందున, ‘కరుడుగట్టిన ప్రజాస్వామ్యవాది’ పిన్నెల్లి బెయిల్‌ను సవాల్ చేయకుండా మౌనంగా ఉంటారా? చూడాలి!

# నో రీపోలింగ్

- ఈవీఎం ధ్వంసం చేసినా డేటా భద్రం
- పిన్నెల్లిపై సివియర్ సెక్షన్లు
- సీఈఓ మీనా





విజయవాడ,మహానాడు:
ఎన్నికల రోజు మాచర్లలో ఈవీఎం ధ్వంసం కావడంతో అక్కడ రీపోలింగ్ నిర్వహిస్తున్నట్లు జరుగుతున్న ప్రచారానికి సీఈఓ మీనా చెక్ పెట్టారు. ఈవీఎం ధ్వంసం చేసినా డేటా భద్రంగా ఉందని అన్నారు. మాచర్లలో రీపోలింగ్ నిర్వహించే అవసరం లేదని స్పష్టం చేశారు.

ఎన్నికల అధికారి మీనా మాట్లాడుతూ.. “9 పోలింగ్ స్టేషన్లు లో ఈవీఎంలు ధ్వంసం చేశారు. మాచర్లలో ఏడు చోట్ల జరిగాయి. అల్లర్లు జరిగే అవకాశం ఉండటంతో మాచర్లలో వెబ్ కాస్టింగ్ క్షుడా జరిగింది. బెల్ ఇంజనీర్ పరిశీలించి ఈవీఎంలలో డేటా సేఫ్ గా వుందని నిర్ధారించాక పోలింగ్ కంటిన్యూ అయింది. వెబ్ కాస్టింగ్ ద్వారా పోలీసులు విచారణ ప్రారంభించారు. సిట్ వచ్చాక నివేదికలు ఇచ్చారు. 20 వ తేదిన కోర్టులో పిన్నెల్లి రామకృష్ణ నీ A1గా చేరుస్తూ మెమో వేశారు. పోలీస్ ఆఫీసర్ల బదిలీల కారణంగా పిన్నెల్లి పేరు FIR లో చేర్చడం ఆలస్యం అయ్యింది. 10 సెక్షన్ల కింద మెమో ఫైల్ అయింది. ఏడేళ్ల వరకు శిక్షపడే సెక్షన్ లు కూడా పిన్నెల్లిపై పెట్టారు. పిన్నెల్లి అరెస్ట్ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. వెంటనే అరెస్ట్ చెయ్యాలని ఈసీ ఆదేశాలు ఇచ్చింది. సివియర్ సెక్షన్లు పిన్నెల్లి పై పెట్టడం జరిగింది. ఈ ఘటన జరిగిన వెంటనే విచారణ ప్రారంభం అయింది. ఈసీ వెబ్ కెమెరాల ద్వారా డైరెక్ట్ ఎవిడెన్స్ సేకరించాము.

నిందితుడు గెలిచినా కోర్టు శిక్ష విధించేంత వరకు పదవిలో వుంటాడు. ఎలక్షన్ ప్రాసస్ జరుగుతుంది. కోర్టు తీర్పు ఇవ్వాల్సి ఉంటుంది. రిపోల్ కు ఆస్కారం లేదు. EVMలలో డేటా సేఫ్‌గా ఉంది. అల్లర్లు జరగ టానికి అవకాశం ఉన్న ప్రాంతాలను ఇప్పటికే గుర్తించాం. భారీ భద్రత నడుమ కౌంటింగ్ జరుగుతుంది. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా కేసులు పెడుతున్నాం. ఎవరిని వదిలే ప్రసక్తి లేదు పోలీ సులు సీరియస్‌గా పనిచేస్తున్నారు.” అని పేర్కొన్నారు.

# చలో మాచర్లను ఎలా అడ్డుకుంటారు?

### పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి



నరసరావుపేట, మహానాడు:
మాచర్లలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, అతని వర్గీయుల దాడిలో గాయపడి టీడీపీ కార్యకర్తలను పరామర్శించేందుకు తమ నాయకులు తలపెట్టిన చలో మాచర్ల కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడం సరికాదని జిల్లా పార్టీ అధ్యక్షుడు కొమ్మా లపాటి శ్రీధర్ అన్నారు. నరసరావుపేట పార్టీ కార్యాలయంలో గురువారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీసుల ఆంక్షలు తొలగించగానే మాచర్ల నియోజక వర్గంలో పర్యటిస్తామని తెలిపారు.

## భారీ లాఠీ చార్జి.. అల్లరి మూకలపై
# పోలీసుల కాల్పులు

- రబ్బర్ బుల్లెట్లతో ఫైరింగ్
- కాల్పుల్లో పలువురికి గాయాలు
- హలిపోయిన బందరు జనం
- బందరులో భలే మాక్ డ్రిల్
- సినిమాను తలదన్నే యాక్షన్ సీన్స్
- అంతా ఉత్తుత్తి ఫైటింగ్ అని తెలుసుకుని ఊరట

(మచిలీపట్నం)

కృష్ణా జిల్లా మచిలీపట్నంలో అల్లరి మూకలపై పోలీసుల కాల్పులు...

సినిమాను తలదన్నే యాక్షన్ సీన్స్....అసలు ఏమి జరిగింది అంటే...?

మచిలీపట్నంలో అల్లరి మూకలపై పోలీసులు కాల్పులు జరిపారు. వాటర్ క్యానన్‌లతో చెదరగొట్టారు. పోలీసుల కాల్పుల్లో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో కోనేరు సెంటర్ రణరంగంగా మారింది.

ఒక్కసారిగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తమకు న్యాయం చేయాలంటూ కొంతమంది ఆందోళన కారులు కోనేరుసెంటర్లో ఆందోళనకు దిగడంతో పోలీ సులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు తొలుత లాఠీచార్జి చేశారు. వార్నింగ్‌గా గాలిలో కికాల్పులు కాల్చారు ఆ తరువాత టియర్ గ్యాస్‌ను ప్రయోగించారు.

ఆపై వాటర్ క్యానన్‌లతో మూకలను చెదరగొట్టారు. అయినప్పటికీ పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో తొలుత గాల్లోకి, అనంతరం అల్లరి మూకలపై కాల్పులు జరిగిపారు. ఈ కాల్పుల్లో పలువురికి గాయాలయ్యాయి. ఉరుము లేని పిడుగులాగా బందరులో ఒక్కసారిగా ఈ అలజడి రేగడానికి కారణమేంటంటే.. కౌంటింగ్ రోజున ఎవరైనా అల్లరి మూక లకు అల్లర్లకు పాల్పడితే పోలీసులు తీసుకునే యాక్షన్ ఎలా ఉంటుందో మాక్ డ్రిల్ చేశారట. అప్పటిదాకా ఏం జరుగు తుందో తెలియక ఆందోళన పడిన ప్రజానీకం ఇది మాక్ డ్రిల్ అని తెలియడంతో ఒక్కసారిగా ఊపిరిపీల్చు కున్నారు.

సినీ ఫక్కీలో సాగిన యాక్షన్ ఎపిసోడ్‌లో పోలీసులు అల్లరిమూకలు తమ పాత్రలో సహజంగా నటించడంతో ఇదంతా నిజంగా జరుగుతుందని భావించిన జనం ఆ తరువాత ఔరా అనుకున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో విజయావకాశాలపై ప్రధాన రాజకీయ పార్టీలు ఎవరికి వారు గెలుపుపై ధీమాతో ఉన్నారు.

ఈ పరిస్థితుల్లో కౌంటింగ్ రోజున ఓడిపోయిన రాజకీయ పార్టీకి చెందిన నేతలు, కార్యకర్తలు అల్లర్లకు పాల్పడితే వారిని ఎదుర్కోవడానికి, కఠిన చర్యలు తీసుకోవ డానికి పోలీసులు సిద్ధంగా ఉన్నారని తెలియచెప్పడానికి ఒం బందరులో పోలీసులు క్రౌడ్ కంట్రోల్ మాక్ డ్రిల్ నిర్వహించారు.

రబ్బర్ బుల్లెట్లతో ఫైరింగ్ చేశారు. ఈ ఫైరింగ్‌లో పలువురు ఆందోళనకారులకు గాయాలయ్యాయి. కొంతమంది రోడ్డుపై పడిపోయారు. గాయాలపాలైన వారిని వెంటనే పోలీసులు అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. అనంతరం గొడవ సద్దుమణిగింది. 20 నిమిషాలపాటు రణరంగాన్ని తలపించిన ఈ తతంగాన్ని చూసి అందరూ షాక్ అయ్యారు.

కౌంటిగ్ రోజున ఆందోళనకారులను కట్టడి చేసేందుకు పోలీసులు తీసుకునే యాక్షన్‌లో భాగంగా మాక్ డ్రిల్ నిర్వహించినట్టు కృష్ణాజిల్లా ఎస్పి అద్నాన్ నయీం అస్మి. తెలిపారు కౌంటింగ్ సమయంలో, ఆ తరువాత ఎవరైనా అల్లరి మూకలు ఆందోళనలకు దిగితే పోలీసులు వెంటనే కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు.

# ఇక నుండి ప్రతి బడి- అమ్మ ఒడి

(మొదటిపేజీ తరువాయి..)

చేపట్టనున్నారు. సంబంధిత కార్యాచరణను ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే ప్రారంభించాలని సీఎం ఆదేశించారు.

పాఠశాలల్లో అవసరమయ్యే తక్షణ పనులను గుర్తించి జూన్ 10 లోగా పూర్తి చేయాలని ఆయన ఉన్నతాధికారులకు సూచించారు. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం రూ.25 వేలలోపు ఖర్చయ్యే పనులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలే చేపడతాయి.

అంతకు మించి, రూ.లక్ష వరకు ఖర్చయ్యే పనులకు ఎంపీడీవో, రూ. లక్ష దాటిన పనులకు జిల్లా కలెక్టర్ల అనుమతిలో చేపట్టాల్సి ఉంటుంది. పాఠశాలల్లో కిటికీలు, తలుపులు, ఎలక్ట్రిక్ స్విచ్ బోర్డులు, ఫ్యాన్లు, మరుగుదొడ్ల తాత్కాలిక మరమ్మతులను ఆయా కమిటీలు చేపట్టను న్నాయి. ఇందుకవసరమైన దాదాపు రూ.600 కోట్లను ప్రభుత్వం ఇప్పటికే విడుదల చేసింది. సంఘాల మహిళలపై భారం పడకుండా ఆదర్శ కమిటీలు చేపట్టే పనులకు రూ.25 వేలు అడ్వాన్సుగా ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

వీటితోపాటు పాఠశాల విద్యార్థులకు అవసరమైన యూనిఫారాలను కుట్టే పనులను కూడా సర్కారు స్వయం సహాయక సంఘా లకే అప్పగించింది. దీంతో వాటిల్లోని మహిళలకు స్థానికంగా ఉపాధి దొరు కతుందనీ, అంత మేరకు ఆదాయం సమకూరు తుందని ప్రభుత్వం భావిస్తోంది.

ఈసారి బడిబాట కార్యక్ర మాన్ని కూడా తల్లుల కమిటీ



ఆధ్వర్యంలోనే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెరుగుతుందనీ, తల్లుల పర్యవేక్షణ పెంచటం ద్వారా బడిలో చేరే ఆడ పిల్లల సంఖ్య కూడా పెరుగు తుందని భావిస్తోంది.


తద్వారా ప్రయివేటు బడు లపై మోజును తగ్గించట మేగాక నాణ్యమైన విద్యనందించే ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించటంలో స్వయం సహాయక సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయని అంచనా వేస్తోంది...

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 24, మే 2024




# "కల్కి 2898 ఎడి" నుండి బుజ్జి, ది స్వాంకీ వెహికల్ రోబోట్ లాంచ్

రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన ప్రతిష్టాత్మక గ్లోబల్ ప్రాజెక్ట్ కల్కి 2898 ఎడి నిర్మాతలు కస్టమ్-మేడ్ వాహనాన్ని విడుదల చేయడానికి హైదరాబాద్ లో ఒక వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు మరియు బుజ్జిని ప్రపంచానికి పరిచయం చేయడానికి దాదాపు 1 నిమిషం నిడివి గల టీజర్ ను కూడా విడుదల చేశారు. హైదరాబాద్ లోని రామోజీ ఫిల్మ్‌సిటీలో జరిగిన ఈ వేడుకకు పెద్ద ఎత్తున జనాలు హాజరయ్యారు. రెగ్యులర్ ఫిల్మ్ ఈవెంట్ ల మాదిరిగా కాకుండా, ఈ ఈవెంట్ లో బైకర్లు కొన్ని అద్భుతమైన విన్యాసాలు చేశారు. అమెరికాస్ గాట్ టాలెంట్ సీజన్ 2ను గెలుచుకున్న ముంబైకి చెందిన వి.అన్‌బీటబుల్ జట్టు వేదికపై ప్రభాస్ మెడ్లీపై ప్రదర్శన ఇచ్చింది, ఇది ప్రధాన హైలైట్ లలో ఒకటి. కస్టమ్ మేడ్ వెహికల్ బుజ్జి బిల్డింగ్ వెనుక ఉన్న టీమ్ ని నాగ్ అశ్విన్ పరిచయం చేశాడు. "బుజ్జి పేరు చిన్నగా అనిపించినా అది మాకు చాలా ప్రత్యేకమైనది. కల్కి 2898 ఎడి తీయడం చాలా కష్టమైన చిత్రం. నేను ఇంజనీరింగ్ చేయలేదు. నేను సహాయం కోసం ఆనంద్ మహీంద్రాకు ట్వీట్ చేసాను. అతను తన బృందాన్ని యాక్టివేట్ చేశాడు. వారు మమ్మల్ని కోయంబత్తూర్ లోని జయం మోటార్స్ కు తీసుకువెళ్లారు. ఇది చాలా ప్రయోగాత్మక రేసింగ్ కార్-బిల్డింగ్ కంపెనీ. ఇలాంటి ఫీచర్లతో కూడిన కారును తయారు చేసేందుకు భారీ పరిశోధన అవసరం. ఇది మేము ఇక్కడ తీసివేసిన విషయం. కారు భారీగా ఉంది. మేము దానిని కల్కి మరియు భైరవ కోసం అంచెలంచెలుగా అనుకూలీకరించాము మరియు నిర్మించాము. మహీంద్రా టీమ్ మొత్తానికి, జయం మోటార్స్ టీమ్ మరియు కల్కి టీమ్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ప్రభాస్ మాట్లాడుతూ "నా దర్శకుడు నాగ్ అశ్విన్ నన్ను 3 సంవత్సరాలు టార్చర్ పెట్టాడు.



ఈ కార్యక్రమానికి క్యాజువల్ గా రావాలనుకున్నాను. కానీ నాగ్ అశ్విన్ నన్ను ఈ విన్యాసాలు చేసేలా చేశాడు. క్యూరియాసిటీని పెంచడానికి 'ఎవరో స్పెషల్' అనే ట్వీట్ ను పోస్ట్ చేయాలనేది నా దర్శకుడి ఆలోచన. ఇది పబ్లిసిటీలో భాగమైంది. బుజ్జి చాలా ప్రత్యేకం. మీరు నన్ను ఎన్నుకోమని అడిగితే, నేను దాని మెదడు కంటే ,బుజ్జి శరీరాన్ని ఎంచుకుంటాను. మీ అందరిలాగే నేను కూడా సినిమా చూడాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. బుజ్జి టీజర్ మీకు నచ్చిందని ఆశిస్తున్నాను.


# వీవ్ ఆఫ్ కల్చర్‌కు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు




14వ దాదా సాహెబ్ ఫాల్కే ఫిలిం ఫెస్టివల్ వేడుకలో ఎదుగుతున్న ఫిలిం మేకర్స్ మేధా శక్తికి వేదికగా మారింది. వీవ్ ఆఫ్ కల్చర్ షార్ట్ ఫిలిం ఉత్తమ స్టూడెంట్ షార్ట్ ఫిలింగా అవార్డు గెలుచుకుంది. దాదాసాహెబ్ ఫాల్కే ఫిలిం ఫెస్టివల్ వేడుక ఇండియాలోనే అత్యంత గుర్తింపు పొందిన సినిమా వేడుక. వీవ్ ఆఫ్ కల్చర్ చిత్రాన్ని సంతోష్ రామ్ మావూరి దర్శకత్వంలో తెరకెక్కింది. ఆయన నెల్లూరుకు చెందిన వ్యక్తి. లాస్ ఏంజిల్స్‌లో సంతోష్ ఫిలిం మేకింగ్‌లో మాస్టర్స్ చేశారు. ఈ చిత్రంలో చేనేత కార్మికుల వస్త్రాలని, వారి ప్రతిభని క్షుణ్ణంగా చూపించారు. స్పష్టమైన కథాంశం మరియు అద్భుతమైన సినిమాటోగ్రఫీ ద్వారా ఈ చిత్రంలో చేనేత కార్మికుల సంప్రదాయాలని కూడా చూపించారు. ఈ చిత్ర కథాంశం విషయానికి వస్తే... చేనేత వస్త్రాల తయారీలో ఒక కుటుంభం పేరు ప్రఖ్యాతలు సంపాదిస్తుంది. కుటుంభ పెద్ద ఆకస్మికంగా మరనించడం, చేనేత చీరలకు ప్రోత్సహం లభించకపోవడంతో ఆయన భార్య కుటుంభ పోషణ కోసం హ్యాండ్ లూమ్ ఫ్యాక్టరీలో అతితక్కువ వేతనానికి పని చేరుతుంది. ఇంజనీరింగ్ చదువుకుంటున్న తన కుమారుడు విజయ్ ను ఉన్నత చదువుల కోసం అమెరికా పంపాలి అనుకుంటుంది, అందుకు కావాల్సిన డబ్బు కోసం తన ఇంటిని తాకట్టు పెట్టుకొని నగదు ఇవ్వమని ఫ్యాక్టరీ ఓనర్ ను కోరుతుంది., తరువాత ఏం జరిగింది అనేది చాలా ఆసక్తికరంగా ఉంటుందని దర్శక నిర్మాతలు తెలిపారు.

# మే 29న పుష్ప -2 రెండో లిరికల్ సాంగ్

ఇటీవలే పుష్ప పుష్ప పుష్ప రాజ్ అంటూ తొలి లిరికల్ సాంగ్‌తో ప్రపంచవ్యాప్త శ్రోతలను అలరించి.. యూట్యూబ్ వ్యూస్‌లో ఆల్ టైమ్ రికార్డులు నెలకొల్పిన పుష్ప-2 ది రూల్‌లోని పుష్పరాజ్ టైటిల్ సాంగ్ ఇంకా అంతటా మారుమోగుతూనే వుంది.. ఇప్పుడు తాజాగా మరో లిరికల్ అప్‌డేట్‌ను ఇచ్చారు పుష్ప-2 మేకర్స్.. ఈ సారి చిత్రంలోని హీరోయిన్ శ్రీవల్లి వంతు వచ్చింది. పుష్పరాజ్ జోడి అయిన శ్రీవల్లి పుష్పరాజ్‌తో కలిసి పాడుకున్న మెలోడి సాంగ్‌ను కపుల్ సాంగ్‌గా నెల 29న ఉదయం 11:07 నిమిషాలకు విడుదల చేయనున్నారు. దీనికి సంబంధించిన ప్రోమోను నేడు విడుదల చేశారు మేకర్స్. ప్రోమోలో కేశవ వాయిస్‌తో సెకండ్ సాంగ్ గురించి రష్మికను అడుగుతాడు .మేకప్ వేసుకునేందుకు సిద్దంగా వున్న శ్రీవల్లి సూసేకి అగ్గిరవ్వ మాదిరి వుంటాడే నా సామీలివుంటాడే నా సామి అంటూ ఆమె పాడుతూ ఐకానిక్ స్టెప్పుతో అలరించింది. ఈ ప్రోమో చూసి సాంగ్ అదిరిపోయే మెలోడిలా వుండబోతుందని అందరూ అంచనా వేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఎదురుచూస్తున్న చిత్రం పుష్ప-2 ది రూల్. పుష్ప ది రైజ్‌తో ప్రపంచ సినీ ప్రేమికులను అమితంగా ఆకట్టుకోవడమే ఇందుకు కారణం. ఈ చిత్రంలో ఐకాన్‌స్టార్ నటనకు, బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వ ప్రతిభకు అందరూ ఫిదా అయిపోయిన సంగతి తెలిసిందే. ఈ ఇద్దరి సన్సేషనల్ కలయికలో రాబోతున్న పుష్ప-2 ది రూల్‌పై ప్రపంచవ్యాప్తంగా ఆకాశమే హద్దుగా అంచనాలు వున్నాయి. ఈ సంవత్సరం ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్ గా విడుదల చేయనున్నట్టు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇక పుష్ప ది రైజ్ చిత్రంలో తన నటనతో మొట్ట మెదటిసారిగా తెలుగు కథానాయకుడు జాతీయ ఉత్తమ నటుడిగా అవార్డు



తీసుకోవడం, మెట్ట మెదటిసారిగా దక్షిణ భారతదేశ నటుడు దుబాయ్‌లో మ్యాడమ్ టుసార్ట్‌లో స్టాట్యూ కలగటమే కాకుండా మెదటి తెలుగు నటుడుగా గ్యాలరీని ఏర్పాటు చేయటం తెలుగు వారందరికి గర్వకారణం.

# 'లవ్ మీ' ఓ డిఫరెంట్ మూవీ - నిర్మాత దిల్ రాజు




ఆశిష్, వైష్ణవి చైతన్య హీరో హీరోయిన్లుగా శిరీష్ సమర్పణలో దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్ మీద హర్షిత్ రెడ్డి, హన్షిత, నాగ మల్లిడి నిర్మించిన చిత్రం 'లవ్ మీ'. ఈ చిత్రానికి అరుణ్ భీమవరపు దర్శకత్వాన్ని వహించారు. 'ఇఫ్ యు డేర్' అనేది ఉప శీర్షిక. . ఈ హారర్ థ్రిల్లర్‌ను ప్రపంచ వ్యాప్తంగా మే 25న గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం ప్రీ రిలీజ్ ఈవెంట్ జరిగింది. ఈ కార్యక్రమంలో...ఏస్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ మాట్లాడుతూ "ఆశిష్ హండ్రెడ్ పర్సెంట్ ప్రామిసింగ్ పర్సనాలిటీ. ఇలాంటి యంగ్ హీరో ఈ బ్యానర్‌లో వర్క్ చేస్తే మంచి ఫలితం రావటం తథ్యం. ఇది తనకు బిగినింగ్ మాత్రమే. డైరెక్టర్ అరుణ్‌ని కలిశాను. కొత్త వాళ్లతో సినిమా చేసే ధైర్యం దిల్ రాజు అండ్ కో మాత్రమే సాధ్యం. యంగ్ టీమ్‌కి కీరవాణిగారు, పి.సి.శ్రీరామ్ వంటి స్టార్ టెక్నీషియన్స్‌తో పని చేసే అవకాశం రావటం వారికి దక్కిన అదృష్టం.బేబీలో ఓ ఊపు ఊపేసిన వైష్ణవి చైతన్య లవ్‌మీలో చక్కగా నటించిందని ట్రైలర్ చూస్తుంటే అర్థమైంది. ఆల్ ది బెస్ట్ టు లవ్ మీ టీమ్" అన్నారు. డైరెక్టర్ రవికిరణ్ కోలా మాట్లాడుతూ "లవ్ మీ' అనౌన్స్‌మెంట్ రోజు నుంచే అందరిలో ఆసక్తి నెలకొంది. కీరవాణి, పి.సి.శ్రీరామ్ వంటి లెజెండ్స్ తోపాటు దిల్ రాజుగారి వంటి బలం కొత్త దర్శకుడైన అరుణ్ వెనుక నిలబడింది.

# 'రాజు యాదవ్' ఫన్ అండ్ ఎమోషనల్ రైడ్

## - హీరో గెటప్ శ్రీను

బుల్లి తెర కమల్ హాసన్‌గా పాపులరైన జబర్దస్త్ ఫేమ్ గెటప్ శ్రీను హెల్సమ్ ఎంటర్ టైనర్ 'రాజు యాదవ్' తో హీరోగా ఆరంగేట్రం చేస్తున్నారు. ఈ చిత్రం ద్వారా కృష్ణమాచారి దర్శకునిగా పరిచయం అవుతున్నారు. సాయి వరుణవి క్రియేషన్స్, చరిష్మా డ్రీమ్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లపై కె. ప్రశాంత్ రెడ్డి, రాజేష్ కల్లెపల్లి సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్, ట్రైలర్, పాటలకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత బన్నీ వాస్ ఏపీ, తెలంగాణలో గ్రాండ్ గా విడుదల చేయబోతున్నారు. మే 24న రాజు యాదవ్ ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో హీరో గెటప్ శ్రీను విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు. హీరోగా చేయాలని ప్లాన్ చేసుకోలేదు. ఇప్పటివరకూ నటనకు ఎక్కువ స్కోప్ వున్న పాత్రలని చేయడానికి ప్రయత్నించాను. క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా, కమెడియన్ గానే స్థిరపడాలని అనుకున్నాను. రాజు యాదవ్ కథ విన్నాక ఫుల్ లెంత్ పెర్ఫార్మెన్స్ చేసే అవకాశం కలుగుతుందనిపించింది. అందుకే ఈ సినిమా చేశాను. నా వరకూ ఇది నేను చేస్తున్న ఫుల్ లెంత్ క్యారెక్టర్ గానే భావిస్తాను. చాలా కష్టంతో కూడుకున్న పాత్రిది. ఈ పాత్ర చేస్తున్నప్పుడు ఒకానొక దశలో ఆర్టిస్ట్ గా ఫెయిల్ అయిపోయానేమో అనుకునే సందర్భాలు కూడా వున్నాయి. ఒక సీన్ చేస్తునపుడు చాలా కష్టంగా సవాల్ గా అనిపించింది. అయితే దర్శకుడు చాలా స్పూర్తిని ఇచ్చి ఈ పాత్ర చేయించారు. ముందు నా పాత్ర గురించి చెప్పారు. భలే అనిపించింది. తర్వాత కథ పూర్తిగా చదివాను. చాలా నచ్చింది. చాలా రియలిస్టిక్ గా వుండే సినిమా ఇది. విజువల్స్, సన్నివేశాలు, డైలాగ్స్ ఇవన్నీ సహజత్వంతో నిండివుంటాయి. ప్రస్తుతం ఆడియన్స్ కంటెంట్ వున్న రియలిస్టిక్ సినిమాలని అదరిస్తున్నారు. ఈ సినిమా కూడా తప్పకుండా ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకం వుంది. రాజు యాదవ్ ఫన్ అండ్ ఎమోషన్ రైడ్. తల్లితండ్రులు తమ కొడుకు నుంచి ఏం కోరుకుంటున్నారు ? అలాగే కొడుకు కోణంలో తల్లితండ్రులు ఎలా వుండాలి? తల్లితండ్రుల కలని సాకారం చేయడానికి ఎన్ని అడ్డంకులు వచ్చినా వెనకడుగు వేయకూడదనే అంశం ఈ కథకు మూలం. కృష్ణమాచారి గారు నీది నాది ఒకే కథ, విరాట పర్వం, అలాగే ఒక స్పానిస్ సినిమాకి సహాయ



దర్శకుడిగా పని చేశారు. ఆయన కథ చెప్పే విధానం చాలా నచ్చింది. చాలా సహజత్వంతో సినిమాని తీశారు. ఫన్‌తో పాటు ఎమోషన్ ని చాలా అద్భుతంగా చూపించారు.

# "యక్షిణి"లో జ్వాలగా...

ఆర్కా మీడియా వర్క్స్, డిస్నీ ప్లస్ హాట్ స్టార్ కాంబినేషన్ లో వస్తున్న మరో ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ "యక్షిణి". ఈ వెబ్ సిరీస్ ను శోభు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేని నిర్మిస్తున్నారు. వేదిక, మంచు లక్ష్మి, రాహుల్ విజయ్, అజయ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. దర్శకుడు తేజ మార్ని "యక్షిణి" సిరీస్ ను రూపొందిస్తున్నారు.

మిస్టీరియస్ జ్వాల అంటూ స్పెషల్ పోస్టర్ ద్వారా "యక్షిణి" వెబ్ సిరీస్ నుంచి మంచు లక్ష్మి నటించిన జ్వాల క్యారెక్టర్ ను ఇంట్రడ్యూస్ చేశారు. ఫాంటసీ, రొమాన్స్, కామెడీ అంశాలతో రూపొందిన "యక్షిణి" ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించనుంది. డైరెక్టర్ తేజ మార్ని విజన్ కు తగినట్లు భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో ఆర్కా మీడియా వర్క్స్ ఈ సిరీస్ ను నిర్మించింది. జూన్ లో తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీలో "యక్షిణి" వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కు రాబోతోంది.



జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 24, మే 2024



# సినిమాను చాకి 'రేవ్' పెడుతున్న పార్టీలు!

(మొదటిపేజీ తరువాయి..)

వారిలో పోలీసులు కొందరి అరెస్టును మాత్రమే చూపించడం, మిగిలిన వారిని వదిలేయటం 'మామూలే'. కేసీఆర్ హయాంలో రాడిసన్‌లో డ్రగ్స్‌తో సహా దొరికిన కేసును నీరుగార్చడంలో, అప్పటి పాలకులు విజయం సాధించారు. పెద్ద హీరో, హీరోయిన్లను విచారణకు పిలిచి హడావిడి చేసిన పోలీసులు, మళ్లీ ఆ కేసు జోలికి ఎందుకు వెళ్లడం లేదన్న ప్రశ్నకు జవాబు సులభం! దానిపై అప్పట్లో సంచలన ఆరోపణలు చేసిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు తెలంగాణ సీఎం. అయినా ఆ కేసులో కదలిక లేదు. ఆ కేసు కూడా గుప్పెడు మత్తుబిళ్లలు వేసుకున్నంత సుఖనిద్ర పోవడమే ఆశ్చర్యం.

అసలు హైదరాబాద్‌లో ప్రతిసారీ కెన్యా, ఉగాండా , నైజీరియన్లు డ్రగ్స్‌లో ఎందుకు అరెస్టవుతున్నారు? వారి నుంచి డెలివరీ తీసుకున్న వారిని ఎందుకు అరెస్టు చేయడం లేదు? ఇప్పటిదాక ఒక్క సినీ ప్రముఖుడినైనా డ్రగ్స్ కేసులో అరెస్టు చేసి జైలుకు పంపించారా? అగ్ర హీరోల తనయులలో చాలామంది డ్రగ్స్ వాడుతున్నారని తెలిసినా, ఖాకీలు వారిని ఎందుకు పట్టుకోవడం లేదు? అసలు డ్రగ్స్ దొరికే పబ్బులు ఏమిటి? రేవ్‌పార్టీలు జరిగే ఫాంహౌసులు ఏమిటన్నది పోలీసులకు తెలియదా?.. ఇవీ పౌరసమాజం పోలీసులపై సంధిస్తున్న ప్రశ్నలు.

### ఉడ్తా 'టాలీవుడ్'

ఇటీవలె టాలీవుడ్‌లో డ్రగ్స్ కలకలం రేపుతున్న విషయం తెలిసిందే. రీసెంట్‌గా జరిగిన బెంగళూరు రేవ్ పార్టీలో పాల్గొన్నవారిలో టాలీవుడ్ కి చెందినవారు అనేకమంది ఉన్నట్లు సమాచారం. టాలీవుడ్ క్యారెక్టర్ ఆర్టిస్ట్ హేమ పేరు, ఫోటోలను పోలీసులు విడుదల చేశారు. అయితే తాను ఆ రేవ్ పార్టీకి వెళ్లలేదని ..హైదరాబాద్ లోనే ఉన్నానంటూ బుకాయించి మరీ వీడియో రిలీజ్ చేసింది మహానటి హేమ.

ఆరోజు బర్త్ డే పార్టీ పేరుతో ఏర్పాటు చేసిన రేవ్ పార్టీలో పాల్గొన్న వారందరికి డ్రగ్స్ టెస్ట్ చేశారు పోలీసులు. ఇందులో భాగంగానే డ్రగ్స్ టెస్ట్‌లో తెలుగు సినీ నటి హేమకు పాజిటివ్ వచ్చినట్లుగా అధికారులు బయటపెట్టారు. ఇప్పుడు ఈవార్త ఇండస్ట్రీలో దుమారం రేపుతోంది. యాక్టర్ హేమ రక్త నమూనాల్లో డ్రగ్స్ ఉన్నట్టు గుర్తించారు బెంగుళూరు పోలీసులు. మొత్తం 150 మంది రక్తనమూనాలను సేకరించిన పోలీసులు, డ్రగ్స్ టెస్ట్‌లో 84 మందికి పైగా వ్యక్తులకు పాజిటీవ్ నిర్ధారణమైంది. అయితే ఆరోజు పార్టీకి వెళ్లిన వారిలో 57 మంది పురుషులు, 27 మంది మహిళలు ఉన్నారు. డ్రగ్ టెస్ట్‌లో పాజిటివ్ వచ్చిన వాళ్లలో మిగతా ప్రముఖుల పేర్లు బయటకు రావాల్సి ఉంది.

గుర్తుందా .. ప్రపంచం మొత్తంగా ఉన్న డ్రగ్స్ సమస్యను అభిషేక్ చౌబే తెరకెక్కించిన విధానం చరిత్రను షేక్ చేసింది. నటీనటులతోనూ, టెక్నీషియన్ల తోనూ దర్శకుడు నిరంతరం ప్రతీసీన్ నీ ఒక యుద్ధం లా అనుకుని పని చేసి.. సాహసం చేసాడు అభిషేక్ చౌబే. పాక్ తరహా ముస్లిం దేశాలనుంచి వచ్చే డ్రగ్స్ మాఫియా మొదటి టార్గెట్ అయిన పంజాబ్ లోని చీకటి కోణాల మీద సెర్చ్ లైట్ వేసాడు.

అనుకున్నట్టే సినిమా చుట్టూ ఎన్నో వివాదాలు... చిట్ట చివరికి థియేటర్ లోకి వచ్చింది "ఉడ్తా పంజాబ్". "ఉడ్తా పంజాబ్" నిజానికి ఒకరికీ ఒకరికీ ఏ సంబందమూ లేదు. ఎవరికి వారుగా ఉన్న వీళ్ళ జీవితాలలో చోటు చేసుకున్న సంఘటనలే ఈ సినిమా. పంజాబ్ యూత్ యూత్ ఐకాన్ గా పేరుతెచ్చుకున్న పాప్ సింగర్ టామీ(షాహిద్ కపూర్) డ్రగ్స్ కి బానిస అయిపోతాడు. చివరికి ఆ మత్తులో ఉంటే తప్ప పాట పాడ లేని స్థికి చేరుకుంటాడు.

ఒకప్పుడు హాకీ ప్లేయర్ అయిన పింకీ (ఆలియా భట్), అనుకోని పరిస్థితుల్లో బీహార్ నుంచి పంజాబ్ కు కూలీగా వలసవెళ్లి మాదకద్రవ్యాల వలలో పడిపోతుంది. డ్రగ్స్ మాఫియా నుంచి లంచాలు తీసుకునే పోలీస్ ఆఫీసర్ సర్తాజ్ (దిల్జిత్).. చివరికి ఆ డ్రగ్స్ వల్లే తన సోదరుణ్ణి కోల్పోతాడు. డాక్టర్ ప్రీత్ (కరీనా కపూర్) డ్రగ్స్ బారినపడి సర్వం కోల్పోయి రిహ్యాబిలిటేషన్ సెంటర్ లో చేరిన వారికి సపర్యలు చేస్తూ, మాదకద్రవ్యాల సరఫరాపై తనదైన శైలిలో పోరాడుతుంది. వీరి జీవితాల్లోని ప్రతి అంకం డ్రగ్స్ తో ముడిపడి ఉన్నదే.

డ్రగ్స్ మత్తులో చిక్కుకున్న టామీ సింగ్, అదే మాదకద్రవ్యాల కారణం గా చిక్కుల్లో పడ్డ పింకీ తమ ని తాము ఉన్న పరిస్తితుల్లోంచి బయట పడేసుకుంటారా? సర్తాజ్ లాంటి అవినీతి పోలీస్ ఆఫీసర్ తన లాంటి వారితో ఈ దేశం ఎంత నష్ట పోయిందీ అనేది స్పష్టంగా.. సుష్పటంగా చూపించారు. ఇది అభిషేక్ చౌబే తీసిన సినిమా.. కానీ, ఇప్పుడు తెలంగాణను ఉడ్తా తెలంగాణగా మార్చేసింది. కాదు.. కాదు.. చిత్రసీమను మత్తు ముంచేసింది. డ్రగ్స్ పార్టీ.. అని ఎక్కడ వినిపించినా ముందు ఉండేది టాలీవుడ్ ప్రముఖులే. ఒకదశలో విచారణను ఎదుర్కొన్నారు. తాజాగా బెంగళూరు రేవ్ పార్టీలోనూ ప్రముఖుంగా చిక్కింది మళ్లీ తెలుగు ఇండస్ట్రీ వాళ్లే.

### కవలల్లా మారాయి

సినిమా పరిశ్రమ- డ్రగ్స్ సయామీ కవలల్లా మారిపోయి నట్లుగా తెరకెక్కింది. 2017లో టాలీవుడ్ డ్రగ్స్ దందా గురించి మరువక ముందే మరోసారి నిర్మాత కేపీ చౌదరి అరెస్టు... ఆ తర్వాత మరో నిర్మాత, మరో నటుడు.. ఓ నటుడి ప్రియురాలు.. ఇప్పుడు టాలీవుడ్ప్రముఖులు.. పదేపదే డ్రగ్స్ వార్తల్లో నిలుస్తూనే ఉన్నారు. ఒక విధంగా డ్రగ్వాలీవుడ్ ను ఊపేస్తోంది. డ్రగ్సోసం మనోళ్లు ఎక్కడైనా విమానాలు ఎక్కి పరుగు తీసుతున్నారు.

ఏడేళ్లుగా తెలుగు, తమిళ సినీ పరిశ్రమల్లోని పలువురితో డ్రగ్స్ ఫ్లెడ్లర్ కేపీకి దగ్గర సంబంధాలున్నాయి. గోవా, హైదరాబాద్ శివారు ఫామ్‌హౌస్‌ల్లో కేపీ ఏర్పాటు చేసిన ప్రయివేటు పార్టీలకు పలువురు నటులు హాజరైనట్టుగా ఫొటోలు సైతం బయటకు వచ్చాయి. కేపీ చౌదరి ఫోన్లలో సినీ రంగానికి చెందిన ఇద్దరు హీరోయిన్లు, నలుగురు నటీమణులు, ప్రముఖ దర్శకుడి ఫోన్ నంబర్లు, ఫొటోలను పోలీసులు గుర్తించినట్టు సమాచారం. దీంతో టాలీవుడ్ లో ఆందోళన చెందింది.

### క్లీన్చీట్ ఇచ్చినా.. వీడని అనుమానాలు

టాలీవుడ్‌లో డ్రగ్స్ వ్యవహారం ఎప్పటికీ కలకలం సృష్టిస్తుంది. గతంలో 12 మంది నటీనటులను అంటిపెట్టుకున్న డ్రగ్స్ కేసు.. ఎట్టకేలకు సిట్ క్లీన్ చీట్ ఇచ్చారు. వీరిలో రవితేజ, పూరీ జగన్నాథ్, ఛార్మి, ముమైత్ ఖాన్, తరుణ్, నవదీప్, తనీష్, సుబ్బరాజు సహా 11 మంది ఉన్నారు. వారందరికీ ఈడీ అధికారులు కూడా నోటీసులు పంపారు.

నోటీసులు అందుకున్నవారిలో రానా, రకుల్ ప్రీత్ సింగ్ కూడా ఉండటంతో టాలీవుడ్ వణికిపోయింది. రవితేజ, పూరి జగన్నాథ్, తరుణ్, నవదీప్, చిన్నా, ఛార్మి కౌర్, శ్యామ్ కె నాయుడు, తనీష్, నందు, సుబ్బరాజు, ముమైత్ ఖాన్ లాంటి ప్రముఖులతో పాటు రవితేజ డ్రైవర్ శ్రీనివాస్‌ను సైతం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం(సిట్) విచారించింది. ఈ కేసు విచారణ కోసం అప్పట్లో తెలుగు బిగ్ బాస్ షోలో పాల్గొన్న ముమైత్ ఖాన్‌ను షో నుంచి బయటకు రప్పించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత మెల్లిగా ఈ డ్రగ్ కేసు టాలీవుడ్లో కనుమరుగైంది.

ఎంతో మంది సినీ ప్రముఖులను విచారించిన పోలీసులు, చివరకు ఏం తేల్చారనేది ఎవరికీ తెలియకుండా పోయింది. ప్రజలు కూడా ఆ కేసు గురించి మరిచిపోయారు. కానీ, ఎక్కడైనా టాలీవుడ్ వాళ్లు డ్రగ్స్ పార్టీలో దొరకగానే.. టాలీవుడ్ డ్రగ్ కేసు వివరాలను బయటకు తీస్తున్నారు. అప్పుడు ఈ 12 కేసుల్లో 62 మంది విచారణ టాలీవుడ్ డ్రగ్స్ కేసులో మొత్తం 4 చార్జిషీట్లు ఫైల్ చేశారు. తెలుగు సినిమా పరిశ్రమకు సంబంధించిన యాక్టర్లు, డైరెక్టర్లు, ఇతరుతో కలిపి మొత్తం 62 మందిని ఈ కేసులో విచారించారట. వీళ్లలో 12 మంది సినీ పరిశ్రమకు చెందిన వారు, 50 మంది ప్రముఖుల పిల్లలు, కార్పొరేట్ స్కూల్స్ విద్యార్థులు ఉన్నట్లు వెల్లడైంది.

ఈ కేసులో విచారణ ఎదుర్కొన్న సినీ ప్రముఖులతో పాటు అందరికీ క్లీన్ చిట్ ఇచ్చినట్లు అధికారులు వెల్లడించారు. డ్రగ్స్ వ్యవహారంలో సినీ ప్రముఖులకు కానీ, ఇతరులకు కానీ ప్రమేయం ఉన్నట్లు ఎలాంటి ఆధారాలు లభించక పోవడంతో అందరినకీ క్లీన్ చిట్ ఇస్తూ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడైంది.

నిజానికి, ఒకప్పుడు బాలీవుడ్‌కు మాత్రమే పరిమితమైన డ్రగ్స్ మాఫియా.. తెలుగుతో పాటు తమిళ, కన్నడ ఇండస్ట్రీకి కూడా పాకింది. ఈ నేపథ్యంలో టాలీవుడ్‌లో కొంత మంది నటీనటులు కొంత మంది విదేశీయులు నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. హైదరాబాద్ మాదక ద్రవ్యాల నిరోధక విభాగం టాలీవుడ్‌కు చెందిన కొంత మంది సినీ ప్రముఖులను నార్కోటిక్స్ విభాగం వారి ఆఫీసుకు పిలిచి విచారించడం, కేసులు నమోదు చేయడం హాలచల్గా మారిన విషయం తెలిసిందే.

ఒకప్పుడు ఈ డ్రగ్స్ కేసు టాలీవుడ్‌లో పెద్ద ప్రకంపనలే పుట్టించింది. ఈ కేసులో హీరో రవితేజ కారు డ్రైవరుతో పాటు దర్శకుడు పూరీ జగన్నాథ్, ఛార్మి కౌర్, ముమైత్ ఖాన్, తరుణ్, నవదీప్ సహా పలువురును విచారించారు. మొత్తంగా టాలీవుడ్ డ్రగ్స్ కేసులో ఎక్సైజ్ పోలీసులు మొత్తంగా 12 కేసులు నమోదు చేసి 30 మందికి పైగా అరెస్ట్ చేసారు. అంతేకాదు 27 మందిని విచారించారు. 12 కేసుల్లో ముందుగా 8 కేసుల్లో మాత్రమే పోలీస్ అధికారులు ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు.

ఈ కేసు బయటకు రావడానికి కారణం కూడా డ్రగ్స్వినియోగదారులే. సుశాంత్ సింగ్ రాజ్ పుత్ మరణంతో బాలీవుడ్ లో ప్రకంపనలు లేశాయి. ఈ కేసు విచారణ డ్రగ్స్ వ్యవహారం బయటకు వచ్చింది. ఇందులో టాలీవుడ్ తోపాటు శాండిల్ వుడ్ కి చెందిన ప్రముఖుల పేర్లు బయటకు వచ్చాయి. దీంతో ఈ కేసును ఈడీ అధికారులు టేకప్ చేశారు. శాండిల్ వుడ్ నటీమణులు సంజన, రాగిణి డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారించారు.

దీంతో బాలీవుడ్ లో తీగ లాగితే శాండిల్ వుడ్, టాలీవుడ్ డొంక కదిలింది. ఇక సుశాంత్ కేసు విచారణ సమయంలో కొందరు టాలీవుడ్ ప్రముఖుల పేర్లు, ప్రముఖ నటుల భార్యల పేర్లు కూడా తెరపైకి వచ్చాయి. ప్రముఖుల పేర్లు బయటకు రావడంతో అభిమానుల్లో అలజడి నెలకొంది. ఇక ఆ తర్వాత స్తబ్దుగా ఉన్న ఈ వ్యవహారం తిరిగి ఇప్పుడు తెరపైకి వచ్చింది. తాజాగా బెంగళూరులో నిర్వహించిన రేవ్ పార్టీలో మళ్లీ సినీ ప్రముఖులు తెరపైకి వచ్చారు.

### మానడం లేదా..?

సినీ పరిశ్రమల్లో మాదక ద్రవ్యాల వినియోగం చాలా మామూలు అయిపోయింది ఇప్పుడు. అది తప్పు, ఇల్లీగల్ అని తెలిసినా కూడా ఎలాగో ఒకలా వాటిని వాడడం, విక్రయాలు చేస్తూనే ఉన్నారు. టాలీవుడ్ లో కూడా ఈ డ్రగ్స్ విషయం చాలా సార్లు కలకలం రేపింది. ప్రముఖ దర్శకుడు, నటులు చాలా మందిని ఈ విషయంలో విచారించడం కూడా జరిగింది. తాజాగా తెలుగు సినీ పరిశ్రమలో మత్తు పదార్థాల వినియోగం వ్యవహారం మళ్ళీ తెరమీదకు వచ్చింది.

డ్రగ్స్ కేసులో పట్టుబడిన సినీ ఫైనాన్షియర్ కె. వెంకటరత్నారెడ్డి, కాప భాస్కర్ బాలాజీలను టీఎస్ న్యాబ్ పోలీసులు విచారించగా తెలుగు సినీ పరిశ్రమకు, డ్రగ్స్ ముఠాకు ఉన్న సంబంధాలు బయటపడ్డాయి. సినీ పరిశ్రమలో ఉన్నవారు పలువురికి నైజీరియన్లతో సంబంధాలున్నాయిని, వారిదగ్గర నుంచే డ్రగ్స్ సరఫరా అవుతున్నాయిని తెలిసింది.

అప్పుడు విచారణలో చెప్పిన ఇన్ఫర్మేషన్ ప్రకారం ముగ్గురు నైజీరియన్లను, మహబూబ్ నగర్ మాజీఎంపీ విఠల్ రావు కుమారుడు దేవరకొండ సురేశ్ రావు, దర్శకుడు అనుగు సుశాంత్ రెడ్డి, చిత్ర పరిశ్రమతో అనుబంధం ఉన్న రాంచంద్ మరో ఇద్దర్ని పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి దగ్గర నుంచి 11కోట్ల విలువైన 8 గ్రాముల కొకైన్, 50 గ్రాముల ఎండీఎంఎ, ఎక్టసీ మాత్రలను స్వాధీనంచేసుకున్నారు.

ఇక హీరో నవదీప్, నిర్మాత ఉప్పలపాటి రవి, హైదరాబాద్ స్నార్ట్ పబ్ యజమాని సూర్యతో పాటూ మరో ఐదుగురు నైజీరియన్లు కూడా చిక్కారు. ఆ తర్వాత బాలాజీ అరెస్ట్ తో వ్యవహారం బయటపడింది. డ్రగ్స్ గురించి ముందుగా బాలాజీ అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు. ఇతని ద్వారా మాదాపూర్ లోని ఫ్రెష్ లివింగ్ అపార్ట్ మెంట్ లో రేవ్ పార్టీ నిర్వహిస్తున్న నిర్మాత వెంకటరత్నారెడ్డి, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి మురళిని అరెస్ట్ చేశారు.

తరువాత వారి ఫోన్లలో డేటా, సమాచారాల ఆధారంగా నైజీరియన్ అమోబీ, మైఖేల్, థామస్ లతో పాటూ దేవరకొండ సేరుష్, రాంచంద్ అనే వ్యాపారిని అరెస్ట్ చేశారు. రాంచంద్ ద్వారానే నటుడు నవదీప్ కు డ్రగ్స్ అందాయని తెలుస్తోంది. ప్రస్తుతానికి నవదీప్ వినియోగదారుడిగానే ఉన్నాడు. షాడో నిర్మాత ఉప్పలపాటి రవి, సూర్య, బిస్ట్రో, టెర్రాకేఫ్ యజమాని అర్జున్, విశాఖ వాసి కలహర్రెడ్డిలు కూడా చిక్కారు. వెంకట రత్నారెడ్డి, సందీప్, సూర్య, కలహర్ రెడ్డి, కృష్ణప్రణీత్ లు బాలాజీ నుంచి డ్రగ్స్ తీసుకుని పార్టీలు నిర్వహించేవారని తేలింది.

### డ్రగ్స్ ఎలా వస్తున్నాయి?

గతంలో హైదరాబాద్కు చెందిన బ్రోకర్ల ద్వారా డ్రగ్స్ తెప్పించుకున్న సినీ ప్రముఖులు.. ఆ తర్వాత నైజీరియన్లతో సంబంధాలు పెట్టుకుని వారి ద్వారా డ్రగ్స్ దందా నడిపించారు. నైజీరియాకు చెందిన అమోబీ చుక్వుడి బెంగళూరులోని యెలహంక ఫుట్ బాల్ క్లబ్ లో సభ్యుడు. అఖిల భారత నైజీరియా విద్యార్థి, కమ్యునిటీ సంఘం సభ్యుడిగా కూడా వ్యవహరిస్తున్నాడు. డ్రగ్స్ కేసుల్లో పట్టుబడ్డ తమ దేశస్థులకు బెయిల్ ఇప్పించేందుకు, స్వదేశానికి పంపేందుకు అమోబీ నిధులు సేకరిస్తుంటాడు. అంతేకాదు ఇతను డ్రగ్ డీలర్ కూడా.

మైఖేల్, థామస్ అనఘా కలూ అనే మరో ఇద్దరు నైజీరియన్లతో కలిసి బెంగళూరు, హైదరాబాద్ లలో పరిచయస్థులకు డ్రగ్స్ అమ్ముతుంటాడు. ఈ ముగ్గురు నైజీరియన్లకు ముందు విశాఖ వాసి రామ్ కిశోర్ అనే డ్రగ్ స్మగ్లర్ తో పరిచయం ఏర్పడింది. ఇతనే నెల్లూరుకు చెందిన కాపా భాస్కర్ బాలాజీకి నైజీరియన్లను పరిచయం చేశాడు. ఆ తర్వాత నుంచి బాలాజీ నైజీరియన్ల దగ్గర డ్రగ్స్ తెచ్చి హైదరాబాద్ లో పార్టీలు నిర్వహించేవాడు. వీటికి టాలీవుడ్ ప్రముఖులు కూడా హాజరయ్యేవారు.

ఈ క్రమంలోనే కిక్, ఢమరుకం, బిజినెస్ మేన్, ఆటోనగర్ సూర్య తదితర సినిమాలకు ఫైనాన్షియర్ గా వ్యవహరించిన గుంటూరుకు చెందిన వెంకటరత్నారెడ్డికి కూడా బాలాజీతో స్నేహం ఏర్పడింది. వెంకట రత్నారెడ్డి కూడా బాలాజీ ద్వారానే డ్రగ్స్ తెప్పించుకునేవాడు. స్నాప్ ఛాట్ లో గాడ్స్ హెడ్ అనే పేరుతో బాలాజీ డ్రగ్స్ విక్రయాలు చేసేవాడు. ఈ మొత్తం వ్యవహారంలో మోడల్ శేత అనే ఆమె కూడా ఉందని విచారణలో తేలింది. ఇలా ఒక్కరి నుంచి మొదలైన డ్రగ్స్ దందా.. నైజీరియన్లతో చాలా మంది సినీ పరిశ్రమకు చెందిన వారితో సంబంధాలు ఉన్నట్లు వెల్లడైంది.

### మాదాపూర్లో మళ్లీ...

మదాపూర్ డ్రగ్స్ కేసు కూడా సంచలనం సృష్టించింది. సినీ, రాజకీయ, వ్యాపార వర్గాల్లోని ప్రముఖుల పేర్లు ఒక్కొక్కటిగా బయటపడ్డాయి. మాదాపూర్‌లోని ఫ్రెష్లివింగ్ అపార్ట్‌మెంట్‌లో టీఎస్ న్యాబ్ పోలీసులు డ్రగ్స్ పార్టీ భగ్నం చేసిన కేసులో తీగ లాగితే డొంకంతా కదులుతోంది.

ఈ కేసులో అరెస్టయిన ప్రధాన నిందితులు బాలాజీ, కారుమూరి వెంకటరత్నారెడ్డి, దోసకాయలపాటి మురళి.. రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాల్ని పోలీసులు పొందుపరిచారు. వెంకటరత్నారెడ్డి అలియాస్ వెంకట్ మోసాలతో కూడబెట్టిన సొమ్ముతో సినీ నిర్మాత అవతార మెత్తాడు. ఢిల్లీ, ముంబయి, తెలుగు రాష్ట్రాలకు చెందిన యువ తులకు సినీ అవకాశాలిప్పిస్తానంటూ వ్యభిచారకూపంలోకి నెట్టేస్తున్నట్టు పోలీసులు నిర్ధారించారు. యువతులు, మైనర్లను నగరానికి రప్పించి రేవ్‌పార్టీలో సినీ, రాజకీయ, వ్యాపార వర్గాల్లోని ప్రముఖులకు వల విసురుతున్నట్టు తాజా దర్యాప్తులో గుర్తించారు.

### పబ్ పార్టీలకు ప్రత్యేకంగా పిలుపు

వినోదం మాటున కొన్ని పబ్‌ల నిర్వాహకులు మత్తు పదార్థాలు వినియోగిస్తున్నట్లు తేలింది. గచ్చిబౌలి, జూబ్లీహిల్స్‌లోని పబ్‌ల నిర్వాహకులు కల్హార్‌రెడ్డి, అర్జున్, సూర్య వారాంతంలో రేవ్ పార్టీలు ఏర్పాటు చేస్తున్నట్టు గుర్తించగా.. వీరంతా సినీ ప్రముఖులను పిలిచేవారు. సినీ నిర్మాతలు, మోడల్స్, పబ్‌ల నిర్వాహకులతో సన్నిహితంగా ఉన్నట్లు ఆధారాలు సేకరించారు.

### ఇప్పుడు బెంగళూరు..

తాజాగా బెంగళూరు రేవ్ పార్టీకి సంబంధించి సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇందులో 150 మందికి పైగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రముఖులు, కన్నడ, తమిళ సినీ నటులు ఉన్నారని వార్తలు వినిపిస్తున్నాయి. వీరిలో పలువురు నటులు, వ్యాపారవేత్తలు, రాజకీయనేతలు ఉన్నారని టాక్ నడుస్తోంది. వీరంతా రెండు రోజులపాటు ఫామ్ హౌస్ లోనే ఉన్నారని చెబుతున్నారు.

ఇప్పటికే తాము ఈ రేవ్ పార్టీలో లేమని ప్రముఖ నటులు శ్రీకాంత్, హేమ, డ్యాన్స్ మాస్టర్ జానీ మాస్టర్ వెల్లడించారు. పోలీసులు మాత్రం హేమ ఉందని అంటున్నారు. బెంగళూరు శివార్లలో హైదరాబాద్ కు చెందిన గోపాల్ రెడ్డికి చెందిన జీఆర్ ఫామ్ హౌస్ లో రేవ్ పార్టీ జరిగిందని పోలీసులు చెబుతున్నారు. ఇందులో పాల్గొన్నవారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు చేపట్టగా సుమారు 15.56 గ్రా. ఎండీఎంఏ, 6.2 గ్రా. హైడ్రో గంజాయి, కొకైన్ లభించాయని పోలీసులు తెలిపారు.

వీటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీంతో ఈ కేసును కర్ణాటక పోలీసులు లోతుగా విచారిస్తున్నారు. హైదరాబాద్‌లో పోలీసుల తనిఖీలు ఎక్కువగా ఉండటం, డ్రగ్స్, రేవ్ పార్టీలపై పోలీసులు ఎక్కువ దృష్టి సారించడంతోనే పార్టీకి బెంగళూరును ఎంపిక చేసుకున్నారని.. అది కూడా ఆ నగర శివార్లలో ఉన్న ఫామ్ హౌస్‌ను ఎంపిక చేసుకున్నారని చెబుతున్నారు. 'సన్‌సెట్ టూ సన్ రైజ్ విక్టరీ' పేరుతో ఒక వ్యాపారి తన పుట్టినరోజు సందర్భంగా పార్టీ ఇచ్చినట్టు పోలీసులు ఇప్పటికే నిర్ధారించారు.

ఆదివారం సాయంత్రం నుంచి సోమవారం తెల్లవారు జాము వరకు పార్టీ నిర్వహించాలని ప్రణాళిక వేసుకున్నట్టు తెలుస్తోంది. అయితే బర్త్ డే పార్టీ పేరిట రేవ్ పార్టీ జరిగిందని.. ఇందులో డ్రగ్స్ వినియోగించినట్టు సమాచారం. రేవ్ పార్టీ బాధ్యతలను అరుణ్ అనే వ్యక్తి నిర్వహించినట్టు తెలుస్తోంది. వాసు బర్త్ డే పార్టీకి డ్రగ్ పెడ్లర్లు సిద్ధిఖీ, రణధీర్, రాజ్ కూడా హాజరయ్యారు. ఈ నేపథ్యంలో రేవ్ పార్టీ ఇచ్చిన వాసు గురించి పూర్తి వివరాలను తెలుసుకునే పనిలో పోలీసులు ఉన్నారు.

డ్రగ్ ఫ్లెడ్లర్‌లతో అతడికి ఉన్న సంబంధాలపైనా ఆరా తీస్తున్నారు. ఇప్పటికే అతడిపై ఉన్న పాత కేసుల వివరాలను కూడా తెలుసుకుంటున్నారు. కాగా రేవ్ పార్టీకి సంబంధించి ఇప్పటికే వాసు, అరుణ్, సిద్ధిఖీ, రణధీర్, రాజ్ లను పోలీసులు అరెస్ట్ చేశారు. రేవ్ పార్టీలో పాల్గొన్నవారిని అదుపులోకి తీసుకుని.. వారికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు.

### రేవ్ పార్టీ కోసమే సినీ తారలు..

ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువగా వినిపిస్తోన్న మాట రేవ్ పార్టీ. బెంగళూరులో జరిగిన ఓ రేవ్ పార్టీలో పాల్గొన్న వారిలో ఎక్కువ మంది తెలుగు వాళ్లే ఉన్నారని.. అందులోనూ రాజకీయ, సినీ ప్రముఖులు ఉన్నారని అక్కడి పోలీసులు తేల్చారు. ఈ క్రమంలో.. రేవ్ పార్టీ కోసమే చిత్రసీమ నుంచి తారలను తీసుకెళ్లినట్లు తేల్చారు.

బెంగళూరు రేవ్ పార్టీలో వంద మందికి పైగా సెలబ్రెటీలు, రాజకీయ నేతల కుమారులు, బడాబాబుల పిల్లలు పాల్గొన్నారని, అందులో తెలుగు రాష్ట్రాలకు చెందిన వ్యక్తులే ఎక్కువగా ఉన్నారని టాక్ నడుస్తోంది. తెలుగు ఇండస్ట్రీకి చెందిన వాళ్లలో నటి హేమ పాల్గొన్నారంటూ పోలీసులు చెప్తుంటే... నేను లేను బాబోయ్ అని ఆమె వీడియోలు విడుదల చేస్తోంది. హీరో శ్రీకాంత్, డ్యాన్స్ మాస్టర్ జానీ కూడా ఉన్నారంటూ వార్తలు వైరల్ అవుతుంటే.. అది మేము కాదు అంటూ వాళ్లు కూడా క్లారిటీ ఇచ్చారు. ఇదంతా పక్కన పెడితే.. టాలీవుడ్సినీ ఆర్టిస్టులను కేవలం రేవ్ పార్టీ కోసమే పిలిచారనేది ఇప్పుడు చెప్తున్న అసలు రహస్యం.

నిజానికి, దేశంలో పాశ్చాత్య సంస్కృతి రోజు రోజుకు పెరిగిపోతుంది. ఈ క్రమంలోనే.. పశ్చిమ దేశాల్లో ఉన్న కల్చర్ ఇక్కడికి కూడా పాకుతోంది. సెలెబ్రిటీలు, డబ్బున్న బడాబాబులు.. అక్కడే చదువుకోవటమో, లేదా తీరిక సమయాల్లో అక్కడికి వెళ్లి తనివితీరా ఎంజాయ్ చేసి వస్తుండటమో జరుగుతోంది. ఇలా అక్కడున్న కొన్ని కల్చర్ల రుచికి అలవాటు పడిన సెలెబ్రిటీలు, ప్రముఖుల పిల్లలు.. అదే 'ట్రెండ్'ను ఇక్కడ కూడా కొనసాగించే ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగా వచ్చిందే ఈ రేవ్ పార్టీ.

రేవ్ పార్టీ కల్చర్ అనేది 1950లో ఇంగ్లండ్‌లో మొదలై.. మెల్లిగా ప్రపంచమంతా వ్యాపించింది. ఈ కల్చర్ ప్రారంభమైన కొత్తల్లో.. క్లోజ్డ్ ఏరియాలో పెద్దగా మ్యూజిక్ పెట్టుకోనో, లేదా లైవ్ పర్ఫార్మెన్స్ ఇవ్వటమే.. దానికి మైమరిచిపోతూ డ్యాన్స్ చేస్తూ ఎంజాయ్ చేయటం ఉండేది. ఇక.. పాశ్చత్య దేశాల్లో సాధారణంగానే మద్యం సేవించే అలవాటు ఉండటంతో.. అది కూడా కంటిన్యూ అయ్యేది. కాగా.. రాను రానూ ఈ పార్టీకి అర్థం మారుతూ వస్తోంది. వైల్డ్ బిహేవియర్‌తో చేసుకునే పార్టీలకు రేవ్ పార్టీలు అని పిలవడం మొదలుపెట్టారు.

క్రమక్రమంగా ఈ రేవ్ పార్టీ కల్చర్.. చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు వేదికవ్వటం ప్రారంభమైంది. రేవ్ పార్టీలు చాలా గోప్యంగా సాగుతున్నాయి. దానికి కారణం ఈ పార్టీల్లో సెలెబ్రిటీలు, ప్రముఖుల పిల్లలు మాత్రమే పాల్గొనటం ఒక ఎత్తయితే.. ఈ పార్టీల్లో మద్యంతో పాటు డ్రగ్స్, అమ్మాయిలు ఇలా.. చాలానే యవ్వారం జరుగుతుందని టాక్. ముఖ్యంగా యువత ఈ పార్టీల్లో విచ్చలవిడిగా డ్రగ్స్ సేవిస్తూ.. అశ్లీల నృత్యాలు చేయటం.. అదీ హద్దు మీరి శృంగార కార్యకలాపాలు జరుగుతాయని, అన్నింటికీ అన్ని రకాలుగా రెడీ అయిన వాళ్లే ఈ పార్టీల్లో పాల్గొంటారని పోలీసులు తేల్చారు.

అయితే, సాధారణంగానే రేవ్ పార్టీలంటే చాలా ఖరీదైన వ్యవహారం. బెంగళూరులో జరిగిన రేవ్ పార్టీకి ఎంట్రీ ఫీజే సుమారు 50 లక్షల వరకు వెచ్చించినట్లు అనుమానిస్తున్నారు. ఎందుకంటే ఈ రేవ్ పార్టీలకు సినీ ఆర్టిస్టులను పిలిచి, వారితో అశ్లీల నృత్యాలు చేయించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ రేవ్ పార్టీని బడాబాబుల ఫామ్ హౌసులోనో, గెస్ట్ హౌసుల్లోనో నిర్వహించగా.. 24 గంటల నుంచి 3 రోజుల వరకు నిర్వహించే ప్లాన్ చ ఏశారు. అందుకు తగ్గట్టుగానే ఫుడ్, కూల్‌డ్రింక్స్, ఆల్కహాల్, సిగరెట్లతో పాటు రకరకాల డ్రగ్స్ కూడా ఏర్పాటు చేశారు. ఇక్కడ శృంగార కార్యక్రమాల కోసం ప్రత్యేకంగా గదులు కూడా ఏర్పాటు చేశారని వెల్లడైంది.

### మనోళ్లు మారరా?

ఇటు గోవా.. అటు బెంగళూరు.. చెన్నై.. స్థానికంగా హైదరాబాద్.. ఇలా రేవ్ పార్టీలకు మాకం మారుస్తున్నారు. డ్రగ్ ఫ్లెడ్లర్లతో చిత్రసీమకు విడదీయలేని బంధం కొనసాగుతుండటంతో.. ఎక్కడ పార్టీ జరిగినా మన చిత్రసీమే ముందు బయటకు వస్తుంది. ఒక్కరో.. ఇద్దరో కాదు.. పదుల సంఖ్యలో డ్రగ్స్ పార్టీలకు పరుగులు పెడుతున్నారు. కొంతమందిని నిర్వాహకులే పిలుస్తుంటే.. మరికొంతమంది టికెట్లు కొని వెళు తున్నారు.

ప్రత్యేక ఆకర్షణ కోసం కొందరు చిత్ర పరిశ్రమ అమ్మాయిలను పిలిచి, వారితో నృత్యాలు చేయిస్తున్నారు. డ్రగ్స్ ఇచ్చి.. ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. వీళ్లకు కూడా పార్టీకి పార్టీ.. డబ్బులకు డబ్బులు.. మత్తుకు మత్తు అన్నట్టుగా సాగుతుండటంతో.. రేవ్ పార్టీ అనగానే పరుగులు పెడుతున్నారు. ఇప్పటికే 2017 నుంచి డ్రగ్స్ వ్యవహారంలో సినీ ఇండస్ట్రీ బయటకు రావడం లేదు. క్లీన్ చీట్ ఇచ్చినా.. ఎక్కడో ఓచోట పేర్లు బయటకు వస్తూనే ఉన్నాయి. ఇంత జరుగుతున్నా.. మన చిత్ర పరిశ్రమ మత్తు నుంచి బయటకు రాకపోవడం విచారకరమే.

ఇటీవలె టాలీవుడ్‌లో డ్రగ్స్ హంగామా బాగా ఎక్కువయిపోయింది. రీసెంట్‌గా జరిగిన బెంగళూరు రేవ్ పార్టీలో పాల్గొన్నవారిలో టాలీవుడ్ కి చెందినవారు అనేకమంది ఉన్నట్లు సమాచారం. టాలీవుడ్ క్యారెక్టర్ ఆర్టిస్ట్ హేమ పేరు, ఫోటోలను పోలీసులు విడుదల చేసింది. అయితే తాను ఆ రేవ్ పార్టీకి వెళ్లలేదని ..హైదరాబాద్ లోనే ఉన్నానంటూ బుకాయించి మరీ వీడియో రిలీజ్ చేసింది మహానటి హేమ.

ఆరోజు బర్త్ డే పార్టీ పేరుతో ఏర్పాటు చేసిన రేవ్ పార్టీలో పాల్గొన్న వారందరికి డ్రగ్స్ టెస్ట్ చేశారు పోలీసులు. ఇందులో భాగంగానే డ్రగ్స్ టెస్ట్‌లో తెలుగు సినీ నటి హేమకు పాజిటీవ్ వచ్చినట్లుగా అధికారులు బయటపెట్టారు. ఇప్పుడు ఈవార్త ఇండస్ట్రీలో దుమారం రేపుతోంది. యాక్టర్ హేమ రక్త నమూనాల్లో డ్రగ్స్ ఉన్నట్టు గుర్తించారు బెంగుళూరు పోలీసులు.

మొత్తం 150 మంది రక్తనమూనాలను సేకరించిన పోలీసులు డ్రగ్స్ టెస్ట్‌లో 84 మందికి పైగా వ్యక్తులకు పాజిటీవ్ నిర్ధారణమైంది. అయితే ఆరోజు పార్టీకి వెళ్లిన వారిలో 57 మంది పురుషులు, 27 మంది మహిళలు ఉన్నారు. అయితే డ్రగ్ టెస్ట్‌లో పాజిటివ్ వచ్చిన వాళ్లలో మిగతా ప్రముఖుల పేర్లు బయటకు రావాల్సి ఉంది.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144